


epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-6-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 148 పేజీలు: 12 వెల: 6.50


ఇంటర్ ఫస్టియర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల 2లో

కేజ్రీవాల్‌కు మూడు రోజుల సిబిఐ కస్టడీ 5లో



బుధవారం స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాను అభినందిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో రాహుల్, కిరణ్ రిజుజు ఉన్నారు.

## స్పీకర్‌గా ఓంబిర్లా 2.0

### మూజువాణి ఓటుతో బిర్లా ఎన్నికైనట్లు ప్రకటించిన ప్రోటెం స్పీకర్

### ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్ సహా అందరి అభినందనలు అందుకున్న ఓంబిర్లా

**న్యూఢిల్లీ,జూన్ 26:** 18వ లోక్‌సభ స్పీకర్‌గా బిజెపి ఎంపి ఓం బిర్లా ఎన్నికయ్యారు. రాజస్థాన్‌లోని కోట నియోజకవర్గంనుంచి అప్రతిహతంగా ఎన్నికవుతూ వస్తున్న ఓంబిర్లా రెండోసారి స్పీకర్‌పదవిని చేపట్టారు. బుధవారంజరిగిన ఎన్నికలప్రకియలో ఇండియా కూటమి అభ్యర్థిపై ఆయన ఘన విజయం సాధించారు. >>2

ఎమర్జెన్సీపై రగడ లోక్‌సభ నేటికి వాయిదా 2లో

## పేదరిక నిర్మూలన కుప్పం నుంచే శ్రీకారం

### సాధారణ ప్రభుత్వం, సమర్ధవంతమైన పాలనే నా విధానం

### అధికారులు భౌతిక, వాస్తవ పని విధానాలకు సిద్ధపడాలి

### చిత్తూరు జిల్లా ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు

**కుప్పం, జూన్ 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుంచే శ్రీకారం చుడుతున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా మంగళవారం కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిత్తూరు జిల్లా ఉన్నతాధికారులు, కుప్పం నియోజకవర్గ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం లేని గ్రామం, పేదరికం లేని మండలం పేదరికం లేని నియోజకవర్గంగా కుప్పాన్ని ముందుగా తయారు చేస్తామన్నారు. ఇందుకు ఓ ప్రణాళికతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సాధారణ ప్రభుత్వం, సమర్థవంతమైన పాలనే తన విధానమని స్పష్టం చేశారు.

గత పాలనకు ఇప్పటి పాలనకు చాలా వ్యత్యాసం ఉండబోతుందన్నారు. అధికారులు కూడా భౌతిక, వాస్తవ పనివిధానాలకు సిద్ధపడాలని సూచించారు. బలవంతపు జనసమీకరణతో పెద్దపెద్ద మీటింగ్‌లు.. భారీ కాన్వాయ్‌లతో సైరన్ల మోతతో తమ ప్రభుత్వంలో హంగామాలు ఉండవని పేర్కొన్నారు. సాయంత్రం ఆరు గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు సైతం ఇదివరకే తాను సూచించినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అధికారులు కూడా సమస్యలపై వేగంగా స్పందించి సమర్థవంతంగా కార్యక్రమాలు ఉండేలా చూడాలన్నారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు సిద్ధం చేసి పనులు పనులు ప్రారంభించాలని దేశించారు.



బుధవారం కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

**ప్రభుత్వ వ్యవస్థలు నాశనంపై చాలా బాధపడ్డా :** 2019వరకు నాపై ఒక్కకేసుకూడా లేదు.. కానీ గత ఐదేళ్లలో అక్రమ కేసులు అనేకం >>2

## స్వచ్ఛాంధ్ర నిధులు ఏమయ్యాయి?

### దారి మళ్లించిన గత ప్రభుత్వం

### నిధులపై అధికారులను వివరణ కోరిన డి.సిఎం పవన్

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛాంధ్ర నిధులను సైతం గత ప్రభుత్వం వదిలి పెట్టలేదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు.కేంద్రప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఎక్కడాలని అధికారులనుఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ ఆర్థిక సంవత్సరం కేవలం అయిదునెలల జీతాలచెల్లింపుంనకు రూ.7.04 కోట్లు మిగలడమేమిటని ఆశ్చర్యంవ్యక్తం చేసారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య >>2

## మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్టు



**నరసరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త :** మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఘర్షణలకు సంబంధించి ఆయనపై కేసులు నమోద య్యాయి. ముఖ్యంగా పోలింగ్ రోజున ఇవిఎంల ధ్వంసం కేసులో ఆయన నిందితునిగా ఉన్నారు. గత నెల 13వతేదీ నుండి ఆయన కోర్టు ఇచ్చిన బెయిల్‌తో బయట ఉన్నారు. కోర్టు సూచనల మేరకు ప్రతి రోజూ ఎస్పీ కార్యాలయంలో ఆయన సంతకం చేసి వస్తున్నారు. బుధవారం హైకోర్టు ఆయనను కేసుకు సంబంధించి బెయిల్ పిటీషన్‌లను డిస్ మిస్‌చేసింది. ముందస్తు బెయిల్‌కు కోర్టు నిరాకరించింది. దీంతో ఆయన అరెస్ట్ అనివార్యంగా మారింది. హైకోర్టు తీర్పుతో పల్నాడు జిల్లా పోలీసులు ఆయన ఉంటున్న నివాసం వద్దకువెళ్లి వారు అదుపులోకి తీసుకునేందుకు బలగాలను మోహరించారు. కోర్టు తీర్పును ఆయనకు వివ రించి విచారణకు సహకరించాలని పోలీసులు కోరారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసులతో పాటు ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్ట్ సమాచారంతో నిరసన కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. హైకోర్టులో పిన్నెల్లికి గట్టి ఎదురుదెబ్బ తగలడంతో ఆయనను విచారణ అనంతరం కోర్టులోహాజరుపరిచేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు.



బుధవారం విశాఖలో జరిగిన అవేర్నెస్ మార్చ్‌ను జెండా ఊపి ప్రారంభించిన హోంమంత్రి అనిత

## డ్రగ్స్ రహిత సిటీగా విశాఖ 2లో






బుధవారం కుప్పం ఆర్ అండ్ బి అతిథిగృహంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

# స్పీకర్‌గా ఓంబిర్లా 2.0

>> స్పీకర్ పదవికి ఎన్నిక జరగడం 48 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారికావడం విశేషం.సభాపతి పదవిపై అధికార విపక్షాలమధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నిక అనివార్యమయింది. బుధవారం లోక్‌సభప్రారంభం కాగానే స్పీకర్ ఎన్నికప్రక్రియ చేపట్టారు. సభాపతిగా ఓంబిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్రమోడీ తీర్మానంప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్‌తోపలువురు ఎన్డీయే ఎంపిలు బలపరిచారు. అటు ఇండియా కూటమి తరపున కె.సురేష్‌పేరును శివసేన ఉద్ధవ్‌ఠాకరే ఎంపి అరవింద్ సావంత్ తీర్మానం ప్రతిపాదించారు. దీన్ని పలువురు విపక్ష ఎంపిలు బలపరిచారు. మూజువాణీ విధానంలో జరిగిన ఓటింగ్‌లో ఓంబిర్లా విజేతగా నిలిచినట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌ప్రకటించారు. అనంతరం ప్రధానిమోడీ, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికిరణ్‌రిజిజు ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ వెంటరాగా ఓం బిర్లా సభాపతి పీఠంపై ఆసీనులయ్యారు. ఆయనకు మోడీ రాహుల్ సహా లోక్‌సభ సభ్యులు అభినందనలు తెలిపారు. స్పీకర్ పదవిని వరుసగా రెండుసార్లు చేపట్టిన ఐదో వ్యక్తిఓం బిర్లా. ఆయనకంటే ముందు ఎంఎ అయ్యంగార్; జిఎస్‌థిల్లాన్, బలరాం జాఖడ్, జిఎంసి బాలయోగి వరుసగా రెండు విడతలు ఈపదవికి ఎన్నికయ్యారు.

వీరిలో బలరాం జాఖడ్ ఒక్కరే పదేళ్ల పదవీకాలం పూర్తిచేసారు. 61 ఏళ్ల ఓంబిర్లా రాజస్థాన్‌లోని కోటా నియోజకవర్గం నుంచి మూడుసార్లుఎంపిగా గెలిచారు. 20ఏ14లో ఎన్నికైన ఆయన లోక్‌సభలో 86శాతం హాజరు నమోదుచేసుకున్నారు. 671 ప్రశ్నలడిగారు. 2019లో గెలిచాక అనూహ్యంగా స్పీకర్ అయ్యారు.

# కుప్పం నుంచే శ్రీకారం

>>పెట్టారు.. చివరకు తనపైనే హత్యాయత్నం కేసు పెట్టారని, ప్రభుత్వ వ్యవస్థలు వైఎస్సార్సీ పాలనలో నాశనం అవ్వడంపై తాను చాలా బాధపడినట్లు సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గత ఐదేళ్లు అధికారులు మనసు చంపుకుని పనిచేశారని, వైఎస్సార్సీ నేతల పైశాచికత్వానికి, ఆనందానికి కొంతమంది అధికారులు సహకరించారని పేర్కొన్నారు. తన సొంత నియోజకవర్గం కుప్పంకు రాలేనివిధంగా తాను మాట్లాడలేని పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో రాజకీయ ప్రోదల్బంతో పెట్టిన తప్పుడు రౌడీషీట్లు ఎత్తివేయాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశించారు. కుప్పంలో రౌడీయిజ ం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కూడా కన్పించరాదని స్పష్టంగా పేర్కొన్నారు. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలని సిఎం చంద్రబాబు అన్నారు.

**నెలల్లోనే మార్పు కన్పించాలి.. ప్రణాళికలు సిద్ధం చేయాలి :**
కుప్పం నియోజకవర్గంలో నెలల వ్యవధిలోనే మార్పు కన్పించాలని అందుకు అధికారులు తగు పక్కా ప్రణాళికలను అధికార యంత్రాంగం సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. రైతులకు రాయితీలు ఇవ్వడంపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళ్లు విసురుతున్నాయన్నారు.హం ద్రీ-నీవా కాలువల పని పూర్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్టీఆర్ సుజల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలనా న్నరు. వ్యవసాయ రంగంలో మెరుగైన విధానాలు తేవాల్సిన అవసరం ఉందని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. డెయిరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తెస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చుతామన్నారు.

యువతలో నైపుణ్యాలు లెక్కించేందుకు, వారికి అవకాశాలు కల్పించేందుకు, నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. అంతకుముందు కుప్పం ఆర్అండ్‌బి అతిథి గృహంలో సిఎం చంద్రబాబునాయుడు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజలనుంచి నేరుగా తానే వినతిపత్రాలు స్వీకరించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్ గాంధీ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, అనంతపురం డిఐజి డా॥షిమోషి, జిల్లా ఎస్పీ మణికంఠ చ ందోలు, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





బుధవారం విశాఖలో జరిగిన అవేర్నెస్ మార్చ్‌లో పాల్గొన్న హోంమంత్రి అనిత

# డ్రగ్స్ రహిత సిటీగా విశాఖ

## 100 రోజుల సత్వర ప్రణాళిక అమలు

## రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

**విశాఖ క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నియంత్రించడానికి అడుగువేస్తున్నామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఏ.రవిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఆర్‌కె.బీచ్ వద్ద నిర్వహించిన అవేర్నెస్ మార్చ్‌కు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి మాట్లాడుతూ విశాఖను అద్భుత నగరంగా అభివర్ణిస్తారని, అటువంటి విశాఖను డ్రగ్స్ ఫ్రీ సిటిగా చేద్దామన్నారు. దానికి పోలీసులతో పాటుగా ప్రతి ఒక్కరిగా సహకరించాలన్నారు.

పోలీసులకు టోల్ ఫ్రీ నెం.14500 ద్వారా తగు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థి దశనుంచి యువతకు డ్రగ్స్ దుష్పరిణా మాలు పట్ల పూర్తి అవగాహన చేయాలన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ వారి భవితకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఇప్పటికే డ్రగ్స్ నియంత్రణకు100 రోజుల సత్వర ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. అనంతరం నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ మాట్లాడుతూ హోం మంత్రి ఆదేశాల మేరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో నగర వ్యాప్తంగా గంజాయి ఇతర డ్రగ్స్‌ను సమూలంగా అరికట్టి చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. అవేర్నెస్ మార్చ్ ప్రారంభ కార్యక్రమంలో వరుసగా ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, పల్లా శ్రీనివాసరావు తమ సందేశాలను అందజేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ (ఇన్‌చార్జి) మయూర్ అశోక్, తమ సందేశం తెలిపారు.

అనంతరం అవేర్నెస్ మార్చ్ చేయబోవు సుమారు 1000 మందితో హోం మంత్రి అనిత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, జెండా ఊపి అవేర్నెస్ మార్చ్‌ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జాయింట్ సీపీ ఈ కె.ఫకీరప్ప, డి.సిపి (క్రైమ్స్) పి.వెంకటరత్నం, డా.ఎస్.విజయకుమారి, ఎడి(డ్రగ్స్), నగర పోలీసు ఉన్నతాధికారులు, మహిళా పోలీసులు, హోంగార్డ్స్, పలు కళాశాల విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఫస్టియర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

## ఫలితాలను ఆన్‌లైన్‌లో విడుదల చేసిన విద్యామంత్రి లోకేష్

## జనరల్ కేటగిరిలో 80శాతం,ఒకేషనల్‌లో 78శాతం ఉత్తీర్ణత

**విజయవాడ.జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంటర్ ఫస్టియర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరి పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి,విద్యామంత్రి నారాలోకేష్ వీటిని ఆన్‌లైన్‌లో విడుదల చేసారు. నిర్దేశిత అధికారిక వెబ్‌సైట్ ఫలితాలను చూసుకోవచ్చునని ఇంటర్‌బోర్డు అధికారులు ప్రకటించారు.ఈ పరీక్షలో కొందరు కొన్ని సబ్జెక్ట్‌ల్లో ఫెయిల్ అయి పరీక్షలు రాసారని,మరి కొందరు ఇంప్రూవ్‌మెంట్ కోసం రాసారని తెలిపారు.మొత్తం మొదటి సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంట్‌కు 3.40లక్షల మంది హాజరయ్యారు,వారిల 80శాతం ఉత్తీర్ణత సాధించారు.78శాతంవ వోకేషనల్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారరు.ఉత్తీర్ణులైన అభ్యర్థుల మార్కుల మెమోలన జూలై 1వ తేదీ నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు.

# ఎమర్జెన్సీ రగడ

**న్యూఢిల్లీ,జూన్ 26:** అత్యవసరపరిస్థితిపై లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా తీర్మానం ప్రవేశపెట్టి ఆనాటి అమరులకోసం రెండునిమిషాలు మౌనం పాటిద్దామని ప్రకటించడంతోనే విపక్షాలు, అధికారపక్షం మధ్య తీవ్ర వాగ్యుద్ధానికి దారితీసింది. ఇండియా కూటమి ఎంపిలందరూ ఒక్కసారిగా లేచి నిరసన నినాదాలుచేసారు. దీనితోసభను మరుసటిరోజుకు స్పీకర్ వాయిదా వేసి తొలిరోజు కార్యక్రమాలను ముగించారు. అయితే ఎన్డీయపక్షం కూడా పార్లమెంటు బయట ప్లకార్డులతో పెద్ద ఎత్తున నిరసనప్రదర్శన చేసింది.

ఎన్డీయేనేతలు పార్లమెంటు మెట్లు ఎక్కి పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలుచేసారు. పార్టీ జాతీయ ప్రతినిధి సంబిట్ పాత్రా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షిసానతమని చెపుతున్న వారికి ఒకసారి అద్దం తిప్పి చూపించాలని, వారి చేతుల్లో రాజ్యాంగ ప్రతులను పట్టుకుని మరీ నిరసన చేస్తున్నారని, అయితే ఎమెర్జెన్సీ గురించి నోరుమెదపరెందుకని ప్రశ్నించారు. వారే రాజ్యాంగాన్ని చెరిపేసేందుకు ప్రయత్నించారని, అందువల్లనే ఇపుడు మేం నినాదాలుచేస్తున్నట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ వెంటనే దేశానికి క్షమాపణలు చెప్పాలని పాత్రా అన్నారు. జెడియు ఎంపి కేంద్రమంత్రి లలన్ సింగ్‌కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. రాజ్యాం గాన్ని విస్మరించి ఎమర్జెన్సీని ప్రకటిం చారని చెప్పారు.

ప్రస్తుతనేత బామ్మగారయిన ఇందిరా నాడు ఎమర్జెన్సీ ప్రకటించారని ఇపుడు వారికి రాజ్యాంగం గురించి మాట్లాడే హక్కు ఎక్కడుందని మండిప్డారు. మాజీ మంత్రి రవిశంకర్‌ప్రసాద్ ఎమర్జెన్సీపై స్పీకర్ తీర్మానం తీసుకురావడాన్ని ప్రశంసించారు. అలాగే సభలో ఎమర్జెన్సీ ప్రస్తా వన తీసుకురావడంపై హోం మంత్రి అమిత్‌షా సంతోషం వ్యక్తంచేసారు. బిర్లాను అభినందిం చారు. సభలో తీర్మానం చేయడంద్వారా ఓం బిర్లా కాంగ్రెస్ ప్రభుత్వ అణిచివేత దోపిడీకి వ్యతిరేకంగా గళం విప్పిన సత్యాగ్రహుల పోరాటాన్ని గౌరవించారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు.

# వైకాంగ్రెస్‌పార్టీ భవనాల కూల్చివేతపై హైకోర్టు స్టేటస్‌కో

## విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ కార్యాలయాల కూల్చివేతపై గురువారం లోపల సమగ్ర సమాచారం ఇవ్వాలని, అప్పటి వరకు ఈ భవనాలకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దని ఎపి హైకోర్టు ఆదేశించింది. స్టేటస్‌కో విధించింది.రాష్ట్రంలో తమ పార్టీ కార్యాలయాలు కూల్చివేస్తున్నారంటూ వైకాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపీ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.ఈ పిటిషన్ విచారణకు స్వీకరించిన న్యాయస్థానం దీనిపై ప్రభుత్వన్యాయవాదిని ప్రశ్నించగా ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు తీసుకున్న తరువాత సమగ్ర సమాచారం ఇస్తానని తెలిపారు.అయితే ఈ అంశంపై రేపటికల్లా సమాచారం అందివ్వాలని న్యాయస్థానం కోరింది.ప్రభుత్వం ఈ భవనాలకు సంబంధించి నోటీసులు మాత్రమే ఇచ్చిందని ప్రభుత్వన్యాయవాది తెలిపారు.ఇందుకు సంబంధించి ప్రభుత్వం రంగం సిద్ధం చేసుకుందని వైకాంగ్రెస్ పార్టీ నేతల తరుపు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు.ఈ నేపథ్యంలో హైకోర్టు విచారణకు రేపటికి వాయిదా వేసింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 977983
2nd Prize Rs.7000/- 00102
3rd Prize Rs.3500/-
18808 23639 35606 43784 67034
67209 68178 71303 85909 86829
4th Prize Rs.200/-
1299 1881 2300 6552 6733 8059 8102
9110 9458 9975
5th Prize Rs.100/-
0673 1230 2097 2499 2754 3628 6070
6610 7654 7840
6th Prize Rs.50/-
0106 1109 2221 3838 5622 6810 9376
0123 1159 2443 3922 5633 6812 9407
0127 1162 2510 3925 5634 6900 9417
0160 1236 2618 4056 5699 7133 9575
0404 1341 2625 4206 5818 7173 9633
0470 1447 2654 4374 5839 7337 9720
0487 1576 2863 4597 5906 7381 9742
0520 1589 2932 4947 6091 7462 9761
0546 1625 3116 4974 6358 7683 9826
0595 1669 3341 5214 6417 7791 9967
0648 1792 3358 5236 6557 7886
0665 1994 3478 5459 6662 8117
0676 2021 3724 5494 6663 8375
0826 2109 3756 5548 6748 8560
1075 2158 3798 5604 6778 8702

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 627150
2nd Prize Rs.7000/- 16514
3rd Prize Rs.3500/-
06907 23582 30712 30841 37794
42231 49834 56068 59197 77917
4th Prize Rs.200/-
0262 3795 4731 5844 6634 7979 8070
8235 8287 8923
5th Prize Rs.100/-
0413 0659 3935 6173 6306 7275 8061
9717 9754 9933
6th Prize Rs.50/-
0012 1346 3318 4505 6295 7698 9322
0018 1476 3326 4612 6356 7722 9348
0104 1556 3341 4774 6584 7848 9352
0141 1659 3413 4875 6695 8182 9465
0316 1706 3522 4938 6766 8367 9470
0384 1712 3550 5066 6813 8485 9772
0395 1732 3633 5228 6986 8542 9792
0428 2098 3651 5346 6994 8553 9802
0536 2111 3737 5364 7100 8680 9845
0681 2120 4047 5377 7197 8685 9932
0693 2201 4111 5634 7210 8911
0875 2217 4324 5741 7248 8978
1075 2370 4371 5924 7364 9077
1077 2570 4390 5962 7435 9207
1295 2986 4451 6027 7625 9313

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 292847
2nd Prize Rs.7000/- 46582
3rd Prize Rs.3500/-
11538 29380 49701 54949 59845
66762 68441 81709 86034 87366
4th Prize Rs.200/-
1058 3437 3467 4327 4730 5988 7489
7962 8292 8702
5th Prize Rs.100/-
4224 4443 5531 6251 6608 7089 7388
7974 9240 9485
6th Prize Rs.50/-
0053 2186 3269 4451 6029 6986 8910
0072 2238 3300 4623 6103 7040 9014
0085 2265 3366 4656 6149 7104 9025
0204 2465 3447 5139 6156 7171 9037
0341 2562 3502 5222 6318 7192 9049
0517 2618 3507 5247 6396 7433 9495
0616 2645 3687 5400 6423 7882 9554
0680 2655 3730 5443 6496 8031 9600
0700 2662 3781 5584 6538 8035 9640
0765 2848 3915 5649 6564 8274 9968
0919 2969 4098 5654 6625 8288
1285 3006 4206 5699 6697 8532
1498 3021 4228 5765 6723 8546
1988 3103 4274 5776 6840 8710
2015 3184 4323 5991 6845 8733

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 166492
2nd Prize Rs.7000/- 28339
3rd Prize Rs.3500/-
05283 20079 20969 42952 51394
63169 73259 76814 93635 99321
4th Prize Rs.200/-
0671 1180 1814 3175 4044 4537 4840
5200 6001 8869
5th Prize Rs.100/-
0021 0164 1232 1569 1782 2766 3466
4369 5264 8836
6th Prize Rs.50/-
0068 1914 3451 4995 6207 7209 8917
0167 1984 3582 5141 6303 7343 8966
0241 2116 3601 5154 6454 7383 9011
0443 2172 3645 5225 6486 7556 9158
0517 2213 3908 5300 6550 7599 9307
0569 2219 3919 5386 6679 7641 9381
0613 2497 3966 5443 6782 7729 9404
0676 2608 4086 5614 6791 7835 9574
0694 2690 4148 5770 6867 8069 9628
1278 2787 4234 5818 6876 8466 9983
1357 2937 4457 5935 6883 8620
1492 2961 4518 5987 6894 8645
1537 3197 4546 6078 6942 8735
1609 3209 4754 6137 7065 8761
1893 3404 4756 6165 7089 8901

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 254271
2nd Prize Rs.7000/- 48444
3rd Prize Rs.3500/-
01414 07614 15989 18557 35224
39094 59674 68912 79155 90714
4th Prize Rs.200/-
0587 3954 4231 4476 6144 6432 7689
8383 8482 9631
5th Prize Rs.100/-
0148 3138 3495 3901 4826 5318 8008
8542 8905 9526
6th Prize Rs.50/-
0132 1314 2703 4624 6303 8097 9134
0172 1482 2793 4663 6509 8102 9187
0178 1565 3124 5188 6516 8108 9223
0595 1646 3451 5324 6713 8132 9241
0700 1684 3634 5372 6817 8471 9556
0752 1685 3692 5471 6908 8529 9829
0769 1694 3862 5476 7071 8555 9851
0832 1784 3897 5536 7163 8701 9862
0845 1872 3909 5624 7328 8712 9879
0936 1902 4009 5752 7357 8734 9929
0937 1981 4260 5796 7386 8754
0996 2168 4303 5884 7656 8964
1042 2445 4312 5939 7674 9040
1058 2514 4411 5986 7687 9068
1300 2680 4619 6196 7818 9132

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 574353
2nd Prize Rs.7000/- 26480
3rd Prize Rs.3500/-
19145 31924 33962 38427 41910
58884 64184 69021 92028 92335
4th Prize Rs.200/-
0710 3013 3710 4420 5109 5462 6704
7817 8312 8797
5th Prize Rs.100/-
1201 2269 3213 3518 5239 6148 6165
7642 8140 8870
6th Prize Rs.50/-
0009 1835 3052 4975 6436 7741 9136
0291 1884 3121 5043 6814 7917 9163
0351 1909 3129 5191 7039 7953 9168
0407 2058 3246 5223 7060 7970 9284
0427 2104 3395 5284 7098 8155 9415
0512 2169 3396 5315 7226 8184 9613
0981 2172 3458 5332 7230 8201 9619
1272 2362 3548 5440 7377 8443 9844
1279 2577 3562 5517 7395 8561 9917
1506 2611 4058 5555 7401 8622 9930
1544 2652 4316 5598 7463 8766
1602 2748 4494 5709 7509 8880
1696 2812 4742 5762 7578 8894
1714 2939 4856 6106 7587 8950
1791 3009 4932 6316 7736 8976

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 749924
2nd Prize Rs.7000/- 20419
3rd Prize Rs.3500/-
25517 27548 30820 51414 57182
57506 85775 98809 98820 99700
4th Prize Rs.200/-
2596 3614 4263 4276 6824 7086 7521
7749 8062 9399
5th Prize Rs.100/-
0080 0154 0328 0886 1840 3892 5472
6084 6398 9617
6th Prize Rs.50/-
0046 1555 3100 4420 5783 6951 8936
0102 1581 3111 4445 5784 7047 9022
0363 1672 3330 4558 5809 7112 9149
0445 1690 3357 4662 5871 7320 9341
0516 1795 3501 4778 5886 7413 9516
0590 2071 3576 4910 5951 7545 9747
0697 2094 3693 4975 5986 7623 9771
0804 2131 3805 5048 6080 7774 9787
0938 2178 3837 5317 6269 7811 9844
0978 2217 3868 5379 6342 8003 9873
1301 2464 3898 5400 6440 8060
1317 2553 3911 5423 6521 8106
1430 2685 4177 5581 6730 8681
1506 2760 4256 5691 6744 8804
1520 2836 4301 5762 6947 8875

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 417288
2nd Prize Rs.7000/- 17677
3rd Prize Rs.3500/-
09418 20892 21694 29671 77085
77163 77664 83250 95432 97089
4th Prize Rs.200/-
0614 1167 1479 5700 6418 7977 8606
8621 8723 9305
5th Prize Rs.100/-
0217 2836 3369 3853 3862 4341 5116
5211 7472 8483
6th Prize Rs.50/-
0157 1595 2431 4784 6517 8016 9590
0230 1624 2578 4905 6561 8066 9614
0323 1639 2680 4948 6588 8241 9688
0633 1685 2878 4950 6603 8252 9710
0646 1757 2939 5206 6703 8425 9799
0666 1810 3213 5462 6768 8428 9809
0701 1867 3361 5473 6784 8475 9881
0949 1868 3365 5737 7037 8666 9899
1058 1927 3535 5749 7057 8680 9912
1141 2041 3684 5904 7314 8688 9993
1173 2043 3731 5972 7717 8690
1278 2083 3892 6213 7719 8812
1381 2112 3943 6380 7817 8937
1567 2280 4126 6386 7865 8961
1593 2347 4592 6493 7901 9396

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 823685
2nd Prize Rs.7000/- 83771
3rd Prize Rs.3500/-
12836 24987 27657 30607 32790
32899 45308 74962 85790 98519
4th Prize Rs.200/-
0495 0991 3536 4109 6346 6370 6980
8134 9002 9975
5th Prize Rs.100/-
1922 3912 4051 4650 5772 6683 7818
8300 8528 9537
6th Prize Rs.50/-
0024 2174 3562 4524 6196 7877 9198
0196 2179 3565 4663 6321 7881 9204
0252 2297 3568 4868 6501 7890 9306
0275 2338 3841 4975 6605 8007 9451
0347 2363 3981 5125 6644 8033 9489
0819 2490 4080 5254 6748 8055 9607
0867 2508 4097 5458 6997 8164 9642
0916 2767 4101 5561 7070 8680 9818
1455 2842 4232 5562 7078 8760 9963
1523 2855 4246 5577 7225 8764 9968
1612 2878 4262 5702 7241 8818
1852 3035 4339 5706 7314 8856
1983 3457 4341 5741 7660 8869
1994 3492 4349 5861 7715 9024
2144 3533 4457 6039 7738 9080

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 942428
2nd Prize Rs.7000/- 46979
3rd Prize Rs.3500/-
00384 03674 03691 08055 16099
17012 34802 63427 74684 95192
4th Prize Rs.200/-
3383 4874 5750 6206 6564 6570 6823
7511 7528 9228
5th Prize Rs.100/-
1424 2647 3173 3915 4955 5709 8160
8166 8831 9160
6th Prize Rs.50/-
0021 1479 2744 4963 6747 7884 9362
0353 1483 2755 5000 6754 7962 9396
0383 1635 2862 5156 6837 8089 9490
0439 1727 2938 5189 6839 8197 9500
0449 1923 3015 5267 6912 8251 9510
0626 1974 3077 5678 6970 8280 9523
0904 2211 3414 5720 6976 8406 9560
1049 2215 3752 5729 7091 8812 9564
1095 2249 4090 5775 7097 8920 9631
1100 2379 4200 5827 7248 8960 9802
1292 2391 4244 6001 7306 9010
1348 2424 4275 6121 7325 9118
1363 2457 4292 6278 7402 9195
1393 2633 4809 6355 7459 9256
1441 2708 4816 6426 7764 9309

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:26/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 697204
2nd Prize Rs.7000/- 86442
3rd Prize Rs.3500/-
18238 18594 29600 29969 31611
42387 42873 53373 53720 75232
4th Prize Rs.200/-
1264 1319 3355 5008 5644 7447 7797
7937 8770 8948
5th Prize Rs.100/-
3266 3365 4444 5395 6494 7151 7523
8273 8702 9159
6th Prize Rs.50/-
0220 1665 3191 4663 6077 7897 9275
0289 1923 3260 4776 6164 8027 9433
0480 1939 3512 4829 6206 8044 9437
0487 2075 3671 4918 6458 8061 9578
0566 2185 3945 4961 6469 8177 9640
0577 2199 4010 5058 6563 8261 9720
0882 2418 4032 5083 7027 8356 9721
1011 2461 4037 5225 7113 8463 9829
1081 2666 4086 5241 7481 8550 9868
1163 2695 4125 5315 7499 8558 9877
1256 2718 4126 5385 7595 8761
1361 2876 4335 5502 7691 8812
1528 2879 4363 5575 7707 8931
1529 2918 4523 5836 7810 9113
1620 3051 4615 5943 7864 9183

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 574732
2nd Prize Rs.7000/- 17329
3rd Prize Rs.3500/-
17729 28520 39639 41361 52702
63416 74481 74866 85249 96113
4th Prize Rs.200/-
1546 1863 2822 3968 4207 4596 6188
7320 8051 9429
5th Prize Rs.100/-
1964 2163 2666 6908 7203 7711 7998
8674 8865 9299
6th Prize Rs.50/-
0007 1609 2921 4312 5595 7581 8917
0163 1676 2926 4317 5629 7661 8961
0186 1762 2927 4320 5928 7667 9002
0249 1801 2999 4332 6061 7806 9042
0272 1859 3020 4464 6127 7828 9191
0843 1946 3066 4542 6285 7892 9252
1072 1965 3091 4624 6403 8224 9359
1107 2164 3140 4686 6529 8241 9381
1216 2177 3163 4871 6668 8419 9397
1362 2292 3256 4991 6680 8423 9572
1402 2387 3472 5113 6747 8565
1446 2459 3670 5480 6814 8642
1528 2464 3746 5509 7029 8743
1530 2604 3747 5532 7376 8850
1539 2657 3767 5543 7419 8878

# స్వచ్ఛాంధ్ర నిధులు ఏమయ్యాయి?



>> పరిస్థితుల్లో అనుహ్యమైన మార్పులు చోటు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసారు.పారిశుద్ధ్యపరిస్థితుల్లో మెరుగుదల, మంచి నీటిసరఫరా అనే కీలకంశాలపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు.కేంద్రం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు భారీగా నిధులు కేటాయిస్తున్నప్పుడు సంబంధిత పనులు ఎందుకు సరిగ్గా జరగలేదనే విషయంలోను ఆలోచన, పరిస్థితులను చక్కదిద్దడం మంచిదన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖ,సాంకేతిక విద్య తదితర శాఖలను నిర్వహిస్తున్న పవన్ కల్యాణ్ ఆయా శాఖలపై దాదాపు ప్రతి రోజు సమీక్షలు నిర్వహిస్తున్నారు. సమీక్షలకు హాజరయ్యే ముందు ఆయా శాఖల నిర్వహణ,నిధులు,ఇతర పరిస్థితుల గురించి ముందస్తు సమాచారాన్ని సేకరించుకుంటున్నారు. అందులో భాగంగానే బుధవారం ఆయన తన కీలక శాఖల పరిధిలోని స్వచ్ఛంధ్రా కార్పోరేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్‌కు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ పనితీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఎక్కడెక్కడ ఏ కార్యక్రమం చేపట్టామో,కార్పోరేషన్ పరిధిలో ప్రజారోగ్యం లక్ష్యంగా చేపట్టిన పనులను వివరించారు. 2020–21 ఆర్థిక సంవత్సరంలో కార్పోరేషన్‌కు 2092.65 కోట్లు నిధులు ఉంటే ఇప్పుడు కేవలం రూ.7కోట్లు ఉండటమేమిటన్నారు.ఇవి కేవలం ఉద్యోగుల జీతాలకు మాత్రమే ఈనిధులు సరిపోతాయన్నారు. 2020-21లో రూ.728కోట్లు మాత్రమే వినియో గించింది. 2021-22లో రూ.508కోట్లు ఖర్చు చేసారు.అయితే 2022-23 నాటికి రూ.3కోట్లు మాత్రమే ఉన్నాయి. ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్రం రూ.70కోట్లు నిధులు విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.20కోట్లు అందించింది. రూ.46కోట్లు ఖర్చుచేసింది. 2023- 24లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన రూ.239కోట్లు సమకూరాయి. ఖర్చు రూ.209కోట్లు చేసారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికి మిగిలినవి రూ.7.04 కోట్లు జీతాలకు మిగిలాయి,గత అయి దేళ్ల ఈ కార్యక్రమానికి కేంద్రం రూ.1,066కోట్లు విడుదల చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇక్కడా పరిస్థితి లేదేమిటని పవన్ అధికారులను ఆరా తీసారు.

**29వ తేదీన కొండగట్టుకు పవన్ కల్యాణ్**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ఈ నెల 29వ తేదీన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్తారు. స్వామి వారిని దర్శించుకొని పూజాదికాలు నిర్వహిస్తారు. కొండగట్టు అంజనేయ స్వామిపై పవన్ కల్యాణ్ పూర్తి విశ్వాసంతో ఉంటారు.ప్రతి కార్యక్రమాన్ని ఆయన ఇక్కడ నుంచే ప్రారంభించేందుకు ప్రారంభిస్తారు. ఎన్నికల సందర్భంలోనే ఆయన కొండగట్టు స్వామికి మొక్కుఉన్నారు.వారాహి దీక్షలోనే ఆయన స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.ఇక ఆయన జులై 1వ తేదీ నుంచి తన పిఠాపురం నియోజక వర్గంలో పర్యటించనున్నారు. అదే రోజు సాయంత్రం పిఠాపురంలో వారాహి సభ నిర్వహిస్తారు.

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాటలో

# నడిపేందుకు కృషిచేయాలి

### సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి కుమారస్వామి: ఎంపి పురందేశ్వరి

**విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త:** వైజాగ్ స్టీల్‌పా ్లంట్‌ను లాభాల బాటలోకి తీసుకుని వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి కేంద్రమంత్రి కుమారస్వామికి విజ్ఞప్తి చేసారు.

ఒక యాక్షన్‌ప్లాన్‌ను తయారు చేసి కేబినెట్ మంత్రి కుమారస్వామితో ఆమె సమావేశమై వినతిపత్రం సమరి ్పంచారు.గతంలో ఇచ్చిన వినతుల ఆధారంగా కుమారస్వామి అధి కార యంత్రాంగంతో చర్చలు జరిపిన విషయాన్ని కుమారస్వామి ఎంపి పురందేశ్వరి, ప్రతినిధి బృందానికి వివరించారు. ఎంపి పురందేశ్వరి జరిపిన చర్చలతో కేంద్రమంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు. అధికారులతో కూలంకుశంగా చర్చలు జరిపిన తర్వాత ఇదే విషయంపై రెండు నెలల్లో మరో మారు సమావేశం నిర్వహించుకుందామని ఎంపి పురందేశ వ్రికి హామీ ఇచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 27-06-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి సా.6.40,
శతభిష ఉ.11.36,
వర్జ్యం సా.5.37-7.07,
దు.ఉ.10.05-10.59, 2) మ.3.22-4.15
శుభసమయం : ఉ.7.26-8.15,
2) సా.4.30-5.15
రాహుకాలం : మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన యత్నాలు అనుకూలిస్తాయి. అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృషభం:** చేపట్టిన పనులు స్వల్ప ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో సన్నిహితుల, సహాయంతో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.

**సింహం:** ఋణాలు తీరి ప్రశాంతత పొందుతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**కన్య :** బంధువుల నుండి సహాయ సహకారాలు పొందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. సంతానం నుండి శుభవార్తలు

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. విలువైన వస్తువులు ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మిత్రుల ప్రోత్సాహంతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందర పాటు వద్దు.

**కుంభం:** చేపట్టిన కార్యక్రమాలలో ఎదురైనా ఆటంకాలు తొలుగుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందును. కొత్త కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అధైర్యపడొద్దు.. అండగా ఉంటా



బుధవారం తన నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేష్



## 'ప్రజాదర్బార్'కు తరలివచ్చిన ప్రజలకు మంత్రి లోకేష్ భరోసా

## - సమస్యలు విన్నవించేందుకు ఉదయం నుంచే బారులుతీరిన ప్రజానీకం

**అమరావతి, జూన్ 26, ప్రభాత వార్త ప్రతినిధి:** కష్టాల్లో ఉన్న వారికి అండగా నేనున్నాంటూ సమస్యల పరిష్కారం కోసం 'ప్రజాదర్బార్'కు తరలివచ్చిన ప్రజలకు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ భరోసా నిచ్చారు. బుధవారం ఉండవల్లి నివాసంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే నారా లోకేష్‌ను నేరుగా కలిసి తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వచ్చిన ప్రజలకు ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీనిచ్చారు. ఎవరూ అధైర్యపడొద్దని అనానరు.

ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబందిత శాఖలకు పంపాలని సిబ్బందిని మంత్రి లోకేష్ ఆదేశించారు.

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తాం:** మధాహ్నభోజన పథకం నిర్వహణ సభ్యుల గౌరవ వేతనాలు పెంచాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నమధ్యాహ్న భోజన కార్మికులు నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమకు నెలకు రూ.3వేల గౌరవ వేతనం ఇస్తున్నారని, దీన్ని రూ.5వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని కోరారు. పాఠశాలల్లో అదనంగా రాగిజావ, కోడిగుడ్లు ఉడకబెట్టేందుకు ఎలాంటి అదనపు వేతనం ఇవ్వటం లేదని , అందుకయ్యే గ్యాస్‌కూడా తమ జీతం డబ్బుల నుంచి ఖర్చుపెట్టుకుని విద్యార్థులకు అందిస్తున్నామని వాపోయారు. జీతాలు సక్రమంగా అందటం లేదని, పని ఒత్తిడి కూడా అధికంగా ఉందని లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. వైకాపా ప్రభుత్వంలో తమ సమస్యలు వినేవారు కూడా కరువయ్యారని, కూటమి ప్రభుత్వం ద్వారానే తమ సమస్యలు పరిషానకరం అవుతాయని భావించి ప్రజాదర్బార్‌కు వచ్చామన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనంలో ప్రస్తుతం విద్యార్థులకు అందించే మెనూను అడిగి తెలుసుకున్నారు. మెనూ ఏవిధంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడతారో వివరాలు ఇవ్వాలని తనను కలిసిన కార్మికులను కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల సమస్యలను పరిశీలించి తగినచర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీనిచ్చారు.

**దివ్యాంగులకు పెన్షన్ అందించండి:** దివ్యాంగులైన తమకు పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం చినకాకానికి చెందిన మంచాల సీతారామయ్య, ఓబులమ్మ దంపతులు లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్వర్ణకార చేతివృత్తిపై జీవనం సాగఆఇంచే తాను అనారోగ్యానికి గురై ఇంటికి పరిమితం అయ్యానని, పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బుట్టా పానకాలు కోరారు. విదేశాల్లో ఎంబిబిఎస్ చదువుతున్న తన కుమార్తెకు విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థికసాయం చేయాలని ఉండవల్లికి చెందిన ఆలపాటి సురేష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

## విఆర్ఎస్ తీసుకున్న సీనియర్ ఐఎఎస్ అధికారి శ్రీనివాసరాజు

**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస రాజు వీఆర్ఎస్ తీసుకున్నారు కొద్దిరోజుల క్రితం వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు శ్రీనివాస రాజు..అయితే, శ్రీనివాస్ రాజు దరఖాస్తుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ అమోదం తెలిపారు. కాగా, టీడీపీ ఈవోగా సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామలరావును నియమించింది. దీంతో ఆయన వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నట్లుగా తెసుస్తోంది. కొద్ది రోజుల క్రితమే తెలంగాణ నుంచి రిలీవై ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేసిన శ్రీనివాసరాజు..నాలుగేళ్ల పాటు తెలంగాణలో విధులు నిర్వహించారు. తెలంగాణలో రహదారులు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహించారు. ఇక, డిప్యూటేషన్ ముగియడంతో తిరి ఏపీ ప్రభుత్వానికి రిపోర్టు చేశారు. గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవోగా శ్రీనివాసరాజు సుదీర్ఘకాం పనిచేశారు. వరుసగా తొమ్మిదేళ్ల పాటు టీడీపీ జేఈవోగా వ్యవహరించారు.

## రాష్ట్ర పిసిబి చైర్మన్ పదవికి సమీర్‌శర్మ రాజీనామా

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పీసీబీ చైర్మన్ పదవికి సమీర్ శర్మ రాజీనామా చేసారు.ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సమీర్‌శర్మ రిటైర్ కావడంతో ప్రభుత్వం ఆయనను తిరిగి సర్వీసుల్లోకి తీసుకుంది.ఏపీ పీసీబీ చైర్మన్‌గా నియమించింది. అయితే ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రిటైర్ అయి ఉద్యోగాల్లో కొనసాగుతున్న ఐఏఎస్‌లను ఈ రోజులోగా రాజీనామా చేయాలని ఆదేశించింది. దాంతో సమీర్‌శర్మ తన పదవికి రాజీనామా చేసి,బాధ్యతలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు అప్పగించారు. మరొకరు నియమితులయ్యే వరకు పీసీబీ బాధ్యతలను నీరబ్‌కుమార్ చూస్తారు.

## ఎన్నికల నిధుల దుర్వినియోగం! పిసిసి చీఫ్ షర్మిలపై తీవ్ర ఆరోపణలు చేసిన సుంకర పద్మశ్రీ

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కాంగ్రెస్ వర్గాలో వివాదం ముదురుతుంది.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై వర్కింగ్ ప్రెసిడెంట్లు సుంకర పద్మశ్రీ,రాకేష్‌రెడ్డిలు తీవ్ర ఆరోపణలు చేసారు. ఏపీ ఎన్నికల సమయంలో అధిష్టానం నుంచి వచ్చిన నిధుల్లో షర్మిలా,.ఏపీ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ అవినీతికి పాల్పడ్డారంటూ వారు అభియోగించారు.ఇదే అంశంపై విజయవాడ పీసీసీ కార్యాలయం వద్ద కొందరు కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు ఆందోళన చేసారు,



సుంకర పద్మశ్రీ ఈ అంశంపై ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే,లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేసారు.ఆమె మీడియాలోను ఈ ఇద్దరి నేతలపై తీవ్ర ఆరోపణలు చేసారు.ఈ నేపథ్యంలో ఏపీసీసీ క్రమశిక్షణ కమిటీ వారం రోజులుగా వారి ఆరోపణలపైన వివరణ ఇవ్వాలంటూ పద్మశ్రీ,రాకేష్‌రెడ్డి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులకు సమాధానంగా పద్మశ్రీ. రాకేష్ రెడ్డి ఓ లేఖను పంపించారరు. పీసీసీ అధ్యక్షురాలు అన్ని కమిటీలను రద్దు చేసినట్లు ఈనెల20న ప్రకటించారన్నారు.

## వ్యవసాయ పరికరాల మంజూరులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపిస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వస్తామని వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు.వ్యవసాయరంగంలో తీసుకుని వచ్చే ప్రతి మార్పు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. వ్యవసాయ కమిషనరేట్‌లో వ్యవసాయ, ఉద్యాన, సహకారశాఖ అధికారులతో ఆయన పలు అంశాలపై సమీక్షను నిర్వహించారు.గత ప్రభుత్వం రైతు సంక్షేమం పేరిట వారికి తీరని ద్రోహం చేసిందన్నారు.ఆ ప్రభుత్వ హయాంలో రైతు సంఘాల పేరుతో వ్యవసాయ యంత్రపరికరాల పంపిణీలో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని.. వాటిపై విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. గత ఐదేళ్లలో రైతులకు వ్యక్తిగతంగా ఒక్క యంత్ర పరికరం కూడా అందించలేదని విమర్శించారు. రంగుల పేరుతో వృథా ఖర్చులు చేయవద్దని ఈ సందర్భంగా ఆదేశించారు. అన్ని జిల్లాల్లో భూసార పరీక్షలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎరువులు తీసుకునే రైతులు ముందుగా డబ్బు చెల్లించాల్సిన పనిలేదని పేర్కొన్నారు. ఉద్యాన రైతులకు రాయితీ మొత్తాన్ని సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని కె.అచ్చెన్నాయుడు అధి కారుల్ని ఆదేశించారు. గత అయిదేళ్లలో రాయితీలు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన పేర్కొ న్నారు. మత్స్య విశ్వవిద్యా లయంలో ఫిషర్‌మెన్ కోటా కింద మత్స్యకారుల పిల్లలకు ప్రాధాన్యమివ్వాలని... అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విజయవాడలోని పశుసంవర్ధకశాఖ డైరెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం ఆయన అధికారులతో సమావేశం అయ్యారు. ఆయిల్‌పామ్ విస్తీర్ణం పెంచడంతోపాటు అంతర పంటల సాగుకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. మత్స్యకారులకు రాయితీపై కోల్డ్‌స్టోరేజి యూనిట్లు, బోట్లు, ఇతర పరికరాలు అందించాలని, ప్రధాని మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని వందశాతం వినియోగించుకోవాలని చెప్పారు.


## పోలవరం నిర్వాసితులకు ఎంత మేరకు పునరావాసం కల్పించారు?

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, కేంద్ర జలశక్తి వనరుల ప్రధాన కార్యదర్శులకు జాతీయ ఎస్టీ కమిషన్‌నోటీసులు

**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు పునరావాసం కల్పించే విషయంలో ప్రభుత్వ ఎంత వరకు తగిన చర్యలు తీసుకుంది.వారికి పునరావాసం కల్పించారా? కల్పిస్తే ఎంత వరకు అని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు,కేంద్ర జల్‌శక్తి కార్యదర్శికి జాతీయ ఎస్టీ కమీషన్ నోటీసులు జారీ చేసింది.ప్రాజెక్టు నిర్వాసితులకు ఇంతవరకు ఎంత మేరకు పునరావాసం కల్పించారా?అనే అంశంపైన,ఈ విషయంలో పురోగతిపైన నోటీసు అందుకున్న 15 రోజుల్లోగా స్వయంగా తమ వద్దకు హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.ఈ ప్రాజెక్టు నిర్వాసితులకకు పరిహారం చెల్లించడం లేదు,వారికి పునరావాసం కల్పించడం లేదంటూ విశాఖ పట్టణానికి చెందిన న్యాయవాది రమేష్ చంద్రవర్మ ఎస్టీ కమీషన్ ఫిర్యాదు చేసారు.దీనిపై స్పందించిన జాతీయ ఎస్టీ కమీషన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసు ఇచ్చింది.పోలవరం ప్రాజెక్టు పరిధిలో గత అయిదేళ్ళ నిర్వాశితులకు పునారావాసం కల్పించడంలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటుందంటూ పలు ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.ఇప్పటికి రాష్ట్రంలో 10 ఏళ్ళకాలంలో నిర్వాసితుల విషయంలో తగిన నిధుల కేటాయింపును చేయలేదనే విమర్శలున్నాయి.ఈ అంశంపై కొందరు జాతీయ మానవహక్కుల సంఘాన్ని గతంలో ఆశ్రయించారు. ఆ సంఘం కుడా గత ప్రభుత్వ హయంలో పోలవరం నిర్వాసితుల అంశం పరిష్కారంపై నోటీసులు జారీ చేసింది.తాజా జాతీయ ఎస్టీ కమీషన్ 15 రోజుల కాల వ్యవధిలో పోలవరం నిర్వాశితులకు ఎంత మేరకు పునరావాసం కల్పించారనే అంశంపై సంజాయిషీ కోరుతూ కేంద్రజల్‌శక్తి కార్యదర్శికి, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసులు జారీ చేసింది.

## రాష్ట్రంలోని 543గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్‌ఎంలను నియమిస్తాం: మంత్రి గుమ్మడి సంధ్యారాణి

### - ఫిర్యాదుల స్వీకరణకు డబ్బాల ఏర్పాటు - బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరిస్తాం



**విజయవాడ. జూన్ 26, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 543 గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్‌ఎంలను నియమించనున్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించారు.ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు మేలు చేకూర్చే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించ నున్నట్లు 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం లో అమలైన విధంగానే దీన్ని విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామన్నారు. గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ ఇచ్చేందుకు వైటీసీ కేంద్రాలను తిరిగి వినియోగంలోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఐటీడీఏ ద్వారా గిరిజన గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయాలని నిర్ణయించామన్నారు. గిరిజన సంక్షేమశాఖపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాటాడారు.. గిరిశిఖర గ్రామాల ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఫీడర్ అంబులెన్స్‌లను తీసుకొస్తాం' అని మంత్రి తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో ఫిర్యాదుల స్వీకరణ, డబ్బాలు ఏర్పాటు చేస్తాం. ఆహార నాణ్యనత, వసతుల కొరత, భద్రత ఇతర ఏ ఇబ్బందులున్నా విద్యార్థులు ఫిర్యాదులు రాసి అందులో వేయవచ్చు. ఫిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. ప్రత్యేక అధికారులను నియమించి వాటిపై విచారణ చేయిస్తాం. గిరిజన ప్రాంతాల్లో రేషన్ పంపిణీ వాహనాలు సమయానికి రావడం లేదని తెలిసింది. రేషన్ దుకాణాల ద్వారా సరకులు అందించాలని గిరిజనులు కోరుతున్నారు.

## సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి బాధ్యతల స్వీకారం



**సచివాలయం,జూన్ 26,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం,అభివృద్ధి ప్రజలు ఆశించిన మేరకు చేస్తుందని మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.రాష్ట్ర సచివాలయం 3వ భవనం మొదటి అంతస్థులో కుటుంబ సభ్యులతో పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాంఘీక సంక్షేమ,వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ,గ్రామ సచివాలయ,వాలంటీర్ల శాఖ మంత్రిగా నేడు పదవీ బాధ్యతలు స్వీకరించారు.తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి అప్పగించిన ప్రజా సంక్షేమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు.ప్రకాశం జిల్లా శింగరాయకొండలో ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల్లో 2024-25విద్యా సంవత్సరానికి ఆర్ట్స్ గ్రూప్ సిఈసి (80సీట్స్) తోపాటు ఎంపిసి 40సీట్స్,బైపిసీ 40సీట్స్ అదనంగా మంజూరు చేస్తూ,పైలట్ ప్రాజెక్టు క్రింద బాపట్ల జిల్లా నాగులపాలెం బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాలకు సరఫరా చేయబడిన కూరగాయలు,పండ్లు,గ్రుడ్లు మొదలగు సామాగ్రి తాజాగా విద్యార్థులకు అందించేందుకు అనువుగా కోల్ట్ స్టోరేజ్ యూనిట్‌ను మంజూరు చేస్తూ,అదేవిధంగా విద్యార్థులకు వేడి నీటిని అందించేందుకు పాఠశాల్లో సోలార్ వాటర్ హీటర్ సౌకర్యం కూడా కల్పిస్తూ మూడు ఫైల్స్ పై మంత్రి సంతకాలు చేశారు.ఈ రెండు పైలట్ ప్రాజెక్టుల ఫలితాల ఆధారంగా రాష్ట్రమంతా వీటిని విస్తరింప చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.షెడ్యూలు తెగలకు చెందిన విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయడంలో సాంఘీక సంక్షేమ శాఖ నోడల్ శాఖగా పనిచేస్తుందని ఆగిపోయిన ఫీజు బకాయిలను చెల్లించడానికి బడ్జెట్ మంజూరు చేయించేందుకు కృషిచేస్తానని మంత్రి అన్నారు.

## ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా రెవెన్యూ సేవలు

### రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా ప్రజలకు మెరుగైన సేవలు అందజేయడంలో రెవిన్యూ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశించారు. ప్రతి వ్యక్తికి జననం నుండి మరణం వరకూ పలు రకాల సేవలు అంద జేయడంలో కీలక పాత్ర పోషించే రెవిన్యూ అధి కారులు, ఉద్యోగులు ఎంతో ఓర్పు, నేర్పుతో ప్రజలకు సేవచేయడం వల్లే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే విషయాన్ని రెవిన్యూ అధికారులు, ఉద్యోగులు ఎంతో ఓర్పు నేర్పుతో ప్రజలకు సేవ చేయడం వల్లే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే విషయాన్ని రెవిన్యూ ఉద్యోగులు అంతా గుర్తించాలన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమై పలు ప్రాధాన్యతా అంశాల అమలుతీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ అంశాలకు సంబంధించి ప్రజలు ఎక్కువగా సమస్యలను ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుంటుందన్నారు. అసలు ఎటువంటి అంశాలు, సందర్భాల్లో ప్రజలు సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందన్నారు.

# తిరుమల సమాచారం

## సమష్టిగా భక్తులకు సంతృప్తికర సేవలందిద్దాం

### - టిటిడి పరిపాలన భవనంలో ఇఒగా శ్యామలరావు బాధ్యతలు



**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతిదేవస్థానమ్‌లో వివిధ రకాలుగా పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమిష్టిగా భక్తులకు మెరుగైన సేవలందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు కోరారు. ఇందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, చిన్నపాటి లోటుపాట్లు లేకుండా వ్యవహరించాలని సూచించారు. టిటిడి ఇఒగా జె.శ్యామలరావు 16వతేదీ ఆదివారం తిరుమలలో స్వామి సన్నిధిలో సాంప్రదాయంగా బాధ్యతలు చేపట్టిన ఈయన పదిరోజులపాటు తిరుమలలోనే ఉండి భక్తులకు దర్శనం,వసతి, లడూ ప్రసాదాలు, ఆలయంలో క్యూలైన్ల నిర్వహణ, రద్దీ పెరిగినపుడు వెలుపల క్యూలైన్ల క్రమబద్ధీకరణ ,ఆలయంలో స్వామివారికి సేవలు నిర్వహణ, కైంకర్యాలు వాటిపై పూర్తిస్థాయిలో పట్టుసాధించారు. సామాన్యభక్తులకు సంతృప్తికర సేవలందించినపుడే వారు గోవిందుని దర్శనం చేసుకుని సంతోషంగా తిరుగు ప్రయాణం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తిని ఉద్యోగులకు కలిగించారు. బుధవారం మధ్యాహ్నం తిరుపతికి చేరుకుని టిటిడి పరిపాలన భవనంలో ఇఒగా ఆయన తన విధులను నిర్వహించారు.

ఇక్కడ అధి.కారులు, ఉద్యోగులు, సిబ్బందిని ఆప్యాయంగా పలకరించి వారినుండి అభినందనలు అందు కున్నారు. ఉద్యోగుల సంక్షేమానికి తనవంతుగా పూర్తిస్థాయి సహాయసహకారాలు అందిస్తానని, సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో విధులు నిర్వహించి,సంస్థకు మరింత మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావును టిటిడి జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఉద్యోగసంఘాల నాయకులు చీర్లకిరణ్, రామచంద్రయాదవ్, గోల్కొండ వెంకటేశ్, వంకీపురం పవన్, హేమలత, డిప్యూటీ ఇఒలు తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లలో నిత్యాన్నదానం ట్రస్ట్‌కు దాతలు భారీగా విరాళాలిస్తున్నారు. బుధవారం తమిళనాడు చెన్నైకు చెందిన ఇన్నోకైజ్ ఇండియా లిమిటెడ్ సంస్థ బాలకృష్ణసుకుమార్ 10లక్షలు రూపాయలు విరాళాలను చెక్కు రూపంలో అందజేశారు. ఈ మొత్తాన్ని బుధవారం ఉదయం అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ ఎం.రాజేంద్రకుమార్‌కు మునివెంకటేశ్వర్లు అందజేశారు. భక్తులకు నిరంతరాయంగా లేదు అని తెలియకుండా అన్నప్రసాదాలు వడ్డిస్తుండటం దాతలు నుండి విరాళాలకు ప్రోత్సాహంగా మారింది.

## రూ.కోటి విరాళమిస్తే ఉదయాస్తమానసేవ దర్శనం

**తిరుమల, జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనేగాక విదేశాల్లోఉన్న భక్తులు ఎవరైనా ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానానికి కోటిరూపాయలు విరాళమిస్తే ఆ దాతలకు ఏడుకొండలస్వామిచెంత తనివితీరా ఆర్జిత సేవలు వీక్షించే భాగ్యంకలుగుతుంది. ఈ భారీ నిధులతో దక్షిణభారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ వైద్యశాలనిర్మాణం జరుగుతోంది. హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సేవా కార్యక్రమాల్లో వైద్య,విద్యరంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యంత అధునాతన పద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల వైద్యశాలను టిటిడి ఆధ్వర్యంలో 2021 అక్టోబర్‌లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తిరుపతిలో ప్రారంభించారు. లక్షలాదిరూపాయలు ఖర్చుతో కూడుకున్న చిన్నపిల్లల గుండె వ్యాధులకు సంబంధించిన శస్త్రచికిత్సలను టిటిడి సహకారంతో ఉచితంగా చేస్తోంది. ఇప్పటివరకు 200పైగా గుండె శస్త్రచికిత్సలను విజయవంతంగా చేశారు. శ్రీపద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల వైద్యశాలను సూపర్‌స్పెషాలిటీ వైద్యాలయంగా తీర్చిదిద్దేందుకు టిటిడి దాతల సహకారం కోరింది. తిరుపతిలోని శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యశాలను సూపర్‌స్పెషాలిటీగా తీర్చిదిద్దేందుకు కోటి రూపాయలు, విరాళాలిచ్చిన దాతలకు అపూర్వఅవకాశం కల్పిస్తోంది. టిటిడిలో సేవా టిక్కెట్లుగా తాత్కాలికంగా నిలుపుదలచేసిన ఉదయాస్తమానసేవ టిక్కెట్లను దాతలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. టిటిడి వద్ద నిల్వ ఉదయాస్తమాన సేవ టిక్కెట్లును పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యశాలకు కోటిరూపాయలు, ఆపైగా విరాళాలిచ్చిన దాతలకు కేటాయిస్తున్నారు.

ఈ సేవా టిక్కెట్లు పొందిన భక్తులను 25 సంవత్సరాలుపాటు అనుమ తించి, ఏడాదిలో ఒకరోజు ఆరుమంది భక్తులను సేవలన్నిటికీ అనుమతిస్తారు. ఏడుకొండల స్వామికి ఆగమోక్తంగా ప్రతిరోజూ తెల్లవారు జామున 2.30 గంటలకు జరిగే సుప్రభాత సేవ నుంచి తోమాల, అర్చన, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవ, డోలోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణసేవ ఇలా అన్ని సేవలతో బాటు రోజంతా అన్ని సేవలకు ఈ టిక్కెట్లు కలిగిన భక్తులను అనుమతిస్తారు. దాతలు ఆన్‌లైన్‌లో టిటిడి వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

## వెంకన్న దర్శనాలకు పెరుగుతున్న డిమాండ్

### - ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదలైన గంటలోపే బుకింగ్



**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ... కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ని మరింత దగ్గరగా తనివితీరా వీక్షించేందుకు వీలుగా అందూబాటులో ఉంచుతున్న ఆర్జిత సేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు సామాన్య భక్తుల నుండి భలే ఆదరణ లభిస్తోంది. శ్రీవారి దర్శనాలకు సంబంధించి 90రోజుల ముందుగానే ఆన్‌లైన్‌లో ప్రతినెల 18వతేదీ నుండి 26వతేదీ వరకు విడుదలచేసే అన్ని రకాల దర్శనాలను భక్తులు బుక్ చేసు కునేందుకు వేచిచూడటం, గంటల సమయం లోనే ఈ టిక్కెట్లన్నీ బుక్‌అయిపోవడం జరుగు తోంది. తాజాగా రానున్న సెప్టెంబర్ నెలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానమ్ విడుదల చేసిన అన్ని రకాల దర్శనాల ఆన్‌లైన్ టిక్కెట్లలో పలు ఆర్జితసేవల టిక్కెట్లను 25నిమిషాల వ్యవధిలోనే భక్తులు బుక్‌చేసు కోవడం జరిగింది. ఆర్జితసేవల్లో వేకువజామున గోవిందునికి జరిగే సుప్రభాత సేవ, తోమాల, అర్చన, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, డోలోత్సవం, వసంతోత్స వం, సహస్రదీపాలం కార సేవలు ఉన్నాయి. ఇవిగాక వారపు సేవలు అష్టదళ పాదపద్మా రాధన, సహస్రకళశాభిషేకం, తిరుప్పావడ సేవలు ఉంటాయి. ఈ సేవల టిక్కెట్లన్నీ సెప్టెంబర్‌నెల కోటా బుక్ అయ్యాయి. అలాగే వేకువజామున అంగప్ర దక్షణ టోకెన్లు శుక్రవారం మినహాయించి మిగి లిన అన్నిరోజుల్లోనూ 2.30గంటల వ్యవధిలో బుక్ అయ్యాయి. వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక దర్శనాల టోకెన్లను రోజుకు వెయ్యి లెక్కన 10 నిమిషాల్లోనే బుక్‌చేసుకున్నారు. ప్రతిరోజూ 300 రపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లకు సంబంధించి రోజుకు 25వేల టిక్కెట్లు 2గంటల వ్యవధిలో బుక్ అయ్యాయి. దీన్నిబట్టి భక్తులు స్వామివారి దర్శ నాలకు ఏ మేరకు ఆసక్తిచూపు తున్నారనేది తెలుస్తుంది. టిటిడి కూడా ఎప్పటికప్పుడు భక్తు లకు సంతృప్తికర, సులభ దర్శనం చేయిం చేందుకు కసరత్తు చేస్తోంది. ప్రతిరోజూ తిరు మలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుం టున్న భక్తులు 90వేలమంది వరకు ఉండటం విశేషం.

వార్త

పనిని మరిచిపోవడం నేరం, సోమరిగా ఉండటం మరింత నేరం, పనిని విస్మరించి కుంటిసాకులు చెప్పడం మహానేరం.

-డిజ్రేలి

# నేతల ఫీట్లు పేదల పాట్లు

అధికార, ప్రతిపక్షపార్టీల నేతలు వ్యూహ, ప్రతి వ్యూహాలతో కాలం గడుపుతున్నారే తప్ప సామాన్య ప్రజలకు ఆందోళన కలిగించే సమస్యలపై దృష్టిసారించలేకపోతున్నారు.ప్రజలపై ఎలా భారం వేసి ఆదాయాన్ని పెంచుకోవాలన్నదే ధ్యేయంగా ప్రభుత్వంలోని పెద్దలు ఆలోచిస్తుంటే, వేసిన భారాన్ని ప్రభుత్వ వ్యతిరేకంగా మార్చడానికి ప్రతిపక్షనేతలు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకానీ సమస్యను పరిష్కరించడానికి రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా పని చేయలేకపోతున్నారు.ఇటీవలకాలంలో రేట్లు పెంచే కార్యక్రమం ఉధృతమైందని చెప్పొచ్చు. అంటే గత ప్రభుత్వాల కాలంలో పెంపు కార్యక్రమం లేదనికాదు. అప్పుడు కూడా ఉంది.గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ధరలు పెంచినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిజెపి ఇది అన్యాయం, అక్రమం అని నిలదీసి ప్రజలను సమీకరించి ఉద్యమానికి నడుంకట్టింది.పరిస్థితుల దృష్ట్యా పెంచక తప్పలేదని అప్పట్లో కాంగ్రెస్ పెద్దలు సెలవిచ్చారు. ఇప్పుడు అదే రివర్స్ జరుగుతోంది.ఇతర సమస్యలు ఎలా ఉన్నా రోజురోజుకూ పెరిగిపోతూ ప్రజాజీవితాన్ని నరకప్రాయంగా మారుస్తున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో పెట్టే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ చేయడం లేదు.అదేమంటే సంస్కరణలు అంటారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటారు. ఏవేవో కార్యక్రమాలు ఏర్పాటు చేసి వందలాది కోట్ల ప్రజాధనంతో ఊదరగొడుతున్నారు. కానీ అదుపు తప్పిపోతున్న ధరలను నియంత్రించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్ననేతలు కూడా నిర్మాణాత్మకంగా ఒక నిర్దిష్ట కార్యక్రమం చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీయలేకపోతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా ప్రజాసమస్యలు అంతగా చోటు చేసుకోవడంలేదు. గత ఐదేళ్లలో తెలుగురాష్ట్రాల్లో జరిగిన సమావేశాల్లో కూడా ప్రజాసమస్యలపై చర్చ జరిగింది నామమాత్రమేనని చెప్పొచ్చు. ఒకరిపైనొకరు వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలు, అరుపులు కేకలతోనే కాలం గడిపారు కానీ ప్రజాసమస్యలపై సమగ్ర చర్చ పరిష్కారంవైపు అడుగులు వేసే చర్యలు లేవనే చెప్పొచ్చు. ధరల విషయం అసలు ప్రస్తావనకే రాలేదు. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా చీకుచింత లేకపోవచ్చు. కానీ కూలీనాలి చేసుకునే వారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెల జీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి, పరిమిత ఆదాయ వర్గాలదే సమస్య అంతా. ఇదీ అది అనికాదు. అన్నిరకాల నిత్యావసర వస్తువుల ధరలు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ఒకపక్క గ్యాస్‌ను నిరుపేదలకు కూడా అందించాలని సబ్సిడీతో ఇస్తూనే మరొకపక్క మధ్యతరగతి వారికి కూడా అందకుండా పెంచుకుంటూపోతున్నారు. 1980 సంవత్సరంలో గ్యాస్ ధర రూ.56 ఉంటే 1986 నాటికి ఆరేళ్లలో కేవలం ఆరురూపాయలు మాత్రమే పెరిగింది.కానీ ఆతర్వాత పెంపునకు అదుపులేకుండాపోయింది.ప్రస్తుతం రూ.855కు చేరింది. అంతకు ముందు రూ.1155వరకు పెరిగినా ఎన్నికలదృష్ట్యా తగ్గించారు.మళ్లీ ఇప్పుడు ఎన్నికలు ముగియడంతో మళ్లీపెంచే అవకాశాలు ఉన్నట్లు చెప్తున్నారు. ఇక కిరోసిన్ పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు అందాల్సిన కిరోసిన్ ఎలా పెట్రోల్‌లో చేరుకుంటుందో అందరికి తెలిసిందే. కిరోసిన్ 1991సంవత్సరంలో లీటరు మూడు రూపాయలుంటే ఆతర్వాత అంచెలంచెలుగాపెరిగి నల్లబజారులో రూ.20కుపైగా అమ్ముకుంటున్నారు. రానురాను కట్టెలు దొరకడం కష్టతరమైపోయింది. మరోవంక కిరోసిన్, గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో గృహిణులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మనుషుల అలవాట్లు కూడా మారిపోయాయి. ఇంకా మారుతూనే ఉన్నాయి. ఒకటి, రెండు రోజులు భోజనం లేకుండా ఉండగలుగుతారేమో కానీ టీ,కాఫీ లేకుండా ఉండలేని పరిస్థితుల్లో సామాన్యులు సైతం ఇరుక్కుపోయారు.పప్పుబెల్లాలే కాదు, ఉప్పు, మిరపకాయలు కూడా భగ్గున మండుతున్నాయి. పప్పుదినుసులు కిలో రెండువందలకుపైగా చేరుకున్నాయి. ఇక బియ్యం గురించి చెప్పాల్సిన పనిలేదు. వాస్తవంగా గత నాలుగైదు సంవత్సరాలుగా తెలంగాణలోనూ, అటుఆంధ్రప్రదేశ్‌లోనూ వరి ధాన్యం దిగుబడులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. నిల్వ చేసుకోవడానికి గోదాములు కూడా సరిపడని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి సమయంలో బియ్యం ధరలు తగ్గాలి. కానీ అవి గతంలో ఎన్నడూలేని విధంగా కిలో అరవై, డెబ్బైరూపాయలకు చేరుకున్నది. ఇలా అదీఇది అని తేడా లేకుండా అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.గతనెలలో ఉన్న ధర ఇప్పుడు ఉండడం లేదు. ఇప్పుడు ఉన్న ధర వచ్చే నెలలో ఉండదు. ఇలా ధరలన్నీ ఇష్టానుసారంగా ఒక వ్యూహం ప్రకారం పెంచుతూనే ఉన్నారు. నిత్యావసర వస్తువులతో పాటు గత నెలరోజులుగా కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ఇక కూరగాయల ధరల పరిస్థితి విచిత్రంగా తయారైంది. చిల్లరసామానుల కంటే కూరగాయల ధరలు నిప్పులేకుండా మండిపోతున్నాయి. టమాటో ధరలు మొన్నటివరకు కిలో ఇరవై రూపాయలు ఉంటే ఇప్పుడు అది వందరూపాయలకు చేరింది. మొత్తంమీద పరిస్థితి ఎలా ఉందంటే సంచి నిండా డబ్బులు తీసుకువెళ్తే జేబు నిండా అయిన సరుకులు వస్తాయో రావో అన్నట్లుగా ఉంది. ఏదిఏమైనా పెరిగిన, పెరుగుతున్న ఈ ధరలు అన్ని వర్గాలను అతలాకుతలం చేస్తున్నాయి. పాలకులు ఈ సమస్యపై దృష్టి సారించి అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉంది.

సంకల్ప బలం ఉన్నవారు అన్నింటినీ తనకు అనుకూలంగా మలచుకోగలరు.



సోక్రటీస్

సత్యం తెలియాలంటే హేతువు ఎంత ముఖ్యమో విశ్వాసం కూడా అంతే ముఖ్యం.



వివేకానంద

## ప్రజావాక్కు



### సంక్షేమం,అభివృద్ధిపై దృష్టిపెట్టండి

సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు.ఓటర్లు విజ్ఞతతో ఆలోచించినిర్ణయాలు తీసుకున్నారు. కూటమికి పట్టంకట్టారు.కూటమి నాయకుడు చంద్రబాబు నాయుడు ఇక ప్రజాసంక్షేమంపై రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలి. నాయకులపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేయాలి. ప్రజలకు కావలసినవి ముఖ్యంగా ఉపాధి, తాగునీరు, ఆహారం, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు.ప్రజాప్రతినిధులు,ప్రభుత్వాలు ముందుగా పరిస్థితులను అవగాహన చేసుకొని ప్రజల మౌలిక అవసరాలు తీర్చేందుకు నడుంకట్టాలి. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ప్రజలు మౌలిక సౌకర్యాలు గురించి అడుగుతూనే ఉన్నారు. నిరుద్యోగ సమస్యతోపాటు ప్రధానమైన ప్రజావసరాలపై దృష్టి కేంద్రీకరించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### కల్తీ మద్యంపై విచారణ జరిపించాలి

తమ ప్రభుత్వహయాంలో నాసిరకంమద్యం సరఫరా చేయడంవలనే ఓటమి పాలయ్యామని వైకాపా నాయకులు ఇప్పుడువాపోతున్నారు. ఎన్నికైన నాటినుండి మొన్నటి ఎన్నికల వరకు రేపనేది లేదన్నట్లు అన్ని రకాల అక్రమాలకు పాల్పడ్డారు. అందులో ఈనాసిరకం మద్యం ఒకటి. నిజానికి సరఫరా అయింది నూటికి నూరుపాళ్లు నాసిరకమే. 2019లో అధికారంలోకి వచ్చినవెంటనే అంచెలంచెలుగా మద్య నిషేధం అమలు చేస్తామని నమ్మబలికి, మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టి, పాలకులు తమ బినామీ డిస్టలరీస్ ద్వారా పూర్తిగా నాసిరకం బ్రాండ్లు తీసుకువచ్చి అమ్మకాలు సాగించారు. అప్పటికే పేరొందిన బ్రాండ్లను స్వలాభాపేక్షతో పలు నిబంధనలు విధించి నిలిపివేశారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళినగర్, విశాఖపట్నం

### స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యావ్యవస్థకు సంబంధించిన అంశాలలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శపాఠశాలలు సిబ్బంది సమస్యలఅంశాన్ని కూడా చేర్చిసమస్యలకు పరిష్కారం చూపిస్తారని రెగ్యులర్ టీచర్స్‌కోరుతున్నారు. సర్వీసు నిబంధనలు లేవనే కారణంతో కారుణ్య నియామకాల విధానం ఆగిపోయింది. జిల్లా యూనిట్‌తో పరిష్కారం దొరుకుతుందని అనేక కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

### విద్యారంగంపై ప్రభావం

వద్దన్నా కాలచక్రంతిరుగుతుంటుంది. ఈభ్రమణంలో పలురంగాలలో పలు మార్పులు సంభవిస్తుంటాయి. అందులో ప్రధానమైనది రాజకీయ రంగం ఒకటి. బళ్లు ఓడలు, ఓడలు బళ్లుగా మారిపోతుంటాయి. అవి రాజకీయం వరకు పరిమితం చేస్తే మంచిదే.కానీప్రధానంగా విద్యారంగంమీద ప్రభావితం కావడం వలనభవిష్యత్తరాలు అనేక సమస్యలు ఎదుర్కోవలసిన దుర్భర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉదాహరణకు ఆయా యూనివర్సిటీలలో చదివిన విద్యార్థులు ఒక నాయకుని పేరుమీద ఉన్నప్పుడుజాయినై,మరోనాయకుని పేరుతోఉన్నప్పుడు విద్యాసంవత్సరం ముగియడం వలన ఆ పేరు మీదుగా సర్టిఫికేట్ వస్తుంది.ఇప్పుడు ఆ విద్యార్థిని ఏ యూనివర్సిటీలో చదివావని అడిగితే రాజకీయ మార్పువలన ఏ యూనివర్సిటీ పేరు చెప్పాలో తెలియక తెల్లముఖం వేయాల్సి వస్తుంది.

-డా. దన్నాన అప్పలనాయుడు, చౌపురుపల్లి

### ప్రజావాణిలో ప్రజల ఇబ్బందులు

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం రోజున ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే వారంలో ఒక్క రోజు మాత్రమే అవకాశం ఉండడంతో రైతులు, ప్రజలు వారికున్న వినతులను అధికారులకు తెలియచేయడానికి అధిక సంఖ్యలో వస్తున్నారు. దీనివల్ల వినతులను సమర్పించడానికి ఒకరోజు సమయం సరిపోవడంలేదు. అన్ని గ్రామాల్లోని ప్రజలందరూ జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటి పరిష్కారం కోసం అధికారులు కొన్ని చోట్ల తహసీల్దార్ ఆఫీసుల్లో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇదే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రంలో ఉన్న అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో త్వరగా అమలు చేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలి.

-కె.శ్రావణ్, కొండాపూర్, జనగామజిల్లా

### సోలార్ ప్లాంట్లను నెలకొల్పాలి

ఇండియా ప్రపంచ వేదికల మీద ఇంటర్నేషనల్ సోలార్ అలియన్స్, ఇంటర్ నేషనల్ బయో ఫ్యూయల్ అలియన్స్ క్రెడిట్ గ్యారెంటీస్కీం, గ్రీన్‌హౌస్ మిషన్ పంచామృత లాంటి స్కీమ్స్ ప్రతిపాదిస్తున్నా వాటి అమలు తీరుమరుస్తోంది. అసలు వాటికి సంబంధించిన రూట్‌మ్యాప్ ఇంతవరకు తయారు కాకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వ్యవసాయం లాభసాటయ్యేదెప్పుడు?

**ఆహారోత్పత్తి పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహారధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటు చేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. రైతులకు ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అందిపుచ్చుకోవడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్క రించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి ఉత్పాదకతను పెంచడానికి దేశవ్యాప్తంగా రైతుల జీవనోపాధిని మెరుగు పరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి.**

దుంగ జయరామ్

ప్రజల ఆహార అవసరాలు తీరడానికి వ్యవసాయం తప్పనిసరి. మనదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ యోగ్యమైన భూమిని కలిగి ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలకపాత్ర పోషిస్తుంది. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జనాభాలో యాభై శాతానికిపైగా జీవనోపాధిని కలిగిస్తుంది. యాభై ఎనిమిది శాతానికిపైగా గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ఆధారం. దేశ జిడిపిలో వ్యవసాయం వాటా సుమారు పద్దెనిమిది శాతం. దేశం శ్రామిక శక్తిలో యాభై ఎనిమిది శాతం ఈ రంగంలోనే ఉన్నారు. ఆహార పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలు వ్యవసాయం నుండే లభిస్తున్నాయి. అధిక జనాభాతో అభివృద్ధి చెందుతున్న మనదేశంలో ప్రజల ఆహార భద్రతను నిర్ధారించడంలోను, పరిశ్రమలు సేవా రంగాల వృద్ధికి వ్యవసాయం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కానీ ఇప్పుడు దేశంలో వ్యవసాయం పర్యావరణ, ఆర్థిక సంస్థాగత, సాంకేతికపరంగా సవాళ్లను ఎదుర్కొంటుంది. ప్రపంచీకరణ వలన రైతు ఆదాయం తగ్గింది. దేశంలోని చాలా ప్రాంతాలలో సాగు విధానాలు ప్రాచీన పద్ధతిలోనే కొనసాగిస్తున్నారు. నాణ్యమైన విత్తనాల కొరత పెద్ద సమస్యగా మారింది. దేశంలోని దాదాపు అరవై ఐదు శాతం వ్యవసాయం రుతుపవనాల వర్షపాతంపై ఆధారపడి ఉంది. వాతావరణ మార్పులు అస్థిర రుతుపవనాలకు కారణమవుతున్నాయి. వర్షపాతంలో హెచ్చుతగ్గులు కరవులు లేదా వరదలకు దారి తీస్తున్నాయి. ఫలితంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి యేటా అస్థిరత్వానికి గురవుతోంది. దేశంలో గణనీయమైన సంఖ్యలో చిన్న,సన్నకారు రైతులున్నారు. తరతరాలుగా కుటుంబ సభ్యుల మధ్య జరిగిన భూ విభజనవలన, జనాభా ఒత్తిడి కారణంగా, చిన్న రైతులు అప్పులు తీర్చుకోవడానికి తమ భూమిలో కొంత భాగాన్ని అమ్ముకోవడం వలన సాగుభూమి చిన్న కమతాలుగా మారిపోతున్నాయి. ఇంకా ఇవి చిన్నాభిన్నంగా ఉండటం వలన నీటి పారుదల సరిగా జరగడం లేదు. యాంత్రీకరణకు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించడానికి ఆటంకం కలుగుతుంది. ఇది పంటల ఉత్పాదకతను తగ్గిస్తుంది. భూమి పరిణామం చాలా తక్కువగా ఉన్నప్పుడు సాగు ఆర్థికంగా ఉండదు.భూ వనరులపై అధిక జనాభా ఒత్తిడి కారణంగా వర్షాధార ప్రాంతాలు, ముఖ్యంగా పొడి భూములు తక్కువ దిగుబడిని ఎదుర్కొంటున్నాయి. వరి, గోధుమలు, పత్తి, నూనెగింజలతోసహా భారతీయ పంటల దిగుబడులు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. హరిత విప్లవం, అస్తవ్యస్త నీటి పారుదల వ్యవసాయ పద్ధతులు భూమి క్షీణతకు దారి తీశాయి. మానవ కార్యకలాపాల వల్ల వర్షాధార ప్రాంతాలు కూడా నేలకోతను క్షీణతను ఎదుర్కొంటుంది. ఒకే పంటను పదేపదే సాగుచేయడంవల్ల నేలపోషకాలను కోల్పోయినిస్సారంగా మారింది. చాలా ప్రాంతాలలో సాగునీరు కోసం



భూగర్భజలాలను అధికంగా వాడడం వల్ల తాజా భూగర్భ జల స్థాయిలు క్షీణించాయి. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరతోపాటుగా లేబర్‌ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. పంట పెట్టుబడికి రైతులు అధికవడ్డీకి రుణాలు వాడుతున్నారు. పంట నష్టపోవడం, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, అధిక ఖర్చులువలన సగానికిపైగా వ్యవసాయ కుటుంబాలు అప్పుల పాలవుతున్నారు. చాలామంది అనధికారిక వనరుల నుండి రుణాలు పొందుతున్నారు. వాణిజ్య పంటలు సాగుచేసే రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. కరవు, పంటనష్టాలు వలన అప్పుల ఊబిలో కూరుకుపోయి ఒక్కోసారి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నాణ్యమైన ఎరువులు ఉపయోగించకపోవడం వలన నిస్సారమైన నేలపంట ఆరోగ్యంపై ప్రతికూలప్రభావం చూపుతుంది. దీనివల్ల దిగుబడి తగ్గివ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. అసమర్థమైన వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు అస్థిరతకు దారితీస్తాయి. సరైన నిల్వరవాణా సౌకర్యాలు లేకపోవడం వలన రైతులు వెంటనే తక్కువ ధరకే ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇది పంట అనంతర నష్టాలను మరింత పెంచుతుంది. నేరుగా మార్కెటింగ్ విధానం లేకపోవడం వలన వచ్చే ఆదాయంలో కొంతభాగం మధ్యవర్తులపాలవుతున్నది. ప్రస్తుతం ఉన్న పంటలవిధానం కొన్నిప్రధాన పంటలవైపు మాత్రమే మొగ్గు చూపే విధంగా ఉన్నాయి. పంటలలో వైవిధ్యం లేకపోవడంవల్ల వ్యవసాయరంగం తెగుళ్లు, వ్యాధులు, మార్కెట్ ఒడి దుడుకుల బారినపడుతుంది. సాగులో ఆధునిక సాంకేతిక తలు అమలుపరచడం లేదు. భారతీయ వ్యవసాయం సవాళ్లను పరిష్కరించడానికి బహుముఖ విధానం అవసరం. వ్యవసాయం పనితీరును మెరుగుపరచడం, ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వం, గ్రామీణాభివృద్ధికి భరోసా ఇవ్వడానికి ఈసవాళ్లను పరిష్కరించడం అత్యవసరం. ఇటు రైతులు అటుప్రభుత్వాలు వ్యవసాయానికి రెండుచక్రాల్లాంటి వారు. నేలక్షీణతను అరికట్టడానికి తగుచర్యలు తీసుకోవాలి. పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంలతోసహా, సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులు అవలంబించాలి. మారుతున్న వాతావరణ విధానాలకు అనుగుణంగా విభిన్న పంటరకాలు, పద్ధతులను అనుసరించాలి.రసాయన ఎరువులస్థానే సేంద్రీయ ఎరువులు వాడాలి. వ్యవసాయ యంత్రాలనువాడాలి. సమర్థవంతమైన నీటిపా రుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తి పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహారధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహే తుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటుచేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. రైతులకు ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అందిపుచ్చుకోవడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి ఉత్పాదకతను పెంచడానికి దేశవ్యాప్తంగా రైతుల జీవనోపాధిని మెరుగు పరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ●

# పథకాల అమలులో పారదర్శకత ఉండాలి

రావుశ్రీ

ఇటీవల ఎన్నికల ప్రచారంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తామని, అర్హులైన వారికి న్యాయం చేస్తామని ప్రకటించారు. ఆ విధంగా కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. అయితే మన రాష్ట్రంలో అనేక గ్రామాల్లో, పట్టణాల్లో ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందిన వారికి కూడా లక్షలసంఖ్యలో ప్రభుత్వ ఉచిత పథకాలు దశాబ్దాలుగా పొందుతున్నారు. ఉచిత పథకాలు, రాయితీలు పొందడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన నియమాలను తుంగలోతొక్కి రాజకీయ నాయకుల సిఫార్సులతో రాష్ట్రంలో అనేక లక్షలమంది ఎన్నో ప్రభుత్వ ఉచిత పథకాలు రాయితీలు పొందటం చూస్తూనే ఉన్నాం.దీంతో వాస్తవంగా పేదరికంతో మగ్గిపోతున్న వారికి బి.పి.యల్‌లో ఉన్న పేదలకు ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నారు. అందరికీ కళ్లకు కనపడుతున్న ధనిక కుటుంబాల వారు, అనేకసొంత భవనాలు, ఇల్లు ఉన్నవారు ప్రతీనెలా వేల రూపాయలు అద్దె అందుకుంటున్న యజమానులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులుగా ఉండుట జరుగుతుంది. ఈ విషయంలో కొత్త ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకుని, నిజంగా అర్హులైన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు రాయితీలు అందించాలి. అప్పుడు మాత్రమే అప్పుల్లో మన రాష్ట్రం కొంత మేరకు ఆదాయాన్ని సమకూర్చుకోగలుగుతుంది. ప్రజాధనాన్ని వృధాకాకుండా చేయగలుగుతారు. అనేక ఎకరాలు సొంత భూమి ఉన్నవారు, అనేక సొంత భవనాలు ఉన్నవారు, నిబంధనల్లో ఉన్న చిన్న చిన్న లొసుగులను ఆసరాగా చేసుకుని వేల రూపాయలు రాయితీలు పొందుతున్నారు. అదే సమయంలో చిన్నచిన్న కారణాలతో ఒక నెల కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని, సామాజిక, రాజకీయ కారణాలతో అనేక మందిని అనర్హులుగా చేస్తూ, వాస్తవ పేదవారికి ప్రభుత్వ పథకాలు రాయితీలు అందకుండా చేయడం పరిపాటి అయిపోయింది. ఇకనైనా ఈ పద్ధతి మారాలి. ఆధార్ అనుసంధానం జరిగినా, అన్ని ఆస్తులు అంతస్తులు, ఆర్థికస్థితి ఇంకా పూర్తిగా బహిర్గతం కావడంలేదు. రేషన్‌కార్డులు, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులుగా ఎన్నిక చేసేక్రమంలో అధికారులు, గ్రామసభలు, పారదర్శకంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. తప్పులు జరిగినప్పుడు శిక్ష విధించాలి. లక్షల రూపాయల చర, స్థిరాస్తి ఉన్నవారు కూడా, పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వామ్యం అవటం సమంజసమా? ఇకనైనా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందిన వారు స్వచ్ఛందంగావారి రాయితీలు వదులుకోవాలి. తగిన సమయం ప్రభుత్వం ఇచ్చి, తరువాత చర్యలకు ఉపక్రమించాలి. అప్పుడు మాత్రమే నిజమైన పేదలకు ప్రభుత్వ పథకాలు అంది, ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి వీలు కలుగుతుంది. రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుంది.అలాగే పన్నులు వసూళ్లలో అవినీతికి తావు లేకుండా చూడాలి. రాయితీల పేరుతో బడా పారిశ్రామిక వేత్తలకు, సంస్థలకు ప్రభుత్వ ఖజానా దోచిపెట్టరాదు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి. రాజకీయ జోక్యం తగ్గించాలి. ఇక బడికి వెళ్లే ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం విద్యాదీవెన, అమ్మఒడి పేరుతో ఆర్థికసహాయం చేస్తాం అని ప్రకటించారు. అయితే ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశాన్ని ఇవ్వాలి.తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెరిగి,ఉపాధ్యాయ నియామకాలు జరుగుతాయి.పేద మధ్యతరగతి వారికి ఉద్యోగఅవకాశాలు లభ్యమవుతాయి.రాజ్యాంగ ఆశయాలు ముఖ్యంగా అందరికీ విద్యలభిస్తుంది. అలాగే సన్నచిన్న కారు రైతులకు అందించే రాయితీలు, డ్వాక్రా, కుటీర పరిశ్రమలు,కౌలు రైతులకు, చిరు వ్యాపారులు, చిరు ఉద్యోగాలకు,అసంఘటిత కార్మికులకు,ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇలా అనేక రంగాల్లో అమలు చేయబోయే కార్యక్రమాల్లో పూర్తిపారదర్శకంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ఎంపిక ప్రక్రియలో కూడా రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూడాలి. రేషన్‌కార్డులు, అనేక సంక్షేమ పథకాల కార్డులు, ఆరోగ్య కార్డులు పునఃపరిశీలన చేయాలి. అనేక పథకాల్లో ఒకే వ్యక్తి ఒకే కుటుంబం లబ్ధి పొందే పరిస్థితిని మార్చాలి. అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలి. ఓటు బ్యాంకు రాజకీయాలు విడనాడాలి. తమ వారికే అన్ని దక్కాలి అని అందలం ఎక్కించే ప్రయత్నాలు జరగరాదు. ఈ విధంగా ఇకనైనా కొత్త ప్రభుత్వం పారదర్శకంగా పథకాలు అమలు చేసి, వాస్తవ పేదవారికి న్యాయం జరిగేలా చూడాలి. ●

# ఉప ముఖ్యమంత్రి అంటే ప్రభుత్వానికి ఆరోప్రాణం!

అన్నవరపు బ్రహ్మయ్య

రాజ్యాంగంలో ఉప ప్రధాని లేదా ఉప ముఖ్యమంత్రులకు సంబంధించిన విధి విధానాలకు సంబంధించిన ప్రస్తావన ప్రత్యేకంగా కనిపించదు. అయితే ముఖ్యమంత్రి పదవి ఆశించిన నేతను సంతృప్తిపర్చడానికి లేదా వివిధ సామాజికవర్గాలను సంతృప్తి పర్చడానికి వీలుగా ఉపప్రధాని లేదా ఉప ముఖ్యమంత్రి పదవిని వినియోగించడం ఒక ఆనవాయితీగా మారింది. ఈనేపథ్యంలో కేంద్రంలో ఉప ప్రధాన మంత్రి పదవిగానీ, రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పదవికానీ చేతికి ఉన్న ఆరోవేలు అని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తుంటారు. కానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ మాత్రం ఉప ముఖ్యమంత్రి అంటే ఆరోవేలు కాదని ప్రభుత్వానికి ఆరో ప్రాణమనే భావన కలిగిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాన్‌కు లభిస్తున్న ప్రోటోకాల్ చూస్తుంటే ఉప ముఖ్యమంత్రులలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ వేరయా అని చెప్పకతప్పదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లేదా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఉప ముఖ్యమంత్రి పదవి అనేక మంది నేతలు నిర్వహించారు. కానీ ఆ పదవికి గౌరవం తీసుకువచ్చిన ఘనత మాత్రం పవన్ కళ్యాన్‌దేనని చెప్పవచ్చు. రాష్ట్ర చరిత్రలో ఇంచుమించు ముఖ్యమంత్రితో సమానంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్‌కు ప్రోటోకాల్ సదుపాయం ఏర్పాటు చేశారు. వైప్లస్ కేటగిరి సెక్యూరిటీ అత్యంత కీలకమైన వ్యక్తులకు మాత్రమే ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఏ ఉప ముఖ్యమంత్రికి ఈ స్థాయి సెక్యూరిటీ ఏర్పాటు చేయలేదు. ఈస్థాయి సెక్యూరిటీ, ప్రోటోకాల్ పొందిన ఘనత రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే పవన్‌కళ్యాన్‌కు దక్కుతుంది. కేంద్రప్రభుత్వంలో మొత్తం ఏడుగురు నేతలు ఉప ప్రధానులుగా పనిచేశారు. తొలి ప్రధాని పండిట్ నెహ్రూ కేబినెట్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ తొలి ఉపప్రధానిగా పనిచేశారు. ఆ తర్వాత కాలంలో మొరార్జి దేశాయ్, చరణ్ సింగ్, బాబూ జగ్జీవన్ రామ్, యశ్వంతరావు చవాన్, దేవిలాల్, ఎల్.కె. అద్వానీలు ఉప ప్రధానాలుగా పనిచేశారు. ఇక మన రాష్ట్రం విషయానికి వస్తే ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయి 1953లో కొత్తగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన రాష్ట్రానికి డాక్టర్ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆశపడ్డారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆనాడు కొత్త రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులను ఎంపిక చేసింది. దాంతో సంజీవరెడ్డికి తొలిగా ఆనాటి కేబినెట్‌లో ఉప ముఖ్యమంత్రి పదవిని కేటాయించడం ద్వారా బుజ్జగించారు. ఇదేవిధంగా బెజవాడ గోపాలరెడ్డి ముఖ్యమంత్రి అయిన సందర్భంలో కూడా నీలం సంజీవరెడ్డిని ఉప ముఖ్యమంత్రిగా నియమించారు. ఆ తర్వాత 1956లో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన సమయంలో 1959లో నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో కొండా వెంకటరంగారెడ్డి తొలిగా ఉపముఖ్యమంత్రి అయ్యారు. 1972లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు జె.వి. నర్సింగరావు, 1982లో భవనం వెంకట్రామి రెడ్డి కేబినెట్‌లో సి.జగన్నాధరావు,1992లో



కోట్ల విజయ భాస్కర రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు కోనేరు రంగారావు, 2011లో కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన సందర్భంలో దామోదర రాజ నరసింహలు ఉప ముఖ్యమంత్రులుగా పనిచేశారు.ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోయిన తర్వాత 2014లో తెలుగు దేశంపార్టీ తరపున ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో కాపుసామాజిక వర్గానికి చెందిన చింతకాయల చిన రాజప్ప,బిసి సామాజిక వర్గానికి చెందిన కె.ఇ. కృష్ణమూర్తిలు ఉప ముఖ్యమంత్రులుగా పనిచేశారు.2019లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తన మంత్రివర్గంలో తొలి దఫాగా కాపువర్గం నుంచి ఆళ్లనానీ, ఎస్‌సి సామాజిక వర్గం నుంచి కె. నారాయణస్వామి, మైనారిటీల నుంచి అంజాద్ భాషా, బిసి సామాజిక వర్గం నుంచి పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎస్సీసామాజిక వర్గం పి.పుష్ప శ్రీవాణిలు ఉప ముఖ్యమంత్రులుగా పనిచేశారు. రెండున్నర సంవత్సరాల తర్వాత అంటే 2022,ఏప్రిల్‌లో జరిగిన మంత్రివర్గమార్పులలో మైనారిటీల నుంచి అంజాద్ భాషా, కాపు సామాజిక వర్గం నుంచి కొట్టు సత్యనారాయణ, బిసి సామాజిక వర్గం నుంచి బుడి ముత్యాల నాయుడు, ఎస్సీ సామాజికవర్గం నుంచి నారాయణస్వామి, గిరిజన సామాజిక వర్గం నుంచి రాజన్న దొరలు ఉపముఖ్యమంత్రులుగా నియమితులయ్యారు. ఒక విధంగా చెప్పాలంటే వీరందరూ ఆయాసామాజిక వర్గాలను సంతృప్తి పర్చడం కోసం ఆయా సామాజిక వర్గాల నుంచి ఉపముఖ్యమంత్రులను నియమించారని చెప్పక తప్పదు. వాస్తవానికి పైన తెలిపిన వివరాలను బట్టి కాపు సామాజిక వర్గం నుంచి పవన్ కళ్యాన్ కంటే ముందే ఉప ముఖ్యమంత్రి అయిన నాయకులు ఉన్నారు. కానీ కేవలం పవన్ కళ్యాన్‌ను మాత్రమే పదవికి తగినట్టుగా ఎంపిక చేశారని చెప్పవచ్చు.సహజంగా సభకు స్పీకర్ హాజరుకాని పక్షంలో డిప్యూటీ స్పీకర్ సభను నిర్వహిస్తారు. కానీ ఆచరణలో ముఖ్యమంత్రి సెలవులో ఉంటే ఉపముఖ్యమంత్రులు ఇన్‌ఛార్జ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలునిర్వహించిన ఉదాహరణలు లేవు. కాకపోతే ఇతర మంత్రులు మాదిరిగానే ఉప ముఖ్యమంత్రికూడా ఏదో ఒకశాఖకు బాధ్యులుగా ఉంటారు.అయితే ప్రస్తుం ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాన్ పంచాయతీరాజ్, అటవీ పర్యావరణం, గ్రామీణాభివృద్ధి, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను నిర్వహిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో ఇన్ని శాఖలు నిర్వహించడం కూడా విశేషమని చెప్పాలి.అయితే ఇక్కడ తెలంగాణ రాష్ట్రానికి చెందిన విషయం ప్రస్తావించాలి. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీవిజయం సాధించిన సందర్భంగా ముఖ్యమంత్రి పదవి ఆరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటుగా భట్టి విక్రమార్క కూడా పోటీ పడ్డారు. పాత సంప్రదాయం ప్రకారం కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం భట్టి విక్రమార్కకు ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చి సంతృప్తి పర్చింది. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేషజానికి వెళ్లకుండాఉప ముఖ్యమంత్రికి పరిపాలనలో సముచితస్థానం కల్పించారు. సహజంగా సమాచారశాఖ వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి విడుదల చేసే వాల్‌పోస్టర్లలో ఆయా శాఖల మంత్రుల ఫొటోలను కింద భాగంలోవేసి ముఖ్యమంత్రి ఫొటో పెద్దగాపై భాగంలో ముద్రిస్తారు. కానీ తెలంగాణలోప్రస్తుతం ప్రతిప్రభుత్వ వాల్‌పోస్టర్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటోతో పాటుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫొటోకూడా ముద్రిస్తున్నారు. చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డిలను గురుశిష్యులుగా చెబుతారు. గురుశిష్యులిరువురు ఉపముఖ్యమంత్రిపదవి ఆరో వేలువంటిది కాదనే రీతిలోనూతన సంప్రదాయానికి నాంది పలకడం అభినందించదగిన విషయం. ●



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

5 | 27 జూన్ 2024 | గురువారం


# సాయి హెల్త్ కేర్ లో ఆరోగ్యశ్రీ ప్రారంభించిన ఎమ్మెల్యే నెహ్రూ

## గైనకాలజీ, చంటి పిల్లల విభాగం, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, చెవి ముక్కు గొంతు విభాగాలకు ఆరోగ్యశ్రీ సేవలు



**జగ్గంపేట/గండేపల్లి జూన్ 26 (ప్రభాతవార్త):** సాయి హెల్త్ కేర్ నందు పలు వైద్య విభాగాలకు వర్తించేలా ఆరోగ్యశ్రీ పథకంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట ప్రాంతంలో సాయి హాస్పిటల్ బ్రాంచి ప్రారంభించి పలు వైద్య సేవలు అందిస్తున్న సాయి హాస్పిటల్ అధినేత విజయ్ కుమార్ కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యేగా మొట్టమొదటి ప్రారంభోత్సవం పేదలకు ఉచితంగా వైద్యం అందించే ఆరోగ్యశ్రీని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీలో గైనకాలజీ, చిన్నపిల్లల విభాగం, జనరల్ సర్జరీ, ఇఎన్టి వంటి ముఖ్యమైన విభాగాలకు ఆరోగ్యశ్రీ వర్తించడం ఈ ప్రాంత ప్రజలకు శుభపరిణామని అదేవిధంగా నేను ఎన్నికల హామీ గా ఇచ్చిన కార్పొరేట్ హాస్పిటల్ నిర్మాణానికి విజయ్ కుమార్ కూడా సహాయ సహకారాలు అందిస్తానని తెలపడం సంతోషమని అన్నారు. హాస్పిటల్ ఎండి విజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టుదల కార్యదీక్షతా గల వ్యక్తి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అని మేము చదువుకునేటప్పటి నుంచి ఆయన చేస్తున్న ప్రజా సేవ కార్యక్రమాలు చూస్తూనే పెరిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, కొత్త బైరవ కృష్ణ, కొత్త కొండబాబు, ముండ్రుఎర్రబాబు, వేములకొండ జోగారావు, తులా రాము, కందుల బాబ్జి, కంటే సురేంద్ర, య ర్రంశెట్టి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వరి విత్తనాలను ఎంపిక చేసుకోవాలి..

## స్వర్ణ రకం విత్తనాలపై రైతులకు అవగాహన..



**అంబాజీపేట, జూన్ 26, ప్రభాతవార్త..**

వరి నారుమడులు వేసే సమయంలోనే నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని నూజివీడు సీడ్స్ కంపెనీ రీజనల్ మేనేజర్ కిరణ్, టెర్టోరియల్ మేనేజర్ వీరభద్రంలు అన్నారు. అంబాజీపేట ఏవీఆర్ ఫంక్షన్ హాల్లో వరి సాగు చేపట్టే రైతులకు స్వర్ణ రకం విత్తనాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపద 9558, కనక్ ప్లస్ (సంపద గోల్డ్) 9381, పూర్ణిమ 210 రకాలతో వరి సాగు చేపట్టడం వల్ల వాతావరణానికి అనుగుణంగా పంట దిగుబడి వస్తుందన్నారు. పురుగులు, తెగుళ్ల బెడద నుండి ఈ మూడు రకాలు తట్టుకుంటాయన్నారు. గత ఏడాది ఈ మూడు పంటలు వేయడం వల్ల తక్కువ ఖర్చుతో, అధిక దిగుబడులు సాధించిన రైతులు ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల డవలప్మెంట్ ఆఫీసర్ మట్టపర్తి వరుణ్ కుమార్, దంగేటి వినయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# తన అభిమానాన్ని చాటుకున్న అభిమాని



**కొత్తపేట జూన్ 26, ప్రభాత వార్త**

ఎమ్మెల్యేగా బండారు సత్యానందరావు ఎన్నిక కావడంతో గౌరవ ప్రధానంగా కొంతమంది అభిమానంతో కొంతమంది సత్యానంద రావుని కలిసి శుభాభివందనములు తెలియజేసారు. అదేవిధంగా కొత్తపేట గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సభ్యులు పచ్చి పులుసు బాపన్న తన అభిమానాన్ని తెలియజేశారు. శాంతి స్వభావం, వివాద రహితుడు అయిన గాంధీయవాదికి గాంధీజీ ప్రతిమతలపాగా , కాయిన్స్ తో కూడిన దండ తయారు చేయించి సత్యానంద రావు కి బహుకరించారు. బంగారు వ్యాపారి అయినా బాపన్న తనకున్న పరిచయాలతో దండ తలపాగ చెన్నైలో తయారు చేయించారు.

# ఎమ్మెల్యే బత్తులను సన్మానించిన క్రెడాయ్



**సీతానగరం జూన్ 26 ప్రభాతవార్త.**

రాజానగరం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన బత్తుల బలరామ కృష్ణను కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) ఘనంగా సన్మానించింది. రాజమహేంద్రవరం మంజీరా హొటల్లో జరిగిన కార్యక్రమంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా బత్తుల బలరామ కృష్ణ, క్రెడాయ్ సన్మానించింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర టూరిజం సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, నిడదవోలు శాసనసభ్యులు కందుల దుర్గేష్, రాజమండ్రి అర్బన్, రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమండ్రి సిటీ జనసేన ఇన్చార్జ్ అత్తి సత్యనారాయణ పాల్గొని బత్తుల బలరామకృష్ణకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ సభ్యులతో పాటు, టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# డిజిపి తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, జూన్ 26(ప్రభాతవార్త):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి గా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ద్వారక తిరుమల రావు ను మంగళగిరి రాష్ట్ర పోలీసు కార్యాలయంలో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడి పోలీసు వ్యవస్థ ప్రజలతో మమేకం కావాలని కోరారు.

# సమాజ హితమే దాతల అభిమతం..

## బాడీ ఫ్రీజర్ బాక్స్ ను జాతికి అంకితం చేసిన ప్రముఖ శిల్పి రాజ్ కుమార్ వుడయార్..




**అంబాజీపేట, జూన్ 26, ప్రభాతవార్త..**

సమాజ హితం కోరి సేవలు అందించేందుకు ముందుకొచ్చిన దాతలు అభినందనీయులని ప్రముఖ శిల్ప కళాకారులు, కళారత్న, ఆచార్య డి.రాజ్ కుమార్ వుడయార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం చిరుతపూడి చిట్టి చెరువుగట్టులో ఇళ్ళ ఏడుకొండలు, ఎల్ఆర్కే మూర్తి, గ్రామస్తుల పర్యవేక్షణలో అమలాపురంనకు చెందిన డాక్టర్ పచ్చిగోళ్ళ సత్యనారాయణమూర్తి, రోహిణి దంపతుల జ్ఞాపకార్ధం వారి కుమారులు పచ్చిగోళ్ళ సత్యనారాయణరావు(సతీష్) పచ్చిగోళ్ళ రాధాకృష్ణ (కృష్ణ)ల సహకారంతో ఆఖరి నిద్ర (ఉచితం) అనే పేరుతో అందించిన లక్ష రూపాయల విలువైన బాడీ ఫ్రీజర్ బాక్స్, రూ.1.20 లక్షల విలువైన 30 సిమ్మెంట్ బెంచీలు, వెరసి రూ.2లక్షల 20 వేలను సమాజ హితానికి వితరణ చేసారు. వీటిని ఆచార్య రాజ్ కుమార్ వుడయార్ బుధవారం జాతికి అంకితం చేశారు. అనంతరం వుడయార్ మాట్లాడుతూ ప్రతీ మనిషి జీవితంలోనూ ఆఖరి నిద్ర సహజమని, మరణించిన వ్యక్తి బందువులు అంతిమ యాత్రలో పాల్గొనడానికి ఆలస్యమయ్యే పరిస్థితుల్లో బాడీ ఫ్రీజర్ బాక్స్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఈ పరికరానికి ప్రైవేట్ నిర్వాహకులు రోజుకు వేలాది రూపాయలు అద్దె రూపేరా తీసుకుంటున్నారని, అయితే ఆ పరిస్థితిని గమనించి గత 10 ఏళ్ల నుండి ఇళ్ళ ఏడుకొండలు, ఎల్.ఆర్.కె మూర్తి ల నిర్వాహణలో మూడు బాడీ ఫ్రీజర్ బాక్సులను ఉచితంగా ఇస్తూ సమాజ హితానికి తమవంతుగా పాటు పడుతున్నారని అభినందించారు. దాతలు సమకూర్చిన మరో బాడీ ఫ్రీజర్ బాక్సు చేరడంతో నాలుగు ఫ్రీజర్ బాక్సులు మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు (అవసరమైన సమయంలో) ఉపయోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే సిమెంట్ బెంచీలను జన సమర్ధం, రోడ్లకిరువైపుల, ప్రయాణీకులు నిరీక్షించే ప్రదేశాలాల్లో ఏర్పాటు చేయడంతో అన్ని వర్గాల ప్రజలు అభినందిస్తున్నారని, ఇందుకు సహకరిస్తున్న దాతలను కూడా ప్రజలు అనునిత్యం స్మరించుకుంటున్నారన్నారు. అదే విధంగా అతి ముఖ్యమైన అంతిమయాత్ర అనంతరం దహన సంస్కారాలు నిర్వహించేందుకు చిరతపూడి చిట్టి చెరువు గట్టులో ఇళ్ళ మీరా సాహెబ్, కామేశ్వరి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఇళ్ళ ఏడుకొండలు తన సొంత నిధులతో స్మశాన వాటికను ఆధుణీకరించి, వసతి సౌకర్యాలతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారన్నారు. ఇళ్ళ ఏడుకొండలు, ఎల్ ఆర్ కే మూర్తిల సేవలను ఆదర్శంగా తీసుకొని పలు గ్రామాల ప్రజలు సమాజ హితం కోసం పనిచేయాలన్నారు. అనంతరం దాతలు పచ్చిగోళ్ళ సత్యనారాయణరావు(సతీష్), రాధాకృష్ణ (కృష్ణ)లను దుశ్శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిరతపూడి సర్పంచ్ కోట బేబీరాణి, ఉప సర్పంచి చింతపల్లి షన్ముఖ వెంకటలక్ష్మి, నాయకులు రెడ్డి రామకృష్ణ, నేదునూరి వీర్రాజు, మాజీ సర్పంచ్ పిల్లా ఏసుబాబు, ఎంపిటిసి మాజీ సభ్యురాలు రంపం సత్యవతీ వీరబద్రరావు, మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అద్యక్షులు కోరుకొండ జాన్, టిడిపి, జనసేన, వైసిపి గ్రామశాఖల అద్యక్షులు దాసరి వీరబాబు, సూరిశేట్టి నాగరాజు, గుత్తుల వెంకటేశ్వరరావు, డాక్టర్ రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా ప్రవేశం ద్వారా ప్రతీ విద్యార్థీ పాఠశాలకు డీవైఈఓ నారాయణ



**సీతానగరం జూన్ 26 ప్రభాతవార్త.**

ప్రతీ విద్యార్థీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కోవాలనే లక్ష్యంతో విద్యా ప్రవేశం పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని డీవైఈఓ నారాయణ అన్నారు. మండలంలో వంగలపూడి కల్లూరి పరమహంస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు, త్రాగు నీరు, మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. మరుగు దొడ్లు అందుబాటులోకి తీసుకురావడానికి ఇతర పాఠశాల నిధుల నుంచీ తక్షణమే నిధులు కేటాయించి మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకురావాలని మండల విద్యాశాఖ అధికారిని ఆదేశించడం జరిగిందని అన్నారు. జూలై 20వ తేదీ వరకు పాఠశాలల్లో చేర్చుకుంటామని విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు యూనిఫాం, బూట్లు, పుస్తకాలు ఆయా పాఠశాలకు చెరవెస్తున్నామని ఎక్కడా ఏ విధమైన ఇబ్బందీ లేకుండా విద్యార్థులు మంచి విద్యను అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటూన్నామని కావున ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులను చేర్చాలని నారాయణ అన్నారు. నాడు నేడు పథకంలో పూర్తిగా నాణ్యత కలిగిన సామాగ్రి కొనుగోలు చేస్తున్నామని చిన్నారుల తల్లి దండ్రులు, విద్యా కమిటీ సభ్యులు కూడా పనులు పర్యవేక్షణ ఉంటుంది కావున నాణ్యత లేకుండా పనులు జరగవని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్ మమత సిబ్బంది పాల్గొన్నారు.

# రథం పేరుతో వేల కోట్లు స్వాహా చేసిన మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు

## ఆలయ ఈవో పై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు-కార్మిక శాఖా మంత్రి సుభాష్



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూన్ 26 (ప్రభాతవార్త):**

ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వరస్వామి ఆలయం లో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజాదర్బార్ నిర్వహించారు. దేవస్థానం ఆలయ ఈవో తారకేశ్వరరావు, ఇద్దరు సిబ్బందిపై భక్తులు పలు అవినీతి ఆరోపణలు చేశారు. ఆలయానికి పిలిచే టెండర్లు, ఆలయ ప్రాంగణం లో దుకాణాలు యాజమానుల నుంచి భారీ మొత్తం సొమ్ములు వసూలు చేసి స్వాహా చేశారని పలువురు మంత్రికి పిర్యాదు చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలోనే ఆలయంలో అవినీతికి అంకురార్పణ చేసారని రథం తయారీలో భారీ అవినీతి జరిగిందని దాతలు సొమ్ముతో రథాన్ని తయారు చేసి మాజీ మంత్రి వేణు పేరు శిలాఫలకం పై ఎలా వేశారు అంటూ ఇవో ను మంత్రి సుభాష్ నిలదీశారు. రథం నేనే నిర్మిస్తానని చెప్పి వేలకోట్లు మాజీ మంత్రి వేణు దండుకున్నారని మంత్రి సుభాష్ ఆరోపించారు. మాజీ మంత్రి వేణు ఇంట్లో జరిగే ప్రతి కార్యక్రమానికి దేవస్థానం వంటశాల నుంచే ఆహారపదార్థాలు సరఫరా చేయడంపై ఇవో ను మంత్రి సుభాష్ నిలదీశారు. భీమేశ్వరస్వామి ఆలయాన్ని అవినీతిమయం గా అధికారులు మార్చేసారని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ అవినీతి పై విజిలెన్స్ కు పిర్యాదు చేసి విచారణ జరుగుతుందని మంత్రి సుభాష్ అన్నారు. అవినీతి పరులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని విచారణ జరిపి ప్రభుత్వ పరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవినీతి నిర్మూలన ద్రాక్షారామ నుంచే శ్రీకారం చుట్టామని మంత్రి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజవర్గం లో అవినీతి జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. తొలుత మంత్రి సుభాష్ భీమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి వారి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయప్రాంగణంలో సప్త గోదావరిని మంత్రి సుభాష్ పరిశీలించారు.



# సేవా తత్పరుడు... పవన్

**కొత్తపేట జూన్26, ప్రభాతవార్త**

కొత్తపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కొత్తపేట మండలం ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎం ఎల్ ఏ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు మాటాడుతూ సహాయం చేసే మనస్తత్వం సేవా గుణం కలిగిన ఎండురి పవన్ కొత్తపేట మండల ఆర్యవైశ్య అధ్యక్షులుగా ఎన్నిక కావడం సంఘానికి గౌరవప్రదమని ఎండూరి పవన్ అందరికీ సుపరిచితుడని అందరితోనూ కలిసిమెలిసిఉంటాడని అన్నారు. ఇంత మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారంటే పవన్ మీద ఉన్న వ్యక్తిగత అభిమానంతోనే వచ్చారని అన్నారు. కరోనా కష్ట సమయంలో అతను చేసిన సహాయం మరువలేనిదని ప్రాణాలకు తెగించి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సహాయ సహకారాలు అందించారని ఆయన గుర్తు చేశారు. అతను చేస్తున్న పరోపకార సేవ సహాయ సహకారాలు గుర్తించి తనకి ఎప్పుడూ అందుబాటులోనే ఉండే వాడినని పరోక్షంగా అతనికి సహాయ సహకారాలు అందించానని తెలియజేశారు. ఈ మాటాలు తనకెంతో ఇష్టమైన తన మెచ్చిన నాయకుడు తన గురించి చెబుతుంటే పవన్ కుమార్ ఆనందానికి అవధులు లేవు. ఒక సమయంలో కంటిలో ఆనంద భాష్పాలు కూడా కనిపించాయి. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలై జీవితాన్ని పాడు చేసుకోవద్దు..

## సిఐ ప్రశాంత్ కుమార్..



**అంబాజీపేట, జూన్ 26, ప్రభాతవార్త..**

సరదాగా మొదలై బానిసగా మార్చే గుణం మత్తు పదార్థాలకు ఎంతో ఉందని, మత్తు పదార్థాల అలవాటుతో ఉజ్వల భవిష్యత్ ను అంధకారం చేసుకోవద్దని పి.గన్నవరం సీఐ డి.ప్రశాంత్ కుమార్ సూచించారు. అంబాజపేటలో ఎస్సై కె.చిరంజీవి ఆద్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎస్ఎన్ఎం కళాశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మాదక ద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువతా మేలుకో... భవిష్యత్తును మలుచుకో... డ్రగ్స్ ను వదులుకో... నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె. విమల కుమారి, ఎంపీడీవో జి. సరోవర్, పీహెచ్సీ వైద్యులు కె.ఎన్.శ్రీనివాస్, సీహెచ్ ఓ బి.అప్పారావు, ఎస్ఎన్ఎం కళాశాల కరస్పాండెంట్ ఎం.సాయిప్రసాద్, ప్రిన్సిపల్ ఎస్.రాధామణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టెలివిజన్ ప్రీమియర్గా భైరవకోన

**రాజమహేంద్రవరం జూన్ 26, ప్రభాతవార్త**

ఆసక్తికరమైన కథాంశంతో మిస్టరీ, అడ్వెంచరస్ హారర్ మూవీగా రూపొందిన ఊరు పేరు భైరవకోన జూన్ 30, ఆదివారం సాయంత్రం 5 గంటల 30 గంటలకు జీ తెలుగులో ప్రదర్శన కానుందని తెలిపారు. ఊరు పేరు భైరవకోన సినిమా కథ బసవ పాత్ర చుట్టూ తిరుగుతుంది ప్రధాన నటీనటుల అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు భైరవకోన సిద్ధమైందని విఐ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య దాపర్ ప్రధాన పాత్రలు పోషించగా, వైవా హర్ష, వెన్నెల కిషోర్, పి. రవికుకర్ ఇతర కీలకపాత్రలు పోషించారన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కమిటీ

**- రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి రామ్ ప్రసాద్‌రెడ్డి - నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాలబాట పట్టిస్తాం.. కుప్పంలో మంత్రిచే కొత్త బస్సులు ప్రారంభం !**


కుప్పంలో కొత్త బస్సులు ప్రారంభిస్తున్న రవాణాశాఖ మంత్రి రామ్‌కుమార్‌రెడ్డి

**కుప్పం, జూన్ 26 ప్రభాతవార్త** ఎన్నికలకు ముందు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ఓ కమిటీని ఏర్పాటుచేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కుప్పం ఆర్టీసీ డిపోలో ఐదు నూతన బస్సులను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత బస్సు ప్రయాణం అమలులో ఉన్న చిన్నచిన్న సమస్యలను ఉంటే వాటిని పరిష్కరించిన అనంతరం మహిళలను ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏ సంస్థలో అయినా కార్మికులు సుఖంగా ఉంటేనే ఆ సంస్థ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఉద్యోగులు, కార్మికులు తెదేపాకు అత్యధికంగా ఓట్లు వేసి ఆదరించారన్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేశారన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లో తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్మికులు, ప్రజల భద్రతే ఆర్టీసీ ముఖ్యఉద్దేశమన్నారు. కార్మికులు, ప్రయాణీకులు ఆర్టీసీకి రెండు కళ్లు అన్నారు. మంచి కండీషన్ కలిగిన బస్సులను రోడ్లపై తీసుకురావడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కుప్పం ఆర్టీసీ బస్టాండును దేశంలోనే అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో కూడిన బస్‌స్టేషన్‌గా మార్చేందుకు సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. కుప్పం బస్‌స్టేషన్‌లో గతంలో రద్దు చేసిన ముప్పై సర్వీసులను పునరుద్ధరించినట్లు మంత్రి తెలిపారు. మున్ముందు కుప్పం నుంచి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాలకు అంతరాష్ట్ర సర్వీసులు నడుపుతామన్నారు. కార్యక్రమంలో ఇడిలు రవివర్మ, చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, చీఫ్ సివిల్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్ఎం జితేంద్రనాథ్‌రెడ్డి, డిఎం పెంచలయ్య, కుప్పం టిడిపి పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# అక్షరంతో విజ్ఞానం: గురు బలంతో అద్భుతం

**శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసం ఇఒ నాగేశ్వరరావు**


:శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న ఇఒ చిన్నారుల చేత అక్షరాలు దిద్దిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త** 'అక్షరంతో విజ్ఞానం సాధించవచ్చునని,దానికి గురుబలం ఎంతో అవసరమని' శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి ఎస్ వి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆలయంలోని గురుదక్షిణా మూర్తి ఆలయం ఎదురుగా 'సామూహిక అక్షరా భ్యాస కార్యక్రమాలను' నిర్వహించారు.ఈ సందర్భంగా ఇఒ నాగేశ్వరరావు మాట్లాడుతూ చదువుల గురువు గురుదక్షిణామూర్తి అన్నారు. శ్రీకాళ హస్తీశ్వ రాలయంలోని కంచుగడప లో అడుగు పెడుతూనే దర్శనమిచ్చే దైవం గురుదక్షిణామూర్తి అన్నారు. అంతేకాకుండా పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళ హస్తీశ్వరాయం క్షేత్ర పాలకుడు కూడా గురుదక్షిణా మూర్తే అన్నారు. అంతటి మహాదివ్యక్షేత్రంలో దేవాదాయశాఖ సుమారు దశాబ్ద కాలంగా 'సామూహిక అక్షరాభ్యాసం' నిర్వహించటం గొప్ప విషయం అన్నారు.

**విద్యకు ప్రభుత్వం పెద్ద పీట:** రాష్ట్ర ప్రభుత్వం విద్య విలువ తెలిసిన పాలకులు ప్రతి నిరుపేద బిడ్డ విజ్ఞాన వంతుడు కావాలనే ఆకాంక్షతో వేల కోట్లు విద్యకు వెచ్చిస్తున్నారని వివరించారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వ హయాంలో నిరుపేదల పిల్లలకు విద్యను అందించుటకు గురుబలం కూడా తోడు కావాలనే మహోన్నత లక్ష్యంతో 'శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసం' ఏర్పాటు చేసామన్నారు.

**భారీ ఎత్తున ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసానికి బుధవారం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భారీ ఏర్పాట్లు చేసారు. పట్టణంలోని పాఠశాలల నుంచి కొత్తగా అక్షరాలు దిద్దే విద్యార్థులను రప్పించారు.డెప్యూటీ ఇఒలు ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఏకాంబరం పర్యవేక్షణలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ ఇఒ నాగేశ్వరరావు, డెప్యూటీ ఇఒ కృష్ణారెడ్డి, ఏకాంబరం ఎసి మల్లికార్జున్ ప్రసాద్‌లు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు.

**సంప్రదాయబద్ధంగా పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలకు దేవాదాయశాక ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది. ఇక్కడ పట్టణంనుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లోని విద్యార్థులను తీసుకురావటం ఆనవాయితి. ఈ సందర్భంగా ఆలయంలో చక్కటి ఏర్పాట్లు చేసారు.గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద పండగ వాతావరణం కల్పించారు. చదువులరేడు సన్నిధిని పూల తోరణాలతో ముస్తాబు చేసారు. కాగా అరటి చెట్లతోనూ,మామిడి తోరణాలతో ముస్తాబు చేసారు. దేదీప్యమానంగా విద్యుత్ అలంకరణలు నిర్వహించారు. ఇక్కడ ఆలయ ప్రధానార్చకులు ఎస్ఎంకె స్వామీనాధన్,ఎస్ఎంకె పరశురాం గురుకుల్(అచ్చితా గురుకుల్)లు పూజలు నిర్వహించగా ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,కరుణాకర్ గురుకుల్ పూజలను పర్యవేక్షించారు.

## జగన్ బెదిరింపు రాజకీయాలకు కాలం చెల్లింది జనం పాతాళానికి తొక్కేసారు

**మంత్రి గొట్టిపాటి హెచ్చరిక**

**అద్దంకి , జూన్ 26 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో అర్హత లేకున్నా అసెంబ్లీలో జగన్‌కు గౌరవం అభించిందని అయిన తన రాజకీయ ధోరణి మార్చుకోకుండా, ప్రతిపక్ష హోదా కల్పించలంటూ స్పీకర్‌కు జగన్ వ్రాసిన లేఖపై విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా స్పందించారు. సభాపతిని లక్ష్యంగా చేసుకుని, వక్రభాష్యంతో జగన్ లేఖ వ్రాశారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. జగన్ నీ బెదిరింపు రాజకీయాలకు కాలం చెల్లింది, జగన్ నిన్ను పాతాళానికి తొక్కేసిన బుద్ధి మార్చుకోలేదని మంత్రి గొట్టిపాటి అన్నారు. నీ రాజకీయాలు మార్చుకోకుంటే క్రికెట్ టీం .. వాలీబాల్ టీం అవుతుందని జగన్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ హెచ్చరించారు. ఆయనకు వున్న ఎమ్మెల్యేలను గుర్తుచేస్తూ ఈ సందర్భంగా మంత్రి జగన్ హెచ్చరించారు. చంద్రబాబు పెద్ద మనస్సుతో ఆయనకు గౌరవం ఇవ్వాలని అదేశించారని అర్హత లేకున్నా గౌరవం లభించింది.

# వలంటీర్ల ఉద్యోగాలు ఉంటాయా..ఊడుతాయా?

**- బలవంతపు రాజీనామాలు - బతుకులు ప్రశ్నార్థకం**

**తొట్టంబేడు, జూన్ 26 ప్రభాతవార్త** గత ప్రభుత్వ హయాంలోఏర్పాటు చేసిన వాలంటీర్ల వ్యవస్థను రూపొందించిన విషయం విదితమే. పురపాలక సంఘ పరిధిలో ప్రతి వార్డులో 50ఇండ్లకు ఒక వాలంటీరును ఏర్పాటు చేసిన ప్రభుత్వం అందించే పథకాలును ఇంటింటికి చేర్పించే వారు. అయితే ఎన్నికల సమయంలో వాలంటీర్లను గత అధికార పార్టీ నాయకులు ఎన్నికల్లో ప్రచారానికి వాడుకునేందుకు వారిని బలవంతంగా రాజీనామాలు చేయించారు. అయితే ఎన్నికల ప్రచారాల్లో వాలంటీర్లు కనిపిస్తే తొలగిస్తామని ఎన్నికల కమిషన్ చెప్పడంతో వారు ప్రచారానికి కూడా దూరమయ్యారు. వచ్చేది మన ప్రభుత్వమే అని చెప్పి వారి చేత బలవంతపు రాజీనామాలు చేయించేసేశారు. ప్రస్తుతం రాజీనామాలు చేసిన పరిస్థితి ఏంటో వారికే అర్థం కావడం లేదు. నెలకు కేవలం రూ.5వేల వేతనంతో పనిచేసేవారు వీధినపడ్డట్టయింది. పురపాలక సంఘ పరిధిలో మొత్తం383మంది వాలంటీర్లు రాజీనామాచేయడగా కేవలం 30మంది మాత్రమే విధుల్లో కొనసాగుతున్నారు. ఇక శ్రీకాళహస్తిరూరల్ పరిధిలో మొత్తం 294మంది వాలంటీర్లు ఉండగా62మంది రాజీనామాలు చేశారు. మిగిలిన వారు వారివారి పోస్టుల్లో కొనసాగుతున్నారు. ఇక తొట్టంబేడు మండలంలో మొత్తం 236మంది వాలంటీర్లు ఉండగా 76మంది రాజీనామాలు చేశారు. ఎన్నికల ప్రచారంలోనే వాలంటీర్లు ఎవ్వరు రాజీనామాలు చేయాల్సిన అవసరం లేదని తెలుగుదేశంపార్టీ శ్రేణులు చెబుతున్నా వైకాపా నాయకులు వాలంటీర్ల వద్ద బలవంతపు రాజీనామాలు చేయించారు. ప్రస్తుతం రాజీనామా చేసిన వాలంటీర్లు శ్రీకాళహస్తి ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్‌లకు తమ ఉద్యోగాలు కేటాయించాలంటూ వినతిపత్రం ఇచ్చి వేడుకుంటున్నారు. కాగా కలెక్టర్‌కు కూడా వినతిపత్రం ఇవ్వనున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంఎల్ఏ అనుమతి తీసుకుని ఆయన నిర్ణయంతో వాలంటీర్లను నియామకం జరుగుతందని భావిస్తున్నారు. అయితే గతంలో ఉన్న వారినే తీసుకుంటారా? లేక తిరిగి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతిపాదించిన వారిని తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# రోడ్ల దుస్థితికి కారణం గత ప్రభుత్వం

**- కేటాయించిన బడ్జెట్లో 46శాతం నిధులే ఖర్చుచేశారు**

**- రాష్ట్రరోడ్లు భవనాలు,పెట్టుబడులు,మౌలిక సదుపాయాల మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి**


రోడ్లు భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపడుతున్న బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,జూన్ 26,ప్రభాత వార్త :** రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు,మౌలిక సదు పాయాల శాఖమంత్రిగా బిసి జనార్ధన్‌రెడ్డి భాధ్యతలు స్వీక రించారు.ఈ మేరకు బుధ వారం రాష్ట్ర సచివాలయంలో వేద పండితుల వేద ఆశీర్వచనాల మధ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లా డుతూ... 2014-19లో ఆర్ అండ్ బి శాఖకు బడ్జెట్లో రూ. 14వేల 970 కోట్లు కేటాయించగా రూ.12వేల 64కోట్లు ఖర్చు చేయడం జరిగిందని అనగా 80శాతం ఖర్చు చేసినట్లు చెప్పారు. కాగా గత ప్రభుత్వం 2019-24లో ఆర్ అండ్ బి కి రూ. 19వేల 428కోట్లు బడ్జెట్‌లో కేటాయించి కేవలం రూ.9వేల 15కోట్లు అనగా 46శాతం మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు.గత ప్రభుత్వంలో జరిగిన రూ.3వేల 261 కోట్లకు బిల్లులు చెల్లించ లేదని లేదని దానివల్ల పనులు చేసినా కాంట్రాక్టర్లు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇప్పుడు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాని పరిస్థితి నెలకొందని మంత్రి జనార్ధనరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్య దర్శి డా.యువరాజ్, ఆర్ అండ్ బి ఇఎన్సీలు కె.నయీముల్లా, వేణుగోపాల్‌రెడ్డి, సిఈలు శ్రీని వాసులు రెడ్డి, రామ చంద్ర, వెంకటేశ్వరం ావు, సుకన ్య, బుచ్చిరాజు, అవార్డులు పాల్గొన్నారు.



## 28న రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా పల్లా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకారం

**- టిడిపి కేంద్ర కార్యాలయంలో భారీగా ఏర్పాట్లు**

**అమరావతి, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా పల్లా శ్రీనివాసరావు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆరోజు మధ్యాహ్నం 1.45 గంటలకు టిడిపి కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టనున్నారు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ నేతలు విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టులపై అక్రమకేసులు ఎత్తివేయాలి : ఏపియుడబ్ల్యుజె

**విజయవాడ, జూన్ 26, ప్రభాతవార్త :** గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేయాలని ఆం ధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రభ ుత్వాన్ని కోరింది. ఏపియుడబ్ల్యుజే రాష్ట్రకార్యవర్గ సమావేశంలో విజయాడలోని చాంబర్‌ఆఫ్ కామర్స్ హాలులో యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టలను అణిచివేసేందుకు నిరంకుశంగా తెచ్చిన జిఓ 2430ని రద్దుచేయాలని, జర్నలిస్ట్ లకు ఇళ్ళస్థలాలు ఇవ్వాలని, అక్రిడిటేషన్‌లు మంజూరు చేయాలని తీర్మానించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఇండి యన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ అధ్యక్షులు, తెలంగాణా మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం జర్నలిస్ట్‌ల సమస్యలు పరిష ్కరించకపోగా వారిపైనే కేసులు పెటి ్ట వేధించిందని గుర్తుచేసారు. గతప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాష్ట్రంలోని జర్న లిస్ట్‌లు ఊపిరి పీల్చు కున్నా రని తెలిపారు. కొత్త ప్రభు త్వానికి కొంత సమయం ఇచ్చి అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్య మాలకు సిద్ధం కావాలని జర్నలిస్ట్ లకు పిలుపు నిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా భావప్రకటనాస్వేచ్ఛ, పత్రికాస్వేచ్ఛకు విఘాతం కలిగించే చర ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. పాత్రికేయలకు ఏఆపద వచ్చినా యూనియన్ అండగా ఉండాలన్నారు. రాష్ట్రఅధ్యక్షులు ఐవి. సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్య లను ఇప్పటికే మంత్రుల దృష్టికి తీసుకువెళ్ళామని త్వరలో సియంను కలిసి వినతి పత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు. ముందుగా సీనియర్ నాయకులు, ఉద్యమనేత అంబటి ఆంజనేయులు ప్రధమవర్ధంతి సందర్భంగా అంబటి చిత్రపటానికి నివాళులర్పించారు. ఏపియుడబ ్ల్యజే నాయకులు డాక్టర్ కె.మురళీమోహన్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో చిత్తూరుజిల్లా పూతలపట్టు అసెంబ్లీ సెగ్మెంట్ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికకాగా ఆయనకు యూనియన్ తరుపును ఘనంగా



ఏపియుడబ్ల్యుజే రాష్ట్రషకార్యవర్గసమావేశంలో ప్రసంగిస్తున్న ఐజేయు అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

## పర్యావరణ ఉల్లంఘనలు, అటవీ భూముల ఆక్రమణలపై నివేదిక

**-డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్**

**ఆదేశం: నేడు సోషల్ ఆడిట్‌పై సమీక్ష**

**అమరావతి, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యావరణ ఉల్లంఘనలు, అటవీ భూముల ఆక్రమణలపై నివేదిక ఇవ్వాలని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయి నివేదికతో గురువారం సమావేశానికి హాజరుకావాలని పవన్ ఆదేశించారు. కర్నూలు ఫారెస్ట్‌రేంజ్ పరిదిలో గ్రీన్‌కో సంస్థ పర్యావరణ నిబంధనల ఉల్లంఘన, అటవీ భూముల ఆక్రమణల వీడియో కథనాలు, ఫిర్యాదులు డిప్యూటీ సిఎం పవన్ దృష్టికి రావటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక కాలుష్యంపై పొల్యూషన్ ఆడిట్ నివేదిక ఇవ్వాలని కాలుష్య నియంత్రణ మండలికి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా గురువారం దీనికి సంబంధించి సోషల్ ఆడిట్‌పై సమీక్ష జరగనుంది.

# బిసి భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచండి :మంత్రి సవిత



**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న బీసీ భవనాలు, బీసీ సంక్షేమ హాస్టళ్ల భవన నిర్మాన పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు చేపట్టాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని కోరారు. బీసీ సంక్షేమశాక, చేనేత, జౌళిశాఖలపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. 'బీసీ, ఈడబ్ల్యూఎస్ శాఖల పథకాల్ని మరింత సమర్థంగా అమలు చేయడానికి టోల్ ఫ్రీ నంబరు ద్వారా సలహాలు స్వీకరించాలి. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు క్యాలెండర్ రూపొందించాలి. బీసీ కుల వృత్తుల వారికి పంపిణీ చేయాల్సిన పరికరాలు ఇంకా గోదాముల్లో ఉంటే వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలి. చేనేత, హస్తకళలను ప్రోత్సహించేందుకు ఆర్థిక సహకారం, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి' అని మంత్రి సవిత అధికారులను ఆదేశించారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఆధికారిక చిహ్నంపై మార్గదర్శకాలు

రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నంపై వినియోగించే విషయంలో 2018 నవంబరు 14న ఇచ్చిన గెజిట్‌లో పేర్కొన్న నిబంధనలను కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వం జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలు..ఇతర సందర్భాల్లో నిబంధనలను అతిక్రమించినట్లుగా పేర్కొంది. ఇక మీదట అధికారిక చిహ్నాన్ని వినియోగించే విషయంలో నిబంధనల మేరకు వ్యవహరించాలని అన్ని ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, విభాగాల అధిపతులు, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. అధికారిక చిహ్నంలోని మూలకాల వివరాలు..చిహ్నం సైజు..అందులో వినియోగించే రంగుల విషయంలో నిబంధనలు పాటించాలని పేర్కొంది. చిహ్నంలో వాడే రంగుల ఆధారంగా ఎవరు వినియోగించాలి..ఎవరు వినియోగించకూడదు అనే దానిపై స్పష్టత ఇచ్చింది. చిహ్నం ఎత్తు 24 మిల్లీ మీటర్ల కంటే ఎట్టి పరిస్థితుల్లోనూ తక్కువ ఉండకూడదని ప్రభుత్వం పేర్కొంది.ముఖ్యమంత్రి, మంత్రివర్గ సహచరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,ప్రభుత్వ కార్యదర్శులు,అడ్వొకేట్ జనరల్,అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,అన్ని జిల్లాల కలెక్టర్లు,అన్ని జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధిపతులు,సచివాలయ మధ్యస్థాయి అధికారులు అధికార చిహ్నం వినియోగించేందుకు అనుమతి ఉంది.స్వయం ప్రతిపత్తి సంస్థల అధిపతులు,కంపెనీలు, కార్పొరేషన్లు,సొసైటీలు.

ట్రస్టులు,రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేసిన పాలకమండళ్లు, కార్యనిర్వాహక ఆదేశాలతో ఏర్పాటైన పాలకమండళ్లు బి) ప్రైవేటు వ్యక్తులు/సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం వినియోగించు కునేందుకు అనుమతి లేదు.వీటిపై మాత్రమే చిహ్నాన్ని ముద్రించాలి.

# మంత్రి బాలవీరాంజనేయస్వామికి వర్ల రామయ్య అభినందన

**అమరావతి, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన డోలా బాలవీరాంజనేయస్వామిని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మర్యాదపూర్వకంగా ఆయన ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సిఎం చంద్రబాబు దళితులకు పెద్దపీట వేశారని, దళితులకు వెన్నుదన్నుగా నిలిచిన గొప్ప వ్యక్తి చంద్రబాబు అని అందుకే దళిత బిడ్డల పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడే సాంఘిక సంక్షేమశ్శాఖను దళిత ఎమ్మె బాలవీరాంజయనేయస్వామికి ఇవ్వటం గర్వకారణంగా ఉందని వర్ల రామయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు ఇచ్చిన గురుతర బాధ్యతను గౌరవప్రదంగా భావించి దళిత బిడ్డల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలని మంత్రికి సూచించారు. దళితులకు విద్యతోపాటు సమాజంలో గౌరవ ప్రదమైన జీవన మనుగడకు కృషిచేయాలని కోరారు. దళిత మంత్రిగా రాష్ట్ర సంక్షేమంతోపాటు దళితుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా కృషిచేసి సమాజంలోఎనలేని గౌరవాన్ని కైవసం చేసుకోవాలన్నారు.



## అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేస్తా : కలెక్టర్ సృజన


ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సృజనను అభినందిస్తున్న కృష్ణా కలెక్టరర్ బాలాజీ

**విజయవాడ, జూన్ 26, ప్రభాతవార్త :** అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ఎన్‌టిఆర్ జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుతానని కలెక్టర్‌గా బాద్యతలు స్వీకరించిన డాక్టర్ గుమ్మళ్ళ సృజన పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌గా ఆమె బాద్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్న అనంతరం కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎన్‌టిఆర్ జిల్లాలోని పలువురు అధికారులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2015-16లో ఇక్కడ సబ్‌కలెక్టర్‌గా పనిచేసిన తాను మళ్ళీ ఇదే జిల్లాకు కలెక్టర్‌గా రావటం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలోని అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాను ముందుకు తీసుకువెళతానన్నారు. వర్షాకాలం ప్రారంభం కావటంతో మలేరియా, డయేరియా వంటి అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉంటామన్నారు. ఎప్పటికప్పుడు తాగునీటికి పరీక్షలు నిర్వహించి సురక్షిత తాగునీటిని ప్రజలకు అందిస్తామన్నారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండార్కర్, డిఆర్ఓ శ్రీనివాసరావు, ఆర్డీఓ భవానిశంకర్ ఉన్నారు.

# ఉపాధ్యాయ బదలీల్లో రాజకీయ జోక్యం వద్దు

**- టీచర్లపై అనవసర యాప్‌ల భారం తగ్గించండి -పాఠశాల విద్య ఉన్నతాధికారుల సమీక్షలో మంత్రి లోకేష్**

**అమరావతి, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇకపై ఉపాధ్యాయ బదలీలు పారదర్శకంగా జరగాలని రాష్ట్ర, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యలోచేపట్టాల్సిన మార్పులు, ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ బుధవారం సాయంత్రం సమీక్ష చేశారు. దాదాపు 3 గంటలపాటు సుదీర్ఘంగా సమీక్ష జరిపారు. ఉపాధ్యాయుల బదలీల విషయంలో గతంలో మాదిరి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా విధి,విధానాలను రూపొందించాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ విషయంలో ఉపాధ్యాయ సంఘాల సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, అవసరమైన యాప్‌ల భారాన్ని తగ్గించి, పూర్తిస్థాయి బోధనపైనే దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లోని మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పేరెంట్స్ కమిటీలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. రాబోయే సమీక్షలో మూసివేసిన పాఠశాలలకు సంబంధించినపూర్తి వివరాలను సమర్పించాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఎన్ని నిధులు అవసరమవుతాయనే అంశంపై అధికారులను వాకబుచేశారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు పెద్దఎత్తున విద్యార్థులు బదలీ కావటానికి గల కారణాలు అన్వేషించి సమగ్ర నివేదిక ఇవ్వాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. దీంతోపాటు చిల్డ్రన్ లెర్నింగ్ అవుట్ కమ్స్, విద్యా ప్రమాణాల పెంపునకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే అంశంపై సమగ్రంగా చర్చించారు. విద్యా ప్రమాణాల పెంపునకు దేశంలో అత్యుత్తమ విధానాలు ఎక్కడ అమలవుతున్నాయో అధ్యయనం చేసిన నివేదిక అందించాలని అధికారులను కోరారు. ఈసందర్భంగా జర్మనీ, ఆస్ట్రియాతోపాటు పలు అభివృద్ధి చెందిన దేశాలవిద్యా వ్యవస్థలను మంత్రి ప్రస్తావించారు. రాయలసీయ ప్రాంతంలో ఎక్కడ పాఠశాలల కొరత ఉంది? ఎక్కడ నూతన పాఠశాలలు ప్రారంభించాలనే అంశాలపైనా ఈసమావేశంలో అధికారుల నుంచి వివరాలు తీసుకునానరు. ఈ సమీక్షా సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ కోన శశిధర్, స్కూల్‌ఎడ్యుకేషన్ కమిషనర్ సురేష్ కుమార్, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నిధి మీనా తదితరులు పాల్గొన్నారు.


బుధవారం రాత్రి పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి లోకేష్

## గన్నవరం టిడిపి మహిళానేత రమ్యకృష్ణ మృతి బాధాకరం: సిఎం చంద్రబాబు

**అమరావతి, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ మృతికి సిఎం చంద్రబాబునాయుడు సంతాపం తెలిపారు. షిర్డీ నుంచి గన్నవరానికి వస్తున్న రమ్యకృష్ణ రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలుకోల్పోవటం బాధాకరమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ దమనకాండను రమ్యకృష్ణ ధైర్యంగా ఎదుర్కొన్నారని, వైకాపా ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులతో రమ్యకృష్ణ కొన్ని రోజులపాటు అజ్ఞాతంలో ఉన్నారన్న విషయాన్ని ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు గుర్తుచేశారు. రమ్యకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులు సిఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమ్యకృష్ణ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# సాయి హెల్త్ కేర్ లో ఆరోగ్యశ్రీ ప్రారంభించిన ఎమ్మెల్యే నెహ్రూ

## గైనకాలజీ, చంటి పిల్లల విభాగం, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, చెవి ముక్కు గొంతు విభాగాలకు ఆరోగ్యశ్రీ సేవలు



**జగ్గంపేట/గండేపల్లి జూన్ 26 (ప్రభాతవార్త):** సాయి హెల్త్ కేర్ నందు పలు వైద్య విభాగాలకు వర్తించేలా ఆరోగ్యశ్రీ పథకంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట ప్రాంతంలో సాయి హాస్పిటల్ బ్రాంచి ప్రారంభించి పలు వైద్య సేవలు అందిస్తున్న సాయి హాస్పిటల్ అధినేత విజయ్ కుమార్ కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యేగా మొట్టమొదటి ప్రారంభోత్సవం పేదలకు ఉచితంగా వైద్యం అందించే ఆరోగ్యశ్రీని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీలో గైనకాలజీ, చిన్నపిల్లల విభాగం, జనరల్ సర్జరీ, ఇఎన్టి వంటి ముఖ్యమైన విభాగాలకు ఆరోగ్యశ్రీ వర్తించడం ఈ ప్రాంత ప్రజలకు శుభపరిణామని అదేవిధంగా నేను ఎన్నికల హామీ గా ఇచ్చిన కార్పొరేట్ హాస్పిటల్ నిర్మాణానికి విజయ్ కుమార్ కూడా సహాయ సహకారాలు అందిస్తానని తెలపడం సంతోషమని అన్నారు. హాస్పిటల్ ఎండి విజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టుదల కార్యదీక్షతా గల వ్యక్తి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అని మేము చదువుకునేటప్పటి నుంచి ఆయన చేస్తున్న ప్రజా సేవ కార్యక్రమాలు చూస్తూనే పెరిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం,కందుల చిట్టిబాబు,కొత్త బైరవ కృష్ణ,కొత్త కొండబాబు, ముంద్రుఎర్రబాబు, వేములకొండ జోగారావు,తుల రాము, కందుల బాబ్జి, కంటే సురేంద్ర,య ర్రంశెట్టి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వరి విత్తనాలను ఎంపిక చేసుకోవాలి..

### స్వర్ణ రకం విత్తనాలపై రైతులకు అవగాహన..



**అంబాజీపేట, జూన్ 26, ప్రభాతవార్త..**

వరి నారుమడులు వేసే సమయంలోనే నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని నూజివీడు సీడ్స్ కంపెనీ రీజనల్ మేనేజర్ కిరణ్, టెర్టోరియల్ మేనేజర్ వీరభద్రంలు అన్నారు. అంబాజీపేట ఏవీఆర్ ఫంక్షన్ హాల్లో వరి సాగు చేపట్టే రైతులకు స్వర్ణ రకం విత్తనాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపద 9558, కనక్ ప్లస్ (సంపద గోల్డ్) 9381, పూర్ణిమ 210 రకాలతో వరి సాగు చేపట్టడం వల్ల వాతావరణానికి అనుగుణంగా పంట దిగుబడి వస్తుందన్నారు. పురుగులు,తెగుళ్ల బెడద నుండి ఈ మూడు రకాలు తట్టుకుంటాయన్నారు. గత ఏడాది ఈ మూడు పంటలు వేయడం వల్ల తక్కువ ఖర్చుతో, అధిక దిగుబడులు సాధించిన రైతులు ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల డవలప్మెంట్ ఆఫీసర్ మట్టపర్తి వరుణ్ కుమార్, దంగేటి వినయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# తన అభిమానాన్ని చాటుకున్న అభిమాని



**కొత్తపేట జూన్ 26, ప్రభాత వార్త**

ఎమ్మెల్యేగా బండారు సత్యానందరావు ఎన్నిక కావడంతో గౌరవ ప్రధానంగా కొంతమంది అభిమానంతో కొంతమంది సత్యానంద రావుని కలిసి శుభాభివందనములు తెలియజేసారు. అదేవిధంగా కొత్తపేట గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సభ్యులు పచ్చి పులుసు బాపన్న తన అభిమానాన్ని తెలియజేశారు. శాంతి స్వభావం, వివాద రహితుడు అయిన గాంధీయవాదికి గాంధీజీ ప్రతిమతలపాగా , కాయిన్స్ తో కూడిన దండ తయారు చేయించి సత్యానంద రావు కి బహుకరించారు. బంగారు వ్యాపారి అయినా బాపన్న తనకున్న పరిచయాలతో దండ తలపాగ చెన్నైలో తయారు చేయించారు.

# ఎమ్మెల్యే బత్తులను సన్మానించిన క్రెడాయ్



**సీతానగరం జూన్ 26 ప్రభాతవార్త.**

రాజానగరం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన బత్తుల బలరామ కృష్ణను కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) ఘనంగా సన్మానించింది. రాజమహేంద్రవరం మంజీరా హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా బత్తుల బలరామ కృష్ణ, క్రెడాయ్ సన్మానించింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర టూరిజం సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, నిడదవోలు శాసనసభ్యులు కందుల దుర్గేష్, రాజమండ్రి అర్బన్, రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమండ్రి సిటీ జనసేన ఇన్చార్జ్ అత్తి సత్యనారాయణ పాల్గొని బత్తుల బలరామకృష్ణకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ సభ్యులతో పాటు, టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# డిజిపి తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్,జూన్ 26(ప్రభాతవార్త):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి గా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ద్వారక తిరుమల రావు ను మంగళగిరి రాష్ట్ర పోలీసు కార్యాలయంలో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడి పోలీసు వ్యవస్థ ప్రజలతో మమేకం కావాలని కోరారు.

# సమాజ హితమే దాతల అభిమతం..

## బాడీ ఫ్రీజర్ బాక్స్ ను జాతికి అంకితం చేసిన ప్రముఖ శిల్పి రాజ్ కుమార్ వుడయార్..




**అంబాజీపేట, జూన్ 26, ప్రభాతవార్త..**

సమాజ హితం కోరి సేవలు అందించేందుకు ముందుకొచ్చిన దాతలు అభినందనీయులని ప్రముఖ శిల్ప కళాకారులు, కళారత్న, ఆచార్య డి.రాజ్ కుమార్ వుడయార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం చిరుతపూడి చిట్టి చెరువుగట్టులో ఇళ్ళ ఏడుకొండలు, ఎల్ఆర్కే మూర్తి,గ్రామస్తుల పర్యవేక్షణలో అమలాపురంనకు చెందిన డాక్టర్ పచ్చిగోళ్ళ సత్యనారాయణమూర్తి, రోహిణి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు పచ్చిగోళ్ళ సత్యనారాయణరావు(సతీష్) పచ్చిగోళ్ళ రాధాకృష్ణ (కృష్ణ)ల సహకారంతో ఆఖరి నిద్ర (ఉచితం) అనే పేరుతో అందించిన లక్ష రూపాయల విలువైన బాడీ ఫ్రీజర్ బాక్స్,రూ. 1.20 లక్షల విలువైన 30 సిమ్మెంట్ బెంచీలు,వెరసి రూ. 2లక్షల 20 వేలను సమాజ హితానికి వితరణ చేసారు. వీటిని ఆచార్య రాజ్ కుమార్ వుడయార్ బుధవారం జాతికి అంకితం చేశారు. అనంతరం వుడయార్ మాట్లాడుతూ ప్రతీ మనిషి జీవితంలోనూ ఆఖరి నిద్ర సహజమని, మరణించిన వ్యక్తి బంధువులు అంతిమ యాత్రలో పాల్గొనడానికి ఆలస్యమయ్యే పరిస్థితుల్లో బాడీ ఫ్రీజర్ బాక్స్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఈ పరికరానికి ప్రైవేట్ నిర్వాహకులు రోజుకు వేలాది రూపాయలు అద్దె రూపేరా తీసుకుంటున్నారని,అయితే ఆ పరిస్థితిని గమనించి గత 10 ఏళ్ల నుండి ఇళ్ళ ఏడుకొండలు,ఎల్.ఆర్.కె మూర్తి ల నిర్వాహణలో మూడు బాడీ ఫ్రీజర్ బాక్సులను ఉచితంగా ఇస్తూ సమాజ హితానికి తమవంతుగా పాటు పడుతున్నారని అభినందించారు. దాతలు సమకూర్చిన మరో బాడీ ఫ్రీజర్ బాక్సు చేరడంతో నాలుగు ఫ్రీజర్ బాక్సులు మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు (అవసరమైన సమయంలో) ఉపయోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే సిమెంట్ బెంచీలను జన సమర్ధం,రోడ్లకిరువైపుల,ప్రయాణీకులు నిరీక్షించే ప్రదేశలాల్లో ఏర్పాటు చేయడంతో అన్ని వర్గాల ప్రజలు అభినందిస్తున్నారని,ఇందుకు సహకరిస్తున్న దాతలను కూడా ప్రజలు అనునిత్యం స్మరించుకుంటున్నారన్నారు. అదే విధంగా అతి ముఖ్యమైన అంతిమయాత్ర అనంతరం దహన సంస్కారాలు నిర్వహించేందుకు చిరతపూడి చిట్టి చెరువు గట్టులో ఇళ్ళ మీరా సాహెబ్, కామేశ్వరి దంపతుల జ్ఞాపకార్ధం వారి కుమారుడు ఇళ్ళ ఏడుకొండలు తన సొంత నిధులతో స్మశాన వాటికను ఆధునీకరించి,వసతి సౌకర్యాలతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారన్నారు. ఇళ్ళ ఏడుకొండలు,ఎల్ ఆర్ కే మూర్తిల సేవలను ఆదర్శంగా తీసుకొని పలు గ్రామాల ప్రజలు సమాజ హితం కోసం పనిచేయాలన్నారు. అనంతరం దాతలు పచ్చిగోళ్ళ సత్యనారాయణరావు(సతీష్), రాధాకృష్ణ (కృష్ణ)లను దుశ్శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిరతపూడి సర్పంచ్ కోట బేబీరాణి,ఉప సర్పంచి చింతపల్లి షన్ముఖ వెంకటలక్ష్మి,నాయకులు రెడ్డి రామకృష్ణ,నేదునూరి వీర్రాజు, మాజీ సర్పంచ్ పిల్లా ఏసుబాబు,ఎంపిటిసి మాజీ సభ్యురాలు రంపం సత్యవతీ వీరబద్రరావు, మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్ధాపక అధ్యక్షులు కోరుకొండ జాన్, టిడిపి,జనసేన, వైసిపి గ్రామశాఖల అధ్యక్షులు దాసరి వీరబాబు, సూరిశెట్టి నాగరాజు, గుత్తుల వెంకటేశ్వరరావు, డాక్టర్ రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా ప్రవేశం ద్వారా ప్రతీ విద్యార్థీ పాఠశాలకు డీవైఈఓ నారాయణ



**సీతానగరం జూన్ 26 ప్రభాతవార్త.**

ప్రతీ విద్యార్థీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కోవాలనే లక్ష్యంతో విద్యా ప్రవేశం పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని డీవైఈఓ నారాయణ అన్నారు. మండలంలో వంగలపూడి కల్లూరి పరమహంస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు, త్రాగు నీరు, మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. మరుగు దొడ్లు అందుబాటులోకి తీసుకురావడానికి ఇతర పాఠశాల నిధుల నుంచీ తక్షణమే నిధులు కేటాయించి మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకురావాలని మండల విద్యాశాఖ అధికారిని ఆదేశించడం జరిగిందని అన్నారు. జూలై 20వ తేదీ వరకు పాఠశాలల్లో చేర్చుకుంటామని విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు యూనిఫాం, బూట్లు, పుస్తకాలు ఆయా పాఠశాలకు చెరవెస్తున్నామని ఎక్కడా ఏ విధమైన ఇబ్బందీ లేకుండా విద్యార్థులు మంచి విద్యను అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటూన్నామని కావున ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులను చేర్చాలని నారాయణ అన్నారు. నాడు నేడు పథకంలో పూర్తిగా నాణ్యత కలిగిన సామాగ్రి కొనుగోలు చేస్తున్నామని చిన్నారుల తల్లి దండ్రులు, విద్యా కమిటీ సభ్యులు కూడా పనులు పర్యవేక్షణ ఉంటుంది కావున నాణ్యత లేకుండా పనులు జరగవని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్ మమత సిబ్బంది పాల్గొన్నారు.

# రధం పేరుతో వేల కోట్లు స్వాహా చేసిన మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు

## ఆలయ ఈవో పై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు-కార్మిక శాఖా మంత్రి సుభాష్



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూన్ 26 (ప్రభాతవార్త):**

ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వరస్వామి ఆలయం లో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజాదర్బార్ నిర్వహించారు. దేవస్థానం ఆలయ ఈవో తారకేశ్వరరావు,ఇద్దరు సిబ్బందిపై భక్తులు పలు అవినీతి ఆరోపణలు చేశారు. ఆలయానికి పిలిచే టెండర్లు, ఆలయ ప్రాంగణం లో దుకాణాలు యాజమానుల నుంచి భారీ మొత్తం సొమ్ములు వసూలు చేసి స్వాహా చేశారని పలువురు మంత్రికి పిర్యాదు చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలోనే ఆలయంలో అవినీతికి అంకురార్పణ చేసారని రథం తయారీలో భారీ అవినీతి జరిగిందని దాతలు సొమ్ముతో రథాన్ని తయారు చేసి మాజీ మంత్రి వేణు పేరు శిలాఫలకం పై ఎలా వేశారు అంటూ ఇవో ను మంత్రి సుభాష్ నిలదీశారు. రథం నేనే నిర్మిస్తానని చెప్పి వేలకోట్లు మాజీ మంత్రి వేణు దండుకున్నారని మంత్రి సుభాష్ ఆరోపించారు. మాజీ మంత్రి వేణు ఇంట్లో జరిగే ప్రతి కార్యక్రమానికి దేవస్థానం వంటశాల నుంచే ఆహారపదార్థాలు సరఫరా చేయడంపై ఇవో ను మంత్రి సుభాష్ నిలదీశారు. భీమేశ్వరస్వామి ఆలయాన్ని అవినీతిమయం గా అధికారులు మార్చేసారని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ అవినీతి పై విజిలెన్స్ కు పిర్యాదు చేసి విచారణ జరుగుతుందని మంత్రి సుభాష్ అన్నారు. అవినీతి పరులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని విచారణ జరిపి ప్రభుత్వ పరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవినీతి నిర్మూలన ద్రాక్షారామ నుంచే శ్రీకారం చుట్టామని మంత్రి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజవర్గం లో అవినీతి జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. తొలుత మంత్రి సుభాష్ భీమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి వారి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయప్రాంగణంలో సప్త గోదావరిని మంత్రి సుభాష్ పరిశీలించారు.



# సేవా తత్పరుడు... పవన్

**కొత్తపేట జూన్26, ప్రభాతవార్త**

కొత్తపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కొత్తపేట మండలం ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎం ఎల్ ఏ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు మాటాడుతూ సహాయం చేసే మనస్తత్వం సేవా గుణం కలిగిన ఎండురి పవన్ కొత్తపేట మండల ఆర్యవైశ్య అధ్యక్షులుగా ఎన్నిక కావడం సంఘానికి గౌరవప్రదమని ఎండూరి పవన్ అందరికీ సుపరిచితుడని అందరితోనూ కలిసిమెలిసిఉంటాడని అన్నారు. ఇంత మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారంటే పవన్ మీద ఉన్న వ్యక్తిగత అభిమానంతోనే వచ్చారని అన్నారు. కరోనా కష్ట సమయంలో అతను చేసిన సహాయం మరువలేనిదని ప్రాణాలకు తెగించి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సహాయ సహకారాలు అందించారని ఆయన గుర్తు చేశారు. అతను చేస్తున్న పరోపకార సేవ సహాయ సహకారాలు గుర్తించి తనకి ఎప్పుడూ అందుబాటులోనే ఉండే వాడినని పరోక్షంగా అతనికి సహాయ సహకారాలు అందించానని తెలియజేశారు. ఈ మాటాలు తనకెంతో ఇష్టమైన తన మెచ్చిన నాయకుడు తన గురించి చెబుతుంటే పవన్ కుమార్ ఆనందానికి అవధులు లేవు. ఒక సమయంలో కంటిలో ఆనంద భాష్పాలు కూడా కనిపించాయి. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు,పెద్దలు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాలకు బానిసలై జీవితాన్ని పాడు చేసుకోవద్దు..

### సిఐ ప్రశాంత్ కుమార్..



**అంబాజీపేట,జూన్ 26, ప్రభాతవార్త..**

సరదాగా మొదలై బానిసగా మార్చే గుణం మత్తు పదార్థాలకు ఎంతో ఉందని, మత్తు పదార్థాల అలవాటుతో ఉజ్వల భవిష్యత్ ను అంధకారం చేసుకోవద్దని పి.గన్నవరం సిఐ డి.ప్రశాంత్ కుమార్ సూచించారు. అంబాజపేటలో ఎస్సై కె.చిరంజీవి ఆద్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎస్ఎన్ఎం కళాశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మాదక ద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువతా మేలుకో... భవిష్యత్తును మలుచుకో... డ్రగ్స్ ను వదులుకో... నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె. విమల కుమారి, ఎంపీడీవో జి. సరోవర్,పీహెచ్సీ వైద్యులు కె.ఎన్.శ్రీనివాస్, సీహెచ్ ఓ బి.అప్పారావు, ఎస్ఎన్ఎం కళాశాల కరస్పాండెంట్ ఎం.సాయిప్రసాద్, ప్రిన్సిపల్ ఎస్.రాధామణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టెలివిజన్ ప్రీమియర్గా భైరవకోన

**రాజమహేంద్రవరం జూన్ 26, ప్రభాతవార్త**

ఆసక్తికరమైన కథాంశంతో మిస్టరీ, అడ్వెంచరస్ హారర్ మూవీగా రూపొందిన ఊరు పేరు భైరవకోన జూన్ 30, ఆదివారం సాయంత్రం 5 గంటల 30 గంటలకు జీ తెలుగులో ప్రదర్శన కానుందని తెలిపారు. ఊరు పేరు భైరవకోన సినిమా కథ బసవ పాత్ర చుట్టూ తిరుగుతుంది ప్రధాన నటీనటుల అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు భైరవకోన సిద్ధమైందని విఐ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య దాపర్ ప్రధాన పాత్రలు పోషించగా, వైవా హర్ష, వెన్నెల కిషోర్, పి. రవికుకర్ ఇతర కీలకపాత్రలు పోషించారన్నారు.

## ఆధునీకరించిన
# వసంత మండపం ప్రారంభం

**వాడపల్లి వెంకన్న ఆలయంలో సౌకర్యాల కల్పనకు కృషి**

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**





**ఆత్రేయపురం జూన్ 26 ప్రభాతవార్త**

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆధునీకరణ చేసిన వసంత మండపాన్ని గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. రూ.8.50 లక్షల నిధులతో వసంత మండపంలో గ్రానైట్ తో ఫ్లోరింగ్ పనులు పూర్తి చేయగా ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అధికారులతో సమీక్షించారు.ఆయన మాట్లాడుతూ వేలాదిమంది భక్తులు దర్శించుకునే వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీకి తగినట్లుగా సౌకర్యాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. తొలుత ఆయనకు దేవస్థానం ఉప కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేదాశీర్వచనం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్, టీడీపీ మండల అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు, వెంకటేశ్వర స్వామి కమిటీ మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, లొల్ల సర్పంచ్ కె. జగన్నాథం, మద్దూరి సుబ్బారావు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్.సి వైకుంఠరావుకు
# ఏఎస్సైగా పదోన్నతి



**రావులపాలెం, జూన్ 26 (ప్రభాతవార్త) :** రావులపాలెం పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పి. వైకుంఠరావు ఏఎస్సైగా పదోన్నతి పొందారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చెందిన వైకుంఠరావు 1990లో తూర్పుగోదావరి జిల్లాలో కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరారు. అన్నవరం, తుని, అంబాజీపేట, రాజమండ్రి వన్ టౌన్ గండేపల్లి పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుల్ గా పనిచేసారు. గండేపల్లిలో ఉండగా హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందారు. తర్వాత స్పెషల్ బ్రాంచ్ లో పనిచేసిన ఆయన 2019 నుంచి రావులపాలెం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. 34 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న వైకుంఠరావు ఇటీవల ఏఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయనను స్టేషన్ సిబ్బంది అభినందించారు.

## గందరగోళం మధ్య
# వాయిదా పడ్డ వేలం

**సీతానగరం జూన్ 26 ప్రభాతవార్త.**

మండలంలో పురుషోత్తపట్నం పోలవరం రేవు వేలంపాట వాయిదా పడింది. రేవు వేలం పాట ద్వారా వచ్చిన ఆదాయాన్ని గత కొన్నేళ్లుగా పురుషోత్తపట్నం, పోలవరం మండలాలు తీసుకుంటున్నాయి. రెండు మండలాల అధికారులు ప్రజా ప్రతినిదులు సమక్షంలో రేవుకు వేలం జరుగుతుంది. గత ఏడాది 12లక్షల 69 రూపాయలకు వేలం పాట జరిగింది. ఈ ఏడాది రేవు వేలానికి టెండర్లు పిలువగా ముగ్గురు టెండర్లు వేయగా ఒక టెండర్ దారుడు పూర్తి స్తాయిలో పత్రాలు సమర్పించకపోవడం, పంచాయతీలకు మరింత ఆదాయం వస్తుందని అనేక మంది అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వేలం పాట నిర్వహించే అధికారి జిల్లాపరిషత్ ఆర్వో చంద్రమౌళి శ్రీసాస్త్రి వేలాన్ని వచ్చేనెల 9వ తేదీకి వాయిదా వేశారు. నిబంధనల అన్నీ తిరిగి యధాతధంగా అమలులోకి వస్తాయని తెలిపారు. రెండు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంఎల్ఏ ఆనందరావు పుట్టినరోజు వేడుకలు

**అమలాపురం,జూన్26,ప్రభాతవార్త**

అమలాపురం శాసనసభ్యులు అయితాబుత్తుల ఆనందరావు పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఎన్ డి ఏ కూటమి అభ్యర్థిగాను,రెండో సారి ఎంఎల్ఏ గా ఘన విజయం సాధించిన ఆనందరావు మొట్ట మొదటి పుట్టినరోజు వేడుకలను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసి ఘనంగా నిర్వహించారు.స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ వద్ద ఏర్పాటుచేసిన ఈ వేడుకలకు నియోజకవర్గ నలుమూలల నుంచే గాకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తోపాటు అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అభిమానులు ఏర్పాటుచేసిన పెద్ద కేకును కట్ చేసిన ఆనందరావు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. శాలువాలు,పూల గుత్తులు, హారాలతో ఎంఎల్ఏకు శుభాకాంక్షలు తెలియజేశారు. వేలాదిమందిగా వచ్చిన ఈ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.తమ అభిమాన నేత పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని అభినందనలు తెలియజేయడానికి ఎగబడ్డారు. అల్లవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో అల్లవరం పార్టీ కార్యాలయంలో ముందుగా పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేకు కట్ చేసి సత్తిబాబు రాజు కూటమి నాయకులకు తినిపించారు.అందరికి పంచి పెట్టారు.సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో ర్యాలీ చేసుకుంటూ వందలాది వాహనాలలో అమలాపురం తరలివచ్చి ఎమ్మెల్యే ఆనందరావు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.అమలాపురం రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లుల పోలయ్య ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి అందరికీ మిఠాయిలు పంచారు.అనంతరం విజయోత్సవ వేడుకల్లో పాల్గొని ఎంఎల్ఏ కి అభినందనలు తెలియజేశారు. అలాగే దేవాదాయ ధర్మాదాయ శాఖఇన్స్పెక్టర్ జె రామలింగేశ్వర రావు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇవో ల సంఘం అధ్యక్షుడు బొక్కా వీర వెంకటేశ్వరరావు ఈవోలు కె గంగాధరం,కె కార్తీక తదితరులు పాల్గొని ఎమ్మెల్యే ఆనందరావుకు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే వివిధ శాఖలకు చెందిన అధికారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి మెట్ల రమణబాబు, రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, మాకిరెడ్డి పూర్ణిమ, పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయ వెంకటలక్ష్మి బాబ్జీ,మల్లుల రామకృష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.







## భారీ బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే సత్యప్రభ రాజా
# విజయోత్సవ ర్యాలీ

**ఘన స్వాగతం పలికిన మహిళలు, అభిమానులు**



కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గ చరిత్రలోనే భారీ మెజార్టీతో విజయం సాధించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నియోజవకవర్గానికి మొట్టమొదటిసారిగా విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజాకి టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నియోజవర్గ టిడిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు ఏర్పాటుచేసిన విజయోత్సవ భారీ బైక్ ర్యాలీలో ఆమె పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొనగా యర్రవరం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.యర్రవరం నుండి ప్రారంభమైన ఈ విజయోత్సవ ర్యాలీ ఏలేశ్వరం,లింగంపర్తి మీదుగా పెద్ద శంకర్లపూడి చేరుకొని దివంగత నేత వరుపుల రాజా సమాధి వద్ద నివాళులర్పించి అనంతరం ఉత్తరకంచి,ఒమ్మంగి మీదుగా ప్రత్తిపాడులో స్వర్గీయ వరుపుల రాజా విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా పలుచోట్ల మహిళలు హారతులు ఇచ్చి దీవెనలు అందిచారు.ఏలేశ్వరం,ప్రత్తిపాడు మండలాలు కిక్కిరిసిన జనంతో పసుపుమయంగా మారాయి.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**సీతానగరం జూన్ 26 ప్రభాతవార్త**

మండలంలో పురుషోత్తపట్నం శ్రీసత్యసాయి త్రాగునీటి పథకం కార్మికుల నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. పథకం సభ్యుల పదవీకాలం ముగియడంతో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా కట్టమూరి వీరబాబు , జనరల్ సెక్రటరీగా ఉందుర్తి ఇస్సాకుతో పాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. సీఐటీయూ అనుబంధ సంస్థగా ఉన్న యూనియన్ సభ్యులు మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటామని, న్యాయమైన, చట్టపరమైన, డిమాండ్ల సాధనకు అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి సాధనకు కృషి చేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# యువత మత్తు పదార్థాల జోలికి పోవద్దు

**టౌన్ సిఐ జేమ్స్ రత్నప్రసాద్**



**రావులపాలెం, జూన్ 26 (ప్రభాతవార్త) :**

మత్తు పదార్థాల వల్ల జీవితం నాశనం అవుతుందని, యువత డ్రగ్స్ జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి పెట్టాలని రావులపాలెం టౌన్ సిఐ జేమ్స్ రత్నప్రసాద్ సూచించారు. గంజాయి మాదకద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా గురువారం రావులపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో సిఐ జేమ్స్ రత్నప్రసాద్ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. గంజాయి, మత్తు పదార్థాల రవాణా, అమ్మకాలు, వినియోగంపై నిఘా పెట్టామని చెప్పారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది ర్యాలీగా స్థానిక కళా వెంకట్రావు సెంటర్ కు చేరుకుని మానవహారం నిర్వహించారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్ రాజేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.గోపాలకృష్ణ, డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ ఎస్. అరుణ్ కుమార్, అధ్యాపకులు జి.వి.రమణ, రాకేష్, పి.డి యువరాజ్, జి.ఎం.వి. సాగర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఇంటర్ ఫలితాలలో తిరుమల విద్యార్థుల ప్రభంజనం









## తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూన్ 26 (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రథమ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో రాజమహేంద్రవరం రూరల్ లోని కాతేరు తిరుమల జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించినట్లు తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ఎంపీసీ విభాగంలో 470కి 468 మార్కులు ముగ్గురు విద్యార్థులు యం.ప్రియ హాసిని, సిహెచ్ హాసిని, కే షర్మిళ సాయి సాధించారని 466 మార్కులు పైన 76 మంది,465 మార్కుల పైన 231 మంది,463 మార్కులు పైన 693 మంది,460 మార్కులు పైన 1168 మంది,450 మార్కుల పైన 1970 మంది సాధించారని ఆయన తెలిపారు. బైపీసీ విభాగంలో షేక్ ఫాతిమున్నీసా బేగం 440 కి 438 మార్కులు, 437 మార్కులు ఏ సింగ్,ఎన్ మణి, కే ఎన్ హావీల సాధించారని 435 పైన 39 మంది, 430 పైన 172 మంది, 400 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 332 మంది సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్చాలతో తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థల డైరెక్టర్ నున్న సరోజినీ దేవి, అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి శ్రీహరి విద్యాసంస్థల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.










Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పెట్టుబడి పాఠాలు చెబుతున్నారు!



నా దగ్గర తగినంత డబ్బు ఉంటేనా.. ఏదైనా చేయలేకపోయినప్పుడు ఈ మాట అనుకోవడం సహజమే కదూ!కొన్నేళ్ల క్రితం సిమ్రన్ కూడా అలానే అనుకునేదట. కానీ ఆ ఆలోచన తప్పని కొద్దిరోజుల్లోనే అర్థమైంది తనకు. దాంతోపాటే ఆర్థిక విషయాల్లో అమ్మాయిలు ఎంత వెనకబడి ఉన్నారో కూడా తెలిసొచ్చింది. స్నేహితురాలితో కలిసి ఆమె చేసిన ప్రయత్నం పేరు ప్రఖాతులే కాదు.. ఎంతమందిని ఆర్థికబాటలో నడిపిస్తోంది.

అమ్మాయిలు డబ్బు విషయాలు మీకెందుకు? పెట్టుబడి గురించి మీకేం తెలుస్తుంది? ఎంతో మంది అమ్మాయిలకు ఈ ప్రశ్నలు ఎదురవ్వడం సిమ్రన్ కౌర్ గమనించింది. తను సొంతంగా ఏదైనా చేయాలన్నా నీకెందుకమ్మా నేనున్నాగా అనే నాన్న సమాధానం కూడా తనకు నచ్చేది కాదు. నా కాళ్ల మీద నేను నిలబడ బాగా సంపాదించనీ..అప్పుడు నీకే అడ్డూ ఉండదు. అనుకునేదట. న్యూజీలాండ్‌లో స్థిరపబడిన భారతీయ కుటుంబం వీళ్లది. యూనిర్సిటీ ఆఫ్ ఆక్లాండ్ నుంచి ఆప్టోమెట్రీలో బ్యాచిలర్స్, యేల్ యూనివర్సిటీ నుంచి ఫైనాన్షియల్ మార్కెట్స్‌లో కోర్సు పూర్తిచేసింది. మిలియన్ డాలర్లు సంపాదించాలి అని లక్ష్యం పెట్టుకుంది. ఉద్యోగం, స్టాక్ మార్కెట్ పెట్టుబడులతో త్వరలోనే సంపాదించేసింది.

అప్పుడే నా ఆలోచనకు నేనే సిగ్గుపడ్డా. డబ్బుతో విమానాల్లో బిజినెస్ క్లాస్‌లో ప్రయాణించొచ్చు. ఖరీదైన ఆహారం, అయిన వాళ్లందరికీ మంచి బహుమతులు,మెచ్చిన గ్యాడ్జెట్లు అన్నీ వచ్చేసాయ నుకున్నా. అవసరాలు తీరాయి కానీ. ఏదో వెలితి గమనించా. బాగా ఆలోచిస్తే ఆనందం లేదని అర్థమైంది. అప్పుడే డబ్బొక మాధ్యమం మాత్రమే అని తెలిసొచ్చింది. ఏం చేయాలి అనుకుంటున్నప్పుడు..ఎంతోమంది అమ్మాయిలు డబ్బు నిర్వహణలో వెనకబడటం గమనించా. నా స్నేహితురాలు సోనియాతో కలిసి 2020లో 'గర్ల్ దట్ ఇన్వెస్ట్' ప్రారంభిం చానని గుర్తుచేసుకుంటుంది 25 ఏళ్ల సిమ్రన్.

**పుస్తకం..పాడ్‌కాస్ట్..** సోనియా భారతీయ అమ్మాయే. ఇద్దరూ చిన్నప్పట్నుంచీ ప్రాణ స్నేహితులు. సిమ్రన్ తన ఆలోచన పంచుకున్నాక ఇద్దరూ కలిసి ఆర్థిక అంశాలపై పరిశోధన చేశారు. మొదట టిక్‌టాక్, తర్వాత ఒక పాడ్‌కాస్ట్‌నీ ప్రారంభించారు. సిమ్రాన్ 'గర్ల్స్ దట్ ఇన్వెస్ట్' పేరుతో పుస్తకాన్నీ రచించింది. ఇది అమెజాన్‌లో బెస్ట్ సెల్లర్‌గా నిలవడమే కాదు. ప్రపంచవ్యాప్తంగా లక్షల కాపీలు అమ్ముడయ్యాయి. ప్రాణ స్నేహితుల మధ్య చర్చ. చిన్నచిన్న అంశాలను అర్థమయ్యేలా చెప్పే తీరే ఎంతోమందిని ఆకర్షించాయంటారీ ద్వయం. పెట్టుబడి విషయంలో చేసిన పొరపాట్లు వంటివీ చెబుతారట. 40 లక్షల పాడ్‌కాస్ట్ డౌన్‌లోడ్స్ 3 లక్షలకుపైగా సోషల్‌మీడియా ఫాలోయర్లున్నారు. మీ ఆర్థిక విషయాలను మీరే నిర్వహించుకోండి. అన్న నినాదంతో సాగుతున్నాం. సరదా సంభాషణలతో సాగుతుండటంతోనే ఆదరణ. అందుకే కొంత మొత్తం తీసుకొని చిన్న చిన్న కోర్సులనూ అందిస్తున్నాం. సంపాదించుకుంటూనే ఎందరో ఆడవాళ్లను ఆర్థికంగా బలోపేతం చేయడం చాలా సంతృప్తినిస్తోందనే సిమ్రన్ ఫోర్బ్స్ 30 అండ్ 30, విమెన్ లీడర్‌షిప్‌తోపాటు సోనియాతో కలిసి ఆసియా 30 అండర్ 30 జాబితాల్లోనూ నిలిచింది. దక్షిణాసియా మహిళల కోసం ఇండియన్ ఫెమినిస్ట్ ప్రారంభించింది. తమ గళాన్ని, సంస్కృతిని చాటిచెప్పే అవకాశమిచ్చే ఈ నెట్‌వర్క్‌లో ప్రియాంక చోప్రా, మోడల్ పద్మా లక్ష్మి వంటివారూ సభ్యులే. ఎన్నో అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న సిమ్రన్, సోనియా టెడెక్స్ స్పీకర్లు కూడా.

# మహిళలను సాధికారత దిశగా..



**పిల్లలకు అమ్మానాన్నలే ధైర్యం ! ఏ ఆపద ఎదురైనా వాళ్లు తోడుంటారని నమ్మకం ఉంటుంది. కానీ వందనా సక్సేనా పరిస్థితి అది కాదు. చిన్న తప్పుకి శిక్ష తప్పదు. పెళ్లయ్యాకేమో ఆంక్షలు. అలాంటి జీవితం ఎంత నరకంగా తోస్తుంది.**

కానీ ఆమె వాటిని తట్టుకుని నిలవడమే కాదు..ఎంతోమంది ఆడవాళ్లను సాధికారత దిశగా నడిపిస్తున్నారు.

స్నేహితురాలు బలవంతపెడితే ఇంటికి దగ్గర్లో ఉన్న మార్కెట్‌కి వెళ్లా. అలా ఇంట్లో అడుగు పెట్టానో లేదో.. చెంప మీద దెబ్బపడింది. చెప్పేది కూడా వినలేదు. పోనీ చిన్నపిల్లనా అంటే అప్పటికే టీనేజర్‌ని. ఇంకోసారి స్కూలు నుంచి వస్తోంటే ఎవరో ఏడిపించారు. ఏడుస్తూ వచ్చి ఇలా జరిగిందని చెప్పానంతే! వాళ్లని ఏమీ అనలేదు. నువ్వేమీ అనకపోతే ఎందుకు ఏడిపిస్తా'రంటూ నన్నే తప్పుపట్టారు. ఇల్లంటే ఎవరికైనా భద్రతాభావం కలుగుతుంది. నాకు మాత్రం నరకంలా తోచేది. అప్పుడు నేను పెట్టుకున్న లక్ష్యం ఒకటే. బాగా చదివి, ఉద్యోగం సాధించాలి. ఈ అంక్షల నుంచి బయటపడాలనే అంటారు వందన. ఈమెది దిల్లీ. హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ, బిజినెస్ కమ్యూనికేషన్, డిజిటల్ మార్కెటింగ్ అండ్ కంటెంట్ రైటింగ్‌ల్లో డిప్లొమా చేశారు. ఉద్యోగం చేయాలని ఆమె..పెళ్లి చేయాలని ఇంట్లోవాళ్లు. ఈ క్రమంలో తోటివిద్యార్థిని ఇంట్లోవాళ్ల ఇష్టానికి వ్యతిరేకంగా పెళ్లిచేసుకున్నారు. 'సమస్య ఏదైనా ఆయన నాకు తోడుగా ఉండేవారు.కానీ అత్తమామలకే నేనే నచ్చలేదు. ఉద్యోగం చేస్తున్నా, ఇంట్లో పనులన్నీ నావే. కనీసం కొట్టడం, తిట్టడాల్లేవని సంతోషించానానే వందన హెచ్‌ఆర్ విభాగంలో అంచెలంచెలుగా ఎదిగారు. అయితే అమ్మయ్యాక మాత్రం పాప కోసం విరామం తీసుకున్నారు. తనకు దక్కని ప్రేమ, స్వేచ్ఛ, ప్రోత్సాహం తన పాపకు అందించాలనుకు న్నారామె. పాపని చూసుకుంటూనే కొన్ని కోర్సులు చేశారు. పుస్తకాలూ రాశారు. ఆన్‌లైన్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్, కంటెంట్ రైటింగ్‌లపైక్లాసులు నిర్వహించేవారు. ఆమె ప్రతిభ చూసిన ఓ సంస్థ అవకాశమిచ్చింది. బ్లాగింత్‌తోపాటు సంస్థల తరపున శిక్షణ తరగతులు నిర్వహించేవారు. సొంతంగా చేయగలనని నమ్మకం వచ్చాక గత ఏడాది వోయేజ్ ఎహెడ్ సొల్యూషన్స్ ఎల్‌ఎల్‌పినీ ప్రారంభించారు. ఇప్పటివరకూ 2 వేలకు పైగా వర్క్‌షాప్‌లు నిర్వహించా. కార్పొరేట్ ట్రైనర్‌గా స్కిల్ డెవలప్‌మెంట్, బిజినెస్ రైటింగ్, టీమ్ బిల్డింగ్, కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్, ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలైన అంశాల్లో విద్యార్థులు, ఉద్యోగులకు శిక్షణనిస్తూంటా. ఎల్‌జీ, హామిల్టన్,సుజుకీ, ఏరియల్,కోల్గేట్ వంటి సంస్థలు.. ఎస్‌ఆర్‌ఎం, గల్గోతియా వంటి విశ్వవిద్యాలయాలు మాకు వినియోగదారులే. నీకోసం నువ్వే కష్టపడాలి. సమస్యలకు వెనకడుగు వేయొద్దు అని సలహానిస్తాననే వందన ప్రయాణం. స్ఫూర్తిదాయకమే కదూ.

# జుట్టు లేకపోయినా ముడి











జుట్టున్నమ్మ ఏ కొప్పైనా పెడుతుందన్న సామెత! కానీ, ఇప్పుడు కురులున్నా లేకున్నా.. కూడా ఈ స్క్రంచీ బన్స్‌తో ముడి పెట్టేయొచ్చు. అలాగని ఇవి అమ్మమ్మలు పెట్టుకునే వేలు ముడి ఏమో అని తీసిపారేయకండి. ఈ స్క్రంచీ బన్.. పెట్టుకున్నవారికి స్టైలిష్ లుక్‌ని తెచ్చిపెడుతుంది. స్క్రంచీ అనేది జుట్టుని ముడివేసే క్లాత్ రబ్బర్ బ్యాండ్. ఇది పోనీటైల్ చుట్టూ రఫుల్ డిజైన్‌లా కనిపిస్తుంది. ఆ డిజైన్ ఆధారంగానే అచ్చంగా జుట్టుతోనే రకరకాల డిజైన్లలో బన్‌లను తయారు చేస్తున్నారు. వీటిని పోనీటెయిల్, జడ, ముడి.. దేనిమీదకైనా ఎంచుకోవచ్చు. ఎలాస్టిక్ బ్యాండ్ సాయంతో తయారైన ఈ బన్‌లను సులువుగా జడకి లేదా కొప్పుకి చుట్టేసుకోవచ్చు. కొన్ని క్లచ్, క్లిప్‌ల సాయంతోనూ తయారువుతున్నాయి. కాబట్టి మన సౌకర్యానికి తగ్గట్లు ఎంచుకోవచ్చు. తారలు వేసుకునే హాఫ్ బన్ హెయిర్ స్టైల్, లేదా సౌకర్యంగా ఉండే సింపుల్ నాట్,అదీ కాదంటే వెడ్డింగ్ లుక్.. ఇలా సందర్భానికి తగ్గట్లు మనకు నచ్చిన బన్‌ని ప్రయత్నించొచ్చు. ఫ్యాషన్‌కోసం పూర్తి భిన్నమైనవీ ఎంపిక చేసుకోవచ్చు. ఇంకాస్త ఆధునికతను కోరుకునేవారికోసం కలర్ స్ట్రీకింగ్ చేసినవీ, రకరకాల ఛాయల్లో డై చేసినవీ దొరుకుతున్నాయి. ఉంగరాల జుట్టు, సాఫ్ట్ హెయిర్.. నప్పుతుందో లేదో అన్న బెంగా అక్కర్లేదు. మీ శిరోజాల తత్వానికి దగ్గరగా ఉండే రకాల్నీ ఎంచుకోవచ్చు. పార్టీ అయినా, ఫంక్షన్ అయినా.. నచ్చిన కొప్పు పెట్టుకుని మెప్పించడమే తరవాయి. మరి వీటినోసారి చూసేయండిక!









# పాలు తాగుతుంటే తేన్పులా..



పిల్లలు మొదటి ఆరు నెలలు తల్లి పాల మీదే ఆధారపడతారు. కొన్ని సందర్భాల్లో తల్లికి పాలు ఎక్కువగా ఉత్పత్త వుతాయి. ఇలాంటప్పుడు పిల్లలు కూడా గబాగాబా పాలు తాగుతుంటారు. కొన్ని సందర్భాల్లో తల్లి ఆహారంలో లోపం ఉన్నట్లయితే పాలు తక్కువగా వస్తుంటాయి. ఇలాంటప్పుడు పాలు సరిపోకనఖాళీ రొమ్మునే సక్ చేస్తుంటారు. ఈ క్రమంలో ఎక్కువ గాలి పొట్టలోకి చేరుతుంది. మరికొన్ని సందర్భాల్లో పాపాయిని బుజ్జిగించ డానికి తేనె పీకను ఉపయోగిస్తుంటారు. ఈ పీక పెట్టినప్పుడు కూడా గాలిని మింగుతుంటాపా పాపల విషయంలో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయోమే పరిశీలించుకోవాలి. ఇలా పొట్టలో గ్యాస్ ఎక్కువైనప్పుడు తేన్పుల ద్వారా గాలి బయటకు వెళుతుంది. దీనివల్ల బేబీకి కాస్త ఉపశమనం కలుగుతుంది. అయితే ఇలాంటి సమస్య ఉన్నప్పుడు పాపలను ఒక పక్కకు తిప్పి పడుకోబెట్టడం లేదా భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయడం.. వంటి పద్ధతులు పాటించాలి. ఫలితంగా గాలి బయటికి వెళ్లిపోతుంది. అప్పటి సమస్య తగ్గుముఖం పట్టకపోతే తల్లి తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా స్పైసీ ఫుడ్‌కి దూరంగా ఉండడం. బాగా ఉడికించిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వంటివి చేయాలి.

## చెలి చిట్కా


పుదీనా ఆకులను మెత్తగానూరి ప్రతిరోజు రాత్రిపూట ముఖానికి రాసి ప్రొద్దుట గోరువెచ్చని నీటితో కడిగివేయాలి. ఈ విధముగా చేయడం వలన మొటిమలు మచ్చలు పోతాయి.

# వ్యక్తిత్వ లోపం యువతకు శాపం



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న: ఇటీవల చెన్నైలో ఒక యువకుడు తన తల్లి తమ్ముడిని హత్య చేశాడు. డిగ్రీ ఫెయిలయిన అతన్ని తల్లి మందలించడంతో కోపం పెంచుకున్నాడు. తీవ్రమైన ఉద్వేగానికిలోనై కన్నతల్లిని, రక్తం పంచుకుని పుట్టిన తమ్ముణ్ని అతి కిరాతకంగా హత్య చేశాడు. అక్కడక్కడ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. పత్రికల్లో ఈ తరహా వార్తలు చూసినపుడు మా అబ్బాయి ప్రవర్తన గుర్తుకు వచ్చి భయమేస్తున్నది. మా వాడు బి,టెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. చదువులో బాగా వెనకపడుతున్నాడు. గత కొంత కాలంగా అయిన దానికి కానిదానికి కోపం ప్రదర్శిస్తున్నాడు. ఒక్కోసారి తీవ్రమైన ఆవేశానికి లోనై చేతిలో ఉన్న వస్తువులను ఇతరుల మీదికి విసరడం, నేలకేసి కొట్టడం చేస్తున్నాడు. ఇప్పటికే రెండు సెల్ ఫోన్లు పగులకొట్టాడు. పట్టుబట్టి బుల్లెట్ మోటార్ సైకిల్ కొన్నాడు. అతి వేగంగా వెళుతుంటాడు. ఒకటి రెండు సార్లు కిందపడి దెబ్బలు తగిలించుకున్నాడు. అయినా అతనిలో మార్పు రాలేదు. మేము ఏది చెప్పినా వినడం లేదు. అసలు కొందరు యువకులు ఎందుకు ఇలా తయారు అవుతున్నారు. మా అబ్బాయిని మార్చడం ఎలా అన్న దానిపై అవగాహన కలిగించగలరు. **- ఒక సోదరి, చిత్తూరు.**



జవాబు: అమ్మా, మీ ఆవేదన అర్థం అయ్యింది. కొందరు యువతలో ప్రవర్తన, ఉద్వేగలోపాలు తలెత్తుతుంటాయి. ఇందుకు ప్రధాన కారణం హార్మోన్లలోపం. అలాగే పెంపక లోపం, పరిసరాల ప్రభావం, మానసిక రుగ్మతలు కారణం కావచ్చు. చెన్నైలో తల్లిని, తమ్ముడిని చంపిన యువకునిలో యాంటీ సోషియల్ పర్సనాలిటీ డిజార్డర్ ఉండవచ్చు. అలాగే కుటుంబ వాతావరణం, చెడు స్నేహాలు కారణంగా చెప్పవచ్చు. అతన్ని ముందుగానే గుర్తించి చికిత్స చేయించి ఉండే బాగుండేది. ఇక మీ అబ్బాయి కూడ ప్రవర్తనా లోపంతో సతమతం అవుతున్నాడు. అతనిలో సైకోసిస్ లక్షణాలు కూడ ఉన్నాయి. తక్షణం సైకియాట్రిస్టును సంప్రదించి చికిత్స చేయించండి. ఇలాంటివారు ఉత్తుత్తి సలహాలతో మారరు. అతను కాదన్నా బలవంతంగా అయినా చికిత్స చేయించడం మంచిది. అలాగే సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించండి. వ్యక్తిత్వ లోపాలను సరిదిద్దండి.

వ్యథ

# గులాబ్ ఫిర్నీ



**కావలసినవి :** పాలు: లీటరు, యాలకుపొడి : అరటీస్పూను, బాస్మతి బియనయం: పావు కప్పు, పంచదార: కప్పు, రోజ్ సిరప్:2 టేబుల్‌స్పూన్లు, బాదం : టేబుల్‌స్పూన్లు, ఎండిన గులాబీ రేకులు : కొద్దిగా .

**తయారుచేసే విధానం :** బియ్యం కడిగి అరగంటసేపు నాననివ్వాలి. తరవాత మెత్తగా రుబ్బాలి. మధ్యలో నాలుగైదు టేబుల్‌స్పూన్ల పాలు కూడా పోయాలి. మందపాటి బాణలిలో పాలు పోసి కాగనివ్వాలి.అవి మరిగిన తరవాత రుబ్బిన బియ్యం ముద్ద వేసి సిమ్‌లో ఉడికించాలి. ఉండలు కట్టకుండా మధ్యమధ్యలో తిప్పుతూ మిశ్రమం చికనకబడేవరకూ సుమారు అరగంటసేపు ఉడికించాలి. తరవాత పంచదార, రోజ్‌సిరప్ వేసి కలపాలి. ఇష్టానినబట్టి పంచదార, రోజ్‌సిరప్ మరికాస్త వేసుకోవచ్చు. తరవాత స్టవ్ ఆఫ్ చేసి కాసేపు అలాగే ఉంచి చిన్న చిన్న బౌల్స్‌లో చల్లారాక ఫ్రిజ్‌లో పెట్టి తీయాలి. ఇప్పుడు ఒక్కోదాంట్లో సన్నగా తరిగిన డ్రైనట్స్ గులాబీ రేకులు చల్లి అందించాలి.

# అమ్మ ఎవ్వరికైనా అమ్మ

ఆధ్యాత్మికం



సాయి **అపార** కరుణకు నోచుకున్న కుటుంబాలలో ఒకటి సాయి సచ్చరిత్ర రచయిత హేమాడ్‌పంత్ కుటుంబం ఒకటి. హేమాడ్‌పంత్ కుమార్తె కృష్ణాబాయి. ఆమెకు 1861లో రాజారాం వాలవాలకర్ తో వివాహమైంది. కాన్పు కష్టమవుతుందని హేమాడ్‌పంత్ భయపడ్డాడు. అట్లానే జరిగింది. సాయి ఉండగ దైన్యమేల? సాయి ఆయనకు ధైర్యానిచ్చారు. బిడ్డ జన్మించాడు. పాలు త్రాగడు. పసిబిడ్డను తెచ్చి సాయి చరణాల వద్ద ఉంచాడు హేమాడ్‌పత్. అంతవరకు పాలు తాగని ఆ పసిబిడ్డ నోటిలో తన అంగుష్టాన్నుంచాడు సాయి. ఆ పసికందు అంగుష్టానుంచి వచ్చిన పాలను త్రాగాడు! అది సాయి అమృత హస్తం. ఆ చిన్నవాడు సాయి భక్తుడైనాడు. అనంతీ ప్రభు వాలవాలకర్ అతని నామం, సాయి అతనికి సిద్ధులను కూడా ప్రసాదించారు. ఆయన షిరిడీని దర్శించే వాడు. ఒకసారి ఆయన తల్లికి జబ్బు చేసింది. ఇక ఆమె కాలం సమీపించిందని అనంత గ్రహించాడు. ఆమెకు ఒక మంత్రాన్ని ఉపదేశించి షిరిడికి బయలుదేరాడు. ఆమె ఆ మంత్రాన్ని జపించ సాగింది. అనంత షిరిడి చేరి సాయి సమాధి మందిరంలో శ్రీ సాయి సచ్చరిత్ర (తన తాత వ్రాసినదే) పారాయణ చేయసాగాడు. పారాయణ కొనసాగుతోంది. ఒక రోజు పారాయణ చేస్తుండగా తన తల్లి ఆరోగ్యం చరమ స్థాయికి చేరుకున్నదని తంతి వచ్చింది. మాతృదేవో భవ అని కదా సూక్తి. సర్వసంగపరిత్యాగి అయిన ఆది శంకరులకు ఇటువంటి పరిస్థితే కలిగింది. తల్లి అవసాన కాలమున నీ వద్దకు వత్తునని శంకరులు తల్లికి మాట ఇచ్చారు. తన యోగ మహిమచే సూక్ష్మ శరీరంతో తన తల్లి వద్దకు చేరాడు ఆది శంకరుడు. కానీ, అనంతకు అట్టి శక్తులు లేవు. దూరం ఎంతో ఉన్నది. సమయం తక్కువ. పరబ్రహ్మ స్వరూపి సాయికి తల్లిదండ్రులున్నా లేకున్నా మాతృ దేవికి పెద్ద పీట వేయిస్తాడు భక్తులతో. వెంటనే సాయి ఒక గుర్రాన్ని తెచ్చాడు. దానిపై సాయి, అనంతలు వాయువేగ మనోవేగాలతో దాదర్‌లో ఉన్న తల్లి వద్దకు చేరి తల్లిని సంతోషపరచాడు. ఆమె సాయిలో లీనమైంది. అనంత ఆ తర్వాత కాలంలో దేవ్‌బాబా అయ్యాడు. దేవ్‌బాబా 25 మే, 1894లో సాయిలో ఐక్యం అయ్యాడు. మనం మనకి జన్మ నొసంగిన మాతృమూర్తికి సపర్యలు చేసి కొంతైనా ఆమె రుణం తీర్చుకుంటే సాయి మనకు ఆశీర్వదిస్తాడు.

**- యం.పి.సాయినాథ్**

# 'నేను-కీర్తన'తో విజయభేరి మోగించాలి!

'ఏ భాషలోనైనా డైరెక్టర్స్ కమ్ హీరోస్ చాలా అరుదుగా ఉంటారు. చిమటా రమేష్‌బాబు హీరోగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన 'నేను - కీర్తన' ట్రైలర్, సాంగ్స్ అన్నీ చాలా బాగున్నాయి. మరీ ముఖ్యంగా నేను విడుదల చేసిన ఐటమ్ సాంగ్ థియేటర్స్‌లో కచ్చితంగా విజిల్స్ వేయిస్తుంది. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అన్నారు ప్రముఖ నటులు, మాజీ పార్లమెంటు సభ్యులు, జయభేరి అధినేత మాగంటి మురళీమోహన్. 'నేను - కీర్తన' చిత్రం నుంచి 'కొంచెం కొంచెం గుడుగుడు గుంజం' అనే ఐటమ్ సాంగ్‌ను మురళీమోహన్ ఆవిష్కరించారు. చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిటా రమేష్ బాబు ('సి.హెచ్‌ఆర్')ను దర్శకుడిగా పరిచయం చేస్తూ.. చిమటా రమేష్‌బాబు



## 'జయభేరి అధినేత మురళీమోహన్'

(సి.హెచ్.ఆర్) - రిషిత - మేఘన హీరోహీరోయిన్లుగా చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఎ) సమర్పణలో చిమటా లక్ష్మికుమారి నిర్మించిన 'నేను-కీర్తన' చిత్రాన్ని అతిత్వరలో విడుదలకానుంది.

సినిమాలు, స్థిరాస్తి, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసిన బహుముఖ ప్రతిభాశాలి మాగంటి మురళీమోహన్ తమ చిత్రం నుంచి ఐటమ్ సాంగ్ విడుదల చేసి, తమ సినిమా ఘన విజయం సాధించాలని అభిలషించడం పట్ల చిత్ర దర్శకుడు కమ్ కథానాయకుడు చిమటా రమేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'నేను - కీర్తన' చిత్రాన్ని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని, కులుమనాలిలో చిత్రీకరించిన పాటలతో పాటలు ఆరు రోప్ ఫైట్స్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయిని ఆయన అన్నారు.

సంధ్య, జీవా, విజయరంగ రాజు, జబర్దస్త్ అప్పారావు, జబర్దస్త్ సన్నీ, రాజ్‌కుమార్ ఇతర ముఖ్యపాత్రలు పోషించిన ఈ చిత్రానికి పి.ఆర్.ఒ: దీరజ్ - అప్పాజీ, డి.ఐ: భాను ప్రకాష్, వి.ఎఫ్.ఎక్స్: నవీన్, ఎస్.ఎఫ్.ఎక్స్: ఎ. నవీన్ రెడ్డి, పోరాటాలు: నూనె దేవరాజ్, నృత్యాలు: అమిత్ కుమార్- సి.హెచ్.ఆర్, పాటలు: సి.హెచ్. ఆర్ - అంచుల నాగేశ్వరరావు - శ్రీరాములు, సంగీతం: ఎం.ఎల్.రాజా, ఛాయాగ్రహణం: కె.రమణ, కూర్పు: వినయ్‌రెడ్డి బండారపు, సమర్పణ: చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఎ).

# 'భారతీయుడు 2' ట్రైలర్ విడుదల

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2' జీరో టాలరెన్స్ ట్యాగ్‌లైన్. 'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. చిత్ర యూనిట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలో 'భారతీయుడు2' ట్రైలర్‌ను తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. 'ఊరూరా ఇది..చదువుకు తగ్గ జాబ్ లేదు.. జాబ్‌కు తగ్గ జీతం లేదు. కట్టిన ట్యాక్స్ తగ్గినట్లు సౌకర్యాలు లేవు. దొంగిలించేవాడు. దొంగిలిస్తూనే ఉన్నాడు. తప్పు చేస్తున్నవాడు తప్పు చేస్తూనే ఉంటాడు' అని ఓ మహిళ తన ఆవేదనను వ్యక్తం చేస్తుంది. మరో వైపు హీరో సిద్ధార్థ్ 'మనం ఒక్కొక్కరినీ తప్పు పడుతూనే ఉంటాం. సిస్టమ్ సరిగా లేదు.సరిచేయాలని నోటికొచ్చిట్లు మాట్లాడుతుంటాం. కానీ దాన్ని సరిచేయడానికి కొంచెం కూడా ప్రయత్నించటం లేదు' తన బాధను వ్యక్తం చేస్తాడు. కొంతమంది యువత రోడ్ల పైకి వచ్చి పోరాటం చేస్తుంటే పోలీసులు వారిపై కాల్పులు జరుపుతారు. మనం మొరిగే కుక్కల ం మాత్రమే.. అందుకే అరుస్తున్నా అని అందులో ఓ యువకుడు తన ఆక్రోశాన్ని వెళ్లగక్కుతాడు. ఇలా దేశమంతా అల్లర్లతో అట్టుడికి పోతుంటుంది. ఆ సమయంలో వీరందరినీ చీల్చి చెండాడే ఓ వేట కుక్క రావాలి అని సిద్ధార్థ్ అంటాడు. అలా ఎవరుంటార్రా అని ప్రియా భవానీ శంకర్ అంటే ఉండేవారు. అని సిద్ధార్థ్ సమాధానం చెబుతాడు. ఆయన మళ్లీ రావాలి. ఒతప్పు చేస్తే దాన్నుంచి తప్పించుకోలేమనే భయం రావాలి అంటూ సిద్ధార్థ్ చెబుతాడు. అప్పుడు సేనాపతి (కమల్‌హాసన్)ని చూపించారు. పార్ట్‌వన్ భారతీయుడులో ఆయనేం చేశాడనే దాన్ని సింపుల్‌గా చూపించారు. సేనాపతి తనొక ఫ్రీడమ్ ఫైటర్‌గా తన గురించి చెబుతూ ఇది రెండో స్వాతంత్ర్య పోరాటం. గాంధీజీ మార్గంలో మీరు.. నేతాజీమార్గంలో నేను అనే పవర్‌ఫుల్, ఎమోషనల్ డైలాగ్స్ 'భారతీయుడు2' ట్రైలర్‌లో ఉన్నాయి. ఒక ట్రైలర్‌లో సేనాపతి పాత్రలో కమల్‌హాసన్ యాక్షన్ సన్నివేశాలు, వాటిని అత్యద్భుతంగా తెరకెక్కించిన శంకర్ మేకింగ్ స్టైల్ నెక్స్ట్ రేంజ్ ఉన్నాయి. సినిమాను ఎప్పుడెప్పుడూ చూద్దామా అనే ఆసక్తిని ట్రైలర్ రేకెత్తిస్తోంది. 'భారతీయుడు 2' ట్రైలర్‌లో సేనాపతి పాత్రతో పాటు డిఫరెంట్ లుక్స్‌లో కమల్ హాసన్ తనదైన అభినయాన్ని ప్రదర్శించారు. ఇక మర్మకళతో విలన్స్ భరతం పట్టడాన్ని కూడా ఈ సినిమాలో మరింత విస్తృతంగా చూపించినట్లు స్పష్టమవుతుంది. రవివర్మన్ సినిమాటోగ్రఫీ, అనిరుద్ సంగీతం, నేపథ్య సంగీతం సన్నివేశాలను మరో లెవల్‌లో ఆవిష్కరించాయి. దీంతో సేనాపతిగా మరోసారి కమల్‌హాసన్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయబోతున్నారంటూ ట్రైలర్ చూస్తూంటేనే అర్థమవుతుంది. ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె. సూర్య, బాబీ సింహా తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రవివర్మన్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు.



# థీమ్ ఆఫ్ కల్కి లిరికల్ వీడియో రిలీజ్

భారీ అంచనాల మధ్య మరో రెండు రోజుల్లో 'కల్కి 2898 ఏడీ' చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విపరీతమైన బజ్ ఏర్పడింది. దానికి తోడు ప్రమోషన్ కంటెంట్‌తో చిత్రబృందం ఆ అంచనాల్ని ఎప్పటి కప్పుడు రెట్టింపు చేస్తోంది. తాజాగా 'థీమ్ ఆఫ్ కల్కి' లిరికల్ డియోని విడుదల చేశారు. సంతోష్ నారా యణ్ స్వరపరచిన ఈ గీతాన్ని కాలభైరవ రాగ యుక్తంగా, భావోద్వేగంగా ఆలపించారు. ఆస్కార్ విజేత చంద్రబోస్ తన అద్భు తమైన సాహిత్యాన్ని అందించారు. 'కల్కి 2898 ఏడీ' చిత్ర సారాంశం, పాత్రల తాలుకూ నేపథ్యం, వాటి సంఘర్షణఇవన్నీ.. చంద్రబోస్ తన సాహిత్యంలో పొందు



పరిచిన విధానం శ్రోతలను అబ్బుర పరుస్తోంది. ఇటీవల ఈ పాటని మధురలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. శ్రీకృష్ణుడి జన్మ స్థలంలో ఈ పాటని పరిచయం చేయడం, ఈ పాటలో కృష్ణుడి శక్తియుక్తుల్ని అక్షరాలలో మలచడం కాకతాళియం కాదు. ప్రముఖ నటి, నర్తకి శోభనా చంద్రకుమార్ ఈ పాట కోసం గజ్జె కట్టడం వీక్షకులకు మరింత హాయిని కలిగించింది. ఆ దృశ్యం కనుల పండుగలా కనిపించింది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశాపటానీ కీలక పాత్రలు పోషించిన సంగతి తెలిసిందే. నేడు విడుదలై ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది.

# షణ్ముఖ షూటింగ్ పూర్తి

వైవిధ్యమైన చిత్రాలకు, విభిన్నమైన కథలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తుంటారు. ఆ కోవలోనే రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ చిత్రం షణ్ముఖ. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంలో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగంసాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల జరిగిన చివరి షెడ్యూల్‌తో ఈ చిత్రం షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. ఇటీవల హైదరాబాద్‌లో ఈ చిత్రం కోసం ఎంతో రిచ్‌గా వేసిన ఓ సెట్‌లో చివరి షెడ్యూల్‌ను పూర్తిచేసాం. కేజీఎఫ్, సలార్ చిత్రాలకు తన సంగీతంతో ప్రాణం పోసిన రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణాంతర పనులు మొదలుకానున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలు రాయిగా నిలిచిపోతుంది అన్నారు.



# 'స్వయంభూ' షెడ్యూల్ షురూ

నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభూ' మారేడుమిల్లిలోని బ్యూటీ ఫుల్ లొకేషన్స్‌లో కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైయింది.

మారేడుమిల్లిలోని దట్టమైన అడవులలో నిఖిల్‌పై కొన్ని కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశాలు నెరేటివ్‌కి కీలకం. ఛాలెంజ్‌తో కూడిన లాండ్‌స్కేప్ మూవీ అథెంటిసిటీ, ఇంటన్సిటీని పెంచుతుంది. ట్యాలెంటెడ్ భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న 'స్వయంభూ' నిఖిల్ 20వ మైల్‌స్టోన్ మూవీగా గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ప్రామిస్ చేస్తూ గ్రాండ్ స్కేల్‌లో తెరకెక్కుతున్న పీరియాడికల్ ఫిల్మ్. నిఖిల్ లెజెండరీ వారియన్ పాత్రను పోషిస్తున్నారు. ఈ పాత్ర కోసం నిఖిల్ ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. పాత్ర పట్ల అతని అంకితభావం, డైనమిక్ పెర్ఫార్మెన్స్‌ని తెర పైకి తీసుకొస్తుంది. ఈ మూవీలో సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం సమకూర్చగా, కెకె సింథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం. ప్రభాకరన్ ప్రొడక్షన్ డిజైనర్. ఠాగూర్ మధు సమర్పణలో పికెల్స్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న 'స్వయంభూ' అత్యున్నత ప్రొడక్షన్ వాల్యూస్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందుతోంది.



తారాగణం: నిఖిల్, సంయక్త, నభానటేష్.
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: భరత్ కృష్ణమాచారి, నిర్మాతలు: భువన్, శ్రీకర, బ్యానర్: పిక్సిల్ స్టూడియోస్, సమర్పణ: ఠాగూర్ మధు, సంగీతం: రవి బస్రూర్, డీవోపీ: కెకె సింథిల్ కుమార్, ప్రొడక్షన్ డిజైనర్: ఎం ప్రభాకరన్.




# 'బడ్డీ' సినిమా ట్రైలర్ లాంచ్

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బడ్డీ'. గాయత్రిభరద్వాజ్, ప్రిషా, రాజేష్‌సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్‌ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా ఈసినిమా తెరకెక్కింది. 26న 'బడ్డీ' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ అయింది. సినిమా రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎడిటర్ రూబెన్ మాట్లాడుతూ, బడ్డీ సినిమాకు వర్క్ చేయడం కష్టంగానే అనిపించింది. ఎడిటింగ్ టేబుల్‌పై నేను దర్శకుడు శామ్ రోజూ డిస్కస్ చేసుకునేవాళ్లం. ఇదొక డిఫరెంట్ మూవీ. బడ్డీ లాంటి చిత్రాలు అరుదుగా వస్తుంటాయి. ఈసినిమాలో మంచి కాస్టింగ్‌ఉంది. వాళ్లతో పాటు మూవీలో బడ్డీది ఒక ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్. ఇలాంటి కొత్త తరహా సినిమాను నిర్మించిన ప్రొడ్యూసర్ జ్ఞానవేల్‌కి అభినందనలు. రైటర్ సాయి హేమంత్ మాట్లాడుతూ, నేను చిన్నప్పుడు యముడు, నా పేరు శివ సినిమాల్లో కేఈ జ్ఞానవేల్ రాజా ప్రొడ్లీ ప్రెజెంట్స్ అని చూసేవాడిని. ఇదేదో కొత్తగా ఉందని అనిపించేది. ఆయన తెలుగులో ప్రొడ్యూస్ చేసిన సినిమాకు నేను రైటర్‌ను కావడం గర్వంగాఉంది. ఈ సినిమాలో గుర్తుండే డైలాగ్స్ చాలాఉన్నాయి. బడ్డీ చెప్పే ప్రతి డైలాగ్ పంచ్‌లా పేలుతుంది. డైరెక్టర్ శామ్ మరిన్ని తెలుగు సినిమాలు చేయాలని నేను వర్క్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని మీడియా మిత్రులను, తెలుగు ఆడియెన్స్‌ను, ఇక్కడి మంచి ఫుడ్‌ను మిస్ అవుతుంటాను. మీరంతా ఎన్నో యేళ్లుగా మా స్టూడియో గ్రీన్ సంస్థను ఆదరిస్తున్నారు. ఇప్పుడు బడ్డీ మూవీ చేస్తున్నామన్నారు. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, నా ఫ్రెండ్ జ్ఞానవేల్ రాజా తమిళ చిత్రాలను తెలుగులోకి తీసుకొచ్చి సక్సెస్ అందుకున్నారు. బడ్డీతో ఆయన స్ట్రైట్ తెలుగు సినిమా చేయడం సంతోషంగా ఉంది. అల్లు శిరీష్ కొత్త తరహా కంటెంట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ఎప్పుడూ ప్రయత్నిస్తుంటారు. బడ్డీ సినిమాకు ఆ సపోర్ట్ దక్కుతుందని ఆశిస్తున్నా. టీమ్ అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. సినిమాటోగ్రాఫర్ కృష్ణన్ వసంత్ మాట్లాడుతూ, బడ్డీ సినిమా ట్రైలర్‌ను మీ అందరి ముందు రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. ఈ చిత్రానికి వర్క్ చేయడం మా అందరికీ కొత్త ఎక్స్‌పిరియన్స్ ఇచ్చింది. బడ్డీ సినిమా యాక్షన్ అడ్వెంచర్‌గా ఉంటుంది. బడ్డీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది అనేది ఊహించుకుంటూ విజువల్స్ క్యాప్చర్ చేశారు. విజువల్ ఎఫెక్టుల ప్రాధాన్యత ఉండే చిత్రమిది. ప్రేక్షకులకు బడ్డీ సినిమా న్యూఫీల్ కలిగిస్తుంది అన్నారు. హీరోయిన్ గాయిత్రి భరద్వాజ్ మాట్లాడుతూ, బడ్డీ సినిమా కథను దర్శకుడు శామ్ చెప్పినప్పుడే ఇదొక స్పెషల్ ఫిల్మ్ అవుతుందని నమ్మాను. ఈ కథ వైడ్ రేంజ్ ఆఫ్ ఆడియెన్స్ రీచ్ అయ్యేలా ఉంటుంది. డైరెక్టర్ శామ్, రైటర్ హేమంత్ కలిసి మరింత ఇంట్రెస్టింగ్‌గా స్క్రిప్ట్ చేశారు. పిల్లలు, పెద్దలు, యూత్ ఫ్యామిలీ ఆడియెన్స్ అందరూ చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది. బడ్డీని థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేయండని అన్నారు.హీరోయిన్ గాయిత్రి భరద్వాజ్ మాట్లాడుతూ, బడ్డీ సినిమా కథను దర్శకుడు శామ్ చెప్పినప్పుడే ఇదొక స్పెషల్ ఫిల్మ్ అవుతుందని నమ్మా ను. పిల్లలు యూత్ ఫ్యామిలీ ఆడియెన్స్ అందరూ చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది. బడ్డీని థియేటర్‌లో చూసిఎంజాయ్ చేయండి అన్నారు. యాక్టర్ అజ్మల్ మాట్లాడుతూ, స్టూడియో గ్రీన్ సంస్థలో ఇప్పటికే నేను ఒక సినిమా చేయాల్సి ఉంది. అనివార్య కారణాలతో చేయలేకపోయాను. ఈ మూవీకి జ్ఞానవేల్ ఫోన్ చేసి పిలిచినప్పుడు హ్యాపీగా అనిపించింది. థియేటర్‌లో మీరంతా లవ్ చేస్తారని అన్నారు. దర్శకుడు అలీ మాట్లాడుతూ, దర్శకుడు శామ్ నాకు ఈ సినిమా గురించి ఫోన్ చేసినప్పుడు తమిళ్ మూవీ అనుకున్నా. ఈ సినిమాలో బడ్డీ స్పెషల్‌గా ఉంటుంది.



# 'మట్కా' మూడో షెడ్యూల్

వరుణ్‌తేజ్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'మట్కా' ప్రస్తుతం మూడో షెడ్యూల్ జరుపుకుంటోంది. ఇది 35 రోజుల లాంగ్ షూటింగ్ షెడ్యూల్, ఈ ఒక్క ఫేజ్‌కే 15 కోట్ల మ్యాసీవ్ బడ్జెట్‌ను కేటాయించారు. ప్రొడక్షన్ టీం వింటేజ్ వైజాగ్ లోకెషన్స్ రామోజీ ఫిల్మ్ సిటీ (ఆర్ఎఫ్‌సి)లో మ్యాసీవ్ సెట్‌లలో రిక్రియేట్ చేస్తోంది. ప్రేక్షకులకు అథెంటిసిటీ, గ్రాండియర్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే లక్ష్యంతో టీం వర్క్ చేస్తోంది. 'మట్కా' హై బడ్జెట్ పాన్ - ఇండియా చిత్రంగా రూపొందుతోంది. వింటేజ్ సెట్లలో ఇన్వెస్ట్‌మెంట్ విజువల్ వండర్‌ని అందిస్తోంది. వైజాగ్‌లోని ఎసెన్స్‌ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ సెట్‌లు సినిమా హైలైట్‌లలో ఒకటిగా నిలుస్తాయి. మేకింగ్ వీడియో ఇంటెన్సీవ్ ప్రీ -ప్రొడక్షన్, గ్రాండ్ - స్కేల్ మేకింగ్‌ను ప్రజెంట్ చేసింది. ఇందులో వరుణ్ తేజ్ గ్లింప్స్ కూడా చూపించారు. వైజాగ్‌లోని ఎసెన్స్‌ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ సెట్‌లు సినిమా హైలైట్‌లలో ఒకటిగా నిలుస్తాయి. మేకింగ్ వీడియో ఇంటెన్సీ ప్రీ- ప్రొడక్షన్, గ్రాండ్- స్కేల్ మేకింగ్‌ను ప్రజెంట్ చేసింది. ఇందులో వరుణ్ తేజ్ గ్లింప్స్ కూడా చూపించారు. వెర్సటైల్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకునే వరుణ్‌తేజ్ 'మట్కా'లో మరో మరుపురాని పాత్రకు జీవం పోయనున్నారు. ఈ చిత్రంలో అతని పాత్ర దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించబోతుంది. దేశాన్ని కదిలించిన యధార్థ సంఘటనల ఆధారంగా దర్శకుడు కరుణకుమార్ మ్యాసీవ్ స్క్రిప్ట్‌ను రూపొందించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటి నోరాఫతేహి కీలక పాత్రలో కనిపించనుంది. హ్యూజ్ బడ్జెట్‌తో నిర్మించిన సెట్స్‌తో పాటు యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన ఈ చిత్రం ప్రేక్షకులను అద్భుతంగా అలరిస్తుందని 'మట్కా' మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. వారి లక్ష్యం కేవలం ఎంటర్‌టైన్మెంట్ మాత్రమే కాదు, ఇండియన్ సినిమా చరిత్రలో నిలిచిపోయే సినిమాటిక్ అనుభూతిని క్రియేట్ చేయడం, టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, వింటేజ్ వైజాగ్ రిక్రియేషన్ హైలైట్‌గా ఉంటూ వరుణ్ తేజ్ కెరీర్‌లో 'మట్కా' ఒకమైల్ స్టోన్ మూవీ కాబోతోంది.

నటీనటులు : వరుణ్ తేజ్, నోరాఫతేహి, మీనాక్షిచౌదరి, నవీన్‌చంద్ర, అజయ్ ఘోష్, కన్నడకిషోర్, రవీంద్రవిజయ్, పి.రవిశంకర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణకుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్టైన్మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్టైన్మెంట్స్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీవోపీ: ఎ కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్‌ఆర్, సీఈఓ: ఈవీవీ సతీష్.



# కేజ్రీవాల్‌కు 3 రోజుల సిబిఐ కస్టడీ

## • మద్యం పాలసీ కేసులో ఢిల్లీ హైకోర్టు • ఐదు రోజుల కస్టడీ కోరిన సిబిఐ



**న్యూఢిల్లీ, జూన్ 26:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టుమూడురోజుల సిబిఐ కస్టడీకి అనుమతి నిచ్చింది. మద్యం పాలసీ కేసులో సిబిఐ ఆయనను బుధవారం తీహార్ జైలువద్ద అరెస్టుచేసి కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరుపరిచిన సిబిఐ ఐదురోజుల కస్టడీకి కోరింది.

అయితే కోర్టు మూడురోజుల కస్టడీని మాత్రమే అనుమతించింది. ఆయనను 29న సాయంత్రం ఏడు గంటల్లోగా కోర్టులో హాజరుపరచాలని సిబిఐని కోర్టు ఆదేశించింది. కోర్టులో విచారణ సమయంలో కేజ్రీవాల్‌తన వాదనలను తానే వినిపించారు. మనీష్‌సిసోడియాపై తాను వాంగ్మూలం ఇచ్చానని సిబిఐ చెపుతోందని ఇందులో వాస్తవం లేదన్నారు. మనీష్‌సిసోడియా నిర్దోషి అని ఆమ్ ఆద్మీపార్టీసైతం ఎలాంటి తప్పుచేయలేదని తానుసైతం నిర్దోషినేనన్నారు. కేసు విచారణ సమయంలో ఆయన స్వయంగా నిలుచుని మాట్లాడారు.

సిసోడియాపై వాంగ్మూలం ఇచ్చానని మీడియాకు సిబిఐ లీకులు ఇస్తోందని అభ్యంతరం వ్యక్తం చేసారు. తాను ఎలాంటిప్రకటన వాంగ్మూలం ఇవ్వలేదని తనను ఇప్పుడే అరెస్టుచేసారని రాబోయే మూడు నాలుగురోజులు ఇవే చెపుతారని ఈ విషయం మీడియాలో ప్రస్తావించి ఎలా పరువుతీస్తున్నారో కూడా రికార్డుల్లోకి తీసుకోవాలని కోరారు. విశ్వసనీయ వర్గాలు అన్న పేరుతో సిబిఐ నకిలీ సమాచారం వ్యాప్తిచేసి సంచలనాలకు కుట్రలు చేస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను సిబిఐ ఖండించింది. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరుపరిచిన తర్వాత సిబిఐ తమ వాదనలు వినిపిస్తూ మద్యం దుకాణాలను ప్రైవేటీకరించాలని కేబినెట్‌సహచరుడు సిసోడియాను ఉద్దేశిస్తూ సిఫారసుచేసినట్లు కేజ్రీవాల్ చెప్పారని కోర్టుకు నివేదించింది. అయితే ఈ అంశాన్నే కేజ్రీవాల్ ఖండించారు. ఈకేసులో తనను సిబిఐ గత ఏడాది సాక్షిగా విచారించిన అంశాన్ని గుర్తు చేసారు. మద్యం విధానానికి సంబంధించి తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అప్పుడే దర్యాప్తుసంస్థకు వివరించానని చెప్పారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఢిల్లీ మంత్రి అతిశిని పరామర్శిస్తున్న అఖిలేష్ యాదవ్ తదితరులు

## ప్రతిపక్షాన్ని అనుమతిస్తారనే భావిస్తున్నాం

### స్పీకర్ అభినందన ప్రసంగంలో రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ,జూన్ 26:** ఇండియా కూటమి తరపున రెండోసారి స్పీకర్‌గా ఎన్నికైనందుకు అభినందనలని ఎఐసిసి నాయకుడు కూటమి నేత రాహుల్‌గాంధీ స్పీకర్ ఓంబిర్లాను అభినందించారు. సభ ప్రజల గొంతును సూచిస్తుందని సభలోప్రజల గొంతును లేవనెత్తడానికి ప్రతిపక్షానికి అనుమతులు ఉంటాయని ఆశిస్తున్నట్లు రాహుల్ అన్నారు. ఈసభ భారత దేశ ప్రజల గొంతును ప్రతిబింబిస్తుందని, వాస్తవానికి ప్రభుత్వానికిరాజకీయ అధికారం ఉందని, కానీ ప్రతిపక్షం కూడా భారతప్రజల స్వరానికి ప్రాతినిధ్యం వహిస్తుందని రాహుల్ అన్నారు. గతసారికంటే ఈసారి ప్రతిపక్షం భారతీయ ప్రజల్లో గణనీయమైన విస్తృత వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుందని ఎత్తిచూపిన గాంధీ సభలోప్రతిపక్షాల వాణిని వినిపించడం చాలా ముఖ్యమని అన్నారు.

ప్రతిపక్ష గొంతును మూయించడం ద్వారా మీరు సభను సమర్థ వంతంగా నడిపించగలరనే వాదన అప్రజాస్వా మికమని ఈ ఎన్నికల్లో భారత ప్రజలు ప్రతిపక్షం ఈ దేశ రాజ్యాంగాన్ని రక్షించాలని ఆశిస్తున్నారని, ప్రతిపక్షాలను అనుమతించడం ద్వారా అది సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసి స్తున్నారన్నారు. మీరు భారత రాజ్యాంగన్ని రక్షించే మీ కర్తవ్యం నిర్వర్తించాలని కొత్తగా ఎన్నికైన స్పీకర్‌నుద్దేశించి అన్నారు. కొత్తగా రెండోసారి ఎన్నికయిన స్పీకర్ ఓం బిర్లాను విపక్ష నేతలు అందరూ కలిసి అభినందించారు. ప్రతి పక్షాలను సభలో అనుమతించి సభా గౌరవాన్ని మరింత ఇనుమడింపచేయగలరని భావిస్తున్నట్లు చెప్పారు.



## ఎపి ఎలక్ట్రీషియన్‌కు దుబాయిలో జాక్‌పాట్

**దుబాయి, జూన్ 26:** ఉపాధికోసం దుబాయికి వెళ్లిన ఎపికి చెందిన ఒక తెలుగు వ్యక్తిని అదృష్టం వరించింది. నెలనెలా తానుచేసిన పొదుపుతో ఏకంగా రూ.2.25 కోట్లు గెలుచుకున్నాడు. బ్యాంకుల్లో సేవింగ్స్ స్కీమ్‌చందాదారులకు ఆఫర్‌కింద లక్కీడ్రా నిర్వహించగా అందులోమనోడు విజేతగా నిలిచాడు. దీనితో 46 ఏళ్ల ఎలక్ట్రీషియన్ బోరుగడ్డ నాగేంద్రం దుబాయిలో మిలియన్ డాలర్ల అంటే సుమారు 2.25 కోట్ల రూపాయల నగదు బహుమతం సొంతంచేసుకున్నట్లు ఖలీజ్‌టైమ్స్ ప్రకటించింది. ఏపీకి చెందిన బోరుగడ్డ నాగేంద్రం ఉపాధికోసం 2017లో యుఎఇ వెళ్లాడు. దుబాయిలో ఎలక్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అలా కరెంటుపనిచేస్తున్న ఆయన 2019 నుంచి తాను సంపాదించిన జీతంనుంచి నెలనెలా కొంత డబ్బు అంటే సుమారు 100 యుఎఇ దిర్హామ్స్‌ను నేషనల్ బాండ్స్‌లో పొదుపుచేస్తూ వచ్చాడు. అయితేఈ స్కీమ్ కట్టేవారికి బ్యాంకు అధికారులు రివార్డుప్రోగ్రామ్‌కింద లక్కీడ్రా తీసారు.

ఈ డ్రాలోనాగేంద్రం రూ.2.25 కోట్లు ఆతని సొంతం అయ్యాయి. తన కుటుంబానికిమెరుగైన జీవితాన్నిచ్చి పిల్లలకు మంచి విద్యను అందించేందుకు యుఎఇకి వచ్చాననినాగేంద్రం ఖలీజ్‌టైమ్స్‌తో చెప్పాడు. ఆతనికి 18 ఏళ్లకుమార్తె 16 ఏళ్లకొడుకు ఉన్నారు. ఇంతభారీ మొత్తం గెలవడంపట్ల ఆయన హర్షం ప్రకటించాడు. ఆ డబ్బు తన పిల్లల ఉన్నత చదువులకోసం తనకు అక్కరకు వస్తుందని, వారి భవిష్యత్తు బంగారంగా ఉంటుందని నాగేంద్రం ఆనందం వ్యక్తంచేసాడు. ఇదేకోవలో ఈఏడాది మేలో నిర్వహించిన దుబాయ్ డ్యూటీఫ్రీ మిలీనియం డ్రాలో పంజాబ్‌కు చెందిన మహిళకు మిలియన్ డాలర్ల బహుమతి వచ్చింది.

## ఒకే కుటుంబంనుంచి ఎంపిలుగా ఐదుగురు ప్రమాణం



**లక్నో,జూన్ 26:** ఎన్నికల్లో గెలవడం నేటి పరిస్థితుల్లో అంత సులువేమీ కాదు. వార్డుసభ్యుడుగా గెలవాలంటేనే అష్టకష్టాలు ఎదుర్కొంటుంటారు. అదే ఎమ్మెల్యే, ఎంపి కావడం అంటే మాములు విషయం కాదు. కానీ ఒక కుటుంబలో ఎమ్మెల్యే, ఎంపిలుకావడం ఎంతో సులువు. ఒక కుటుంబం నుంచి ఒకరిద్దరు ఎమ్మెల్యేలు కావడడమే కష్టం. సుదీర్ఘ రాజకీయ అనుభవంనుంచి ప్రజల ఆదరాభిమానాలు పొందితేనే ఒకే కుటుంబలో ఎక్కువమంది ప్రజాప్రతినిధులు అవుతారు. ఉత్తరప్రదేశ్‌నుంచి దివంగత సీఎం ములాయం సింగ్ కుటుంబానికిచెందిన వారు ఇపుడు ఐదుగురు ఎంపిలయ్యారు.

ఈ ఐదుగురు కూడా ఎంపిలుగా లోక్‌సభలో ప్రమాణంచేసారు. వాస్తవానికి యుపి మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్ తండ్రి ములాయంగ్‌సింగ్ యాదవ్ సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్నారు. మూడుసార్లుయుపి ముఖ్యమంత్రిగా పనిచేసారు. ములాయంసింగ్ రాజకీయ వారసుడిగా అఖిలేష్‌యాదవ్ సమాజ్ వాదిపార్టీ బాధ్యతలు స్వీకరించి యుపి సీఎంగా కూడా పనిచేసారు. యాదవ్‌కుటుంబానికి యుపిలో గట్టి పట్టు ఉన్నది. ఈసారి ఎన్నికల్లో అఖిలేష్‌యాదవ్ కుటుంబా నికిచెందిన ఐదుగురు ఎంపిలుగా పోటీచేసి గెలిచారు. ఎస్పీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ యుపిలోని కన్నౌజ్ నుంచి గెలిస్తే ఆయన భార్య డింపుల్ యాదవ్ మెయిన్‌పురి నుంచి 2.21 లక్షల మెజార్టీతో గెలిచారు.

అఖిలేష్ యాదవ్ బంధువే అయిన ధర్మేంద్ర యాదవ్ ఆజంఘుఘడ్‌నుంచి అక్షయ్ యాదవ్ ఫిరోజాబాద్‌నుంచి ఆదిత్యయాదవ్ బదౌన్ నియోజక వర్గాలనుంచిగెలిచి పార్లమెంటులో ప్రవేశించారు. ఈ విధంగా యుపిలో ఒక బలమైన సామాజికవర్గానికి చెందిన రాజకీయ దురంధరుల కుటుంబంనుంచి మొత్తం ఐదుగురు ఒకేసారి పార్లమెంటుకు ఎన్నికకకావడం విశేషం. అది స్వర్గీయ ములాయం సింగ్‌యాదవ్ కుటుంబానికే ఆ ఘనత దక్కింది.

## స్పీకర్ ఎన్నికలో ఓటు వేయలేకపోయిన ఏడుగురు ఎంపిలు!



**న్యూఢిల్లీ, జూన్ 26:** లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సందర్భంగా సభలోని ఏడుగురు ఎంపిలు ఓటింగ్‌లో పాల్గొనలేకపోయారు. బుధవారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఎన్నికనిర్వహించారు. మూజువాణి ఓటుతో ఎన్డీఎకూటమి అభ్యర్థి ఓంబిర్లా స్పీకర్‌గా నెగ్గినట్లు ప్రొటెం స్పీకర్ ప్రకటించారు. దాంతో ప్రతిపక్ష ఇండియా కూటమి అభ్యర్థి కెసురేష్ ఓడిపోయినట్లయింది. అయితే స్పీకర్ ఎన్నిక సందర్భంగా సభలోని ఏడుగురు ఎంపి లకు ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం దక్కలేదు. ఎందుకంటే ఆ ఏడుగురు ఇంకా లోక్‌సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తొలి రెండు రోజుల్లో ప్రొటెం స్పీకర్ మొత్తం 235 మంది సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మరో ఏడుగురు మిగిలిపోయారు. ఇవాళ మిగతా ఏడుగురి ప్రమాణ స్వీకారాలు పూర్తికాకుండానే స్పీకర్ ఎన్నికల నిర్వహించారు. దాంతో ఆ ఏడుగురు ఎంపిలకు స్పీకర్ ఎన్నిక సందర్భంగా ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం దక్కలేదు. ఈ అవకాశం దక్కని ఎంపిల్లో ఇద్దరు ప్రముఖులు కూడా ఉన్నారు.

వారిలో ఒకరు కాంగ్రెస్ ఎంపి శశిథరూర్, మరొకరు తృణమూల్ కాంగ్రెస్ ఎంపి శత్రుఘ్నసిన్హా. వీరితో పాటు తృణమూల్ కాంగ్రెస్ పార్టీకే చెందిన దీపక్ అధికారి, నురుల్ ఇస్లామ్, సమాజ్‌వాది పార్టీకి చెందిన అఫ్జల్ అన్సారీ, మరో ఇద్దరు ఇండిపెండెంట్‌లు ఓటింగ్‌లో పాల్గొనలేకపోయారు.

## రూ.650 కోట్లతో అయోధ్యలో 'మ్యూజియం ఆఫ్ టెంపుల్స్'!



**లక్‌నవ్, జూన్ 26:** అయోధ్యలో రూ.650 కోట్లతో 'మ్యూజియం ఆఫ్ టెంపుల్స్' నిర్మాణానికి టాటా సన్స్ చేసిన ప్రతిపాదనకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. నిన్న సిఎం యోగి ఆదిత్యనాథ్ అధ్యక్షతన నిర్వహించిన ఆ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు ఆమోదించారు. 'మ్యూజియం ఆఫ్ టెంపుల్స్'కోసం రూ.1 నామమాత్రపు అద్దె ప్రాతిపదికన టూరిజం శాఖకు సంబంధించిన స్థలాన్ని 90 ఏళ్లపాటు లీజుకు ఇవ్వనున్నామన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా టాటా సన్స్ ప్రతినిధులు గతంలోనే తమ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లగా .. యూపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలిన సూచించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా దేశంలోని ప్రముఖ ఆలయాల నమూనాలను ఇక్కడ తీర్చిదిద్దినట్లు తెలిపారు. దీంతోపాటు టెంపుల్ సిటీ అయోధ్యలో మరో రూ.100 కోట్లతో టాటా సన్స్ చేపట్టన్న వివిధ అభివృద్ధి పనులకూ మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. పురాతన చారిత్రక కట్టడాలను పర్యాటక ప్రాంతాలుగా లఖ్‌నవ్, ప్రయాగ్ రాజ్, కపిలవాస్తు ప్రాంతాల్లో పిపిపి పద్ధతిలో హెలికాప్టర్ సేవలను అందుబాలులోకి తీసుకురావాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు మంత్రి వివరించారు.

## ఉక్రెయిన్‌లోకి అమెరికా మిలిటరీ కాంట్రాక్టర్లు

### కీలక నిర్ణయం దిశగా బైడెన్ సర్కార్!



**వాషింగ్టన్, జూన్ 26:** ఉక్రెయిన్‌కు సాయంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కీవ్‌కు మద్దతుగా అమెరికా మిలటరీ కాంట్రాక్టర్లను తరలించేందుకు బైడెన్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా సన్నాహాలు చేస్తోంది. దీంతో ఇప్పటివరకు అమల్లో ఉన్న అప్రకటిత నిషేధాన్ని తొలగించనున్నట్లు సిఎన్ఎన్ కథనంలో పేర్కొంది. ఉక్రెయిన్ పాలసీకి సంబంధించి అమెరికా ప్రభుత్వం తీసుకున్న అత్యంత కీలక నిర్ణయాల్లో ఇది కూడా ఒకటిగా నిలవనుంది. రష్యా సైన్యంపై కీవ్ ఆధిపత్యం సాధించేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు ఒక్కసారి ఆమోదముద్ర పడితే ఈ యేడాదే అమల్లోకి రావచ్చు. దీంతో పెంటగాన్‌లోని పలు అమెరికా కంపెనీలు ఉక్రెయిన్ సైన్యానికి మద్దతుగా అక్కడ పనిచేసేందుకు అనుమతి ఇవ్వనుంది. దెబ్బతిన్న ఉక్రెయిన్ ఆయుధ వ్యవస్థల మరమ్మతులు, నిర్వహణను వేగవంతం చేసే అవకాశం ఈ నిర్ణయంతో లభిస్తుంది.

దాదాపు రెండేళ్లుగా బైడెన్ సర్కార్ అమెరికా జాతీయులను, సైనికులను ఉక్రెయిన్ సరిహద్దుల్లోకి పంపించేందుకు తటపటాయిస్తోంది. అంతేకాదు తమతో అమెరికా మిలటరీ నేరుగా తల పడిందన్న భావన రష్యా వారికి కలగకూడదని ఇన్నాళ్లు వేచిచూసింది. ముఖ్యంగా విదేశాంగశాఖ కూడా ఈవిషయంలో విముఖంగానే ఉంది. దీంతో ఇన్నాళ్లు అమెరికా ఇచ్చిన ఆయుధ వ్యవస్థలు దెబ్బతిన్న సందర్భాల్లోనూ వాటిని పోలాండ్, రొమానియా లేదా సమీపంలోని ఇతర నాటో దేశాలకు తరలించాల్సి రావడంతో తీవ్ర జాప్యం చోటుచేసుకొంటోంది. ఇక అమెరికా దళాలు వీటి రిపేర్లకు ఉక్రెయిన్ సేనకు వీడియో కాల్స్ లేదా సెక్యూర్ ఫోన్ల ద్వారానే సాయం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో రష్యా దళాలు క్రమంగా ముందుకు సాగడం, ఉక్రెయిన్‌కు అందాల్సిన నిధులను కాంగ్రెస్‌లో చాలాకాలం నిలిపేయడం వంటి సమస్యలు మొదలయ్యాయి. దీంతో ప్రభుత్వ నిధులతో పనిచేసే కాంట్రాక్టర్లను అక్కడకు పంపి ఆయుధాల మరమ్మతులు చేపట్టాలని భావిస్తున్నారు. దీనికి ఈ యేడాది చివర్లో అమెరికా ఎఫ్16 కీవ్‌కు చేరనుండడంతో వాటి నిర్వహణకు కూడా ఈ సిబ్బంది ఉపయోగ పడనున్నారు. తమ ఆయుధాలతో రష్యా భూభాగంపై కీవ్ దాడులు చేయవచ్చని మే నెలలో బైడెన్ సర్కార్ అనుమతి ఇచ్చింది. ఆ తర్వాత నెల రోజుల్లోనే మిలిటరీ కాంట్రాక్టర్లను పంపే ప్రతిపాదనను పరిశీలించడం గమనార్హం. దీనిపై అమెరికా అధికారులు మాట్లాడుతూ ముందే స్పందించడం తొందరపాటవుతుందన్నారు.

## అమెరికాలో కాల్పులు

### అయిదుగురి మృతి దుండగుడి ఆత్మహత్య

**వాషింగ్టన్, జూన్ 26:** అమెరికాలోని లాస్‌వెగాస్ సమీపంలో ఉన్న అపార్ట్‌మెంట్లలో అయిదుగురిని కాల్చి చంపి, 13 ఏళ్ల బాలికను తీవ్రంగా గాయపరిచిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని అధికారులు వెల్లడించారు. నార్త్ లాస్ వెగాస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఎదురుపడ దంతో నిందితుడు ఎరిక్ ఆడమ్స్ (57) తనని తాను కాల్చుకున్నట్లు తెలిపారు. వేర్వేరు అపార్ట్‌మెంట్లలో కాల్పులు జరిగినట్లు వచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇద్దరు మహిళలు చనిపోయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. పోలీసులు మరింత లోపలికి వెళ్లగా 13 ఏళ్ల బాలిక తీవ్రమైన గాయాలతో ఉండడం గమనించారు. వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమీపంలోని మరో అపార్ట్‌మెంట్లో ఇద్దరు మహిళలు, ఓయువకుడి మృతదేహాలను గుర్తించారు. దుండగుడి కాల్పుల్లో మొత్తం అయిదుగురు చనిపోయారని పోలీసులు నిర్ధారించారు. దీంతో ప్రమాదకారి అయిన ఓ సాయుధుడు సమీపంలో ఉన్నాడంటూ స్థానికులను పోలీసులు అప్రమత్తంచేశారు. అతడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. ఒక దుకాణం దగ్గర్లో నిందితుడు కనిపించాడని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకోగా దుండగుడు తుపాకీతో సమీపంలోని ఇంటి పెరట్లోకి పరిగెత్తాడు. తుపాకీ విడిచిపెట్టి లొంగిపోవాలని కోరినప్పటికీ అతడు నిరాకరించినట్లు పోలీసులు తెలిపారు. చివరకు తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు.

## వికీలీక్స్ వ్యవస్థాపకుడు అసాంజేకు విముక్తి

### సొంతదేశం ఆస్ట్రేలియాకు పయనం



**వాషింగ్టన్, జూన్ 26:** వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజేకు విముక్తి లభించింది. గూఢచర్యం ఆరోపణలను ఎదుర్కొంటూ ఇన్నాళ్లు బ్రిటన్‌లో తలదాచుకున్న ఆయనను విడిచిపెట్టాలని అమెరికా న్యాయస్థానం తీర్పు వెలువరించింది. దీంతో ప్రత్యేక విమానంలో ఆయన తన సొంత దేశం ఆస్ట్రేలియాకు చేరుకోనున్నారు. అంతకుముందు అమెరికా న్యాయ విభాగంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం గూఢచర్యం చట్టానికి విరుద్ధంగా జాతీయ భద్రతకు సంబంధించిన కీలక సమాచారాన్ని పొందడం, వ్యాప్తి చేయడం వంటి నేరాలకు పాల్పడినట్లు కోర్టులో అసాంజే అంగీకరించారు. మూడు గంటలపాటు జరిగిన విచారణలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ప్రసాదించిన వాక్ స్వాతంత్ర్యాన్ని తాను విశ్వసిస్తానంటూ పరోక్షంగా తన చర్యలను సమర్థించుకున్నారు. ఒక జర్నలిస్టుగా రహస్య పత్రాలను సేకరించి ప్రచురించినట్లు వెల్లడించారు. భావ ప్రకటనా స్వేచ్ఛలో భాగంగానే తాను ఈ పని చేసినట్లు వెల్లడించారు. కానీ అది గూఢచర్య చట్టానికి విరుద్ధమని అంగీకరిస్తున్నానని పేర్కొన్నారు.

ఈ కేసును విచారించిన యూఎస్ డిస్ట్రిక్ట్ చీఫ్ జడ్జి జస్టిస్ రమోనా వి.మంగ్లోనా అసాంజే నేరాంగీకారానికి ఆమోదం తెలిపారు. ఇప్పటికే బ్రిటన్‌లో గడిపిన నిర్బంధ కాలాన్ని శిక్షగా పరిగణిస్తూ విడుదల చేస్తున్నట్లు తీర్పు వెలువరించారు. యుకె, యూఎస్‌లోని ఆస్ట్రేలియా రాయబారులతో కలిసి ఆయన కాన్‌బెర్రాకు ప్రత్యేక విమానంలో బయలుదేరారు. యూఎస్‌కు చెందిన ఉత్తర మారియానా ద్వీపం రాజధాని అయిన సైపన్‌లో ఉన్న కోర్టులో అసాంజే విచారణకు హాజరయ్యారు. అమెరికాకు రావడానికి ఆయన నిరాకరించడం వల్లే విచారణ అక్కడ చేపట్టారు. పైగా ఆ భూభాగం ఆస్ట్రేలియా సమీపంలో ఉంటుంది. అసాంజే, అమెరికా న్యాయవిభాగం మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ స్వాగతించారు.

ఇది సున్నితమైన అంశమైన నేపథ్యంలో దీనిపై మరిన్ని వ్యాఖ్యలు చేయలేమని పేర్కొన్నారు. ఈ కేసులో ఓ సానుకూల పరిణామం కోసం ప్రభుత్వం తరపున అన్ని ప్రయత్నాలు చేశామని తెలిపారు. కేసు పూర్వాపరాలను పక్కనపెడితే విచారణ మాత్రం చాలా సుదీర్ఘంగా కొనసాగిందని అభిప్రాయపడ్డారు. అసాంజేను మరింత కాలం బందీగా ఉంచడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని స్పష్టమైందన్నారు.

## మహారాష్ట్ర సిఎం నివాసానికి ముకేశ్ అంబానీ!

**ముంబయి, జూన్ 26 :** రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ బుధవారం మహారాష్ట్ర సీఎం ఎకనాథ్ షిండేను కలిశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ బుధవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేను ఆయన నివాసంలో కలిశారు. జులై 12న జరగనున్న తన కుమారుడు అనంత్ అంబానీ వివాహానికి హాజరుకావాలని ముకేశ్ సీఎంను ఆహ్వానించారు. ఆయనతోపాటు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ శిందేను కలిశారు. కాగా అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ ముంబయిలోని అజయ్‌దేవగన్ ఇంటికివెళ్లి వివాహానికి రావల్సిందిగా స్వయంగా ఆహ్వానించారు. రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్, వ్యవస్థాపకురాలు నీతా అంబానీ కాశీ విశ్వనాథుడిని దర్శించి తొలి వివాహ పత్రిక సమర్పించి ఆశీస్సులు పొందారు. దర్శనా నంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ 'మన సంప్రదాయం ప్రకారం ముందుగా భగవంతుడి ఆశీస్సులు తీసుకుంటాము. భగవంతుడికి వివాహ ఆహ్వాన పత్రికను సమర్పించాను. 10 ఏళ్ల తర్వాత ఇక్కడికి వచ్చాను ఇక్కడ జరుగుతున్న అభివృద్ధ కాశీ విశ్వనాథ్ కారిడార్, నమో ఘాట్, సోలార్ ఎనర్జీ ప్లాంట్లు పరిశుభ్రం చూస్తుంటే సంతోషంగా ఉంది' అని తెలిపారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ చిన్నకుమారుడు అనంత్ అంబానీ పారిశ్రామికవేత్త వీరేన్ మర్చంట్‌కుమార్తె రాధికా మర్చంట్‌ల వివాహం జులై 12న ముంబయి లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగనుంది.

## అలనాటి సహనటులు నేడు చట్టసభకు ప్రతినిధులు



**న్యూఢిల్లీ, జూన్ 26:** ఒకనాటి సహనటులు నేడు ఎంపిలుగా పార్లమెంటులోకి అడుగుపెట్టారు. వీరిలో ఒకరు కేంద్ర మంత్రి కాగా మరొకరు సినీరంగంనుంచి రాజకీయాల్లోకి అరంగేట్రంచేసి తొలిసారి పార్లమెంటులోకి ప్రవేశించిన వారు. వారే హిమాచల్‌ప్రదేశ్ మండి ఎంపి కంగనా రనౌత్, మరొకరు హాజీపూర్‌నుంచి ఎన్నికైన లోక్‌జనశక్తిపార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్. వీరిద్దరు పార్లమెంటులోకి ప్రవేశిస్తూ ఒకరినొకరు కరచాలనం చేసుకున్నారు. పలకరింపులు పరామర్శలతో నవ్వుకుంటూ ఇద్దరూ లోపలికి ప్రవేశించడం అక్కడున్న కెమేరాలకు చిక్కారు. వీరద్దిరూ 2011లో మిలేనా మిలే హమ్ అనే చిత్రంలో నటించారు. తన్వీర్‌ఖాన్ దర్శకత్వం వహించినచిత్రంద్వారా చిరాగ్‌పాశ్వాన్ అరంగేట్రంచేసారు. నటుడిగా మారిన రాజకీయవేత్తచిరాగ్‌పాశ్వాన్ లోక్‌జనశక్తిపార్టీ అద్యక్షుడు అయ్యారు. ఆయన ఇపుడు కేబినెట్‌మంత్రిగా ఆహారశుద్ధి పరిశ్రమల పోర్టుఫోలియోకు బాద్యత వహిస్తున్నారు.

# పాక్‌తో భారత్ ఢీ



## జులై 19న రెంటి మధ్య తొలి పోరు
## 26న సెమీ ఫైనల్స్, 28న ఫైనల్ మ్యాచ్
### మహిళల టి 20 ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్ విడుదల

**ఢిల్లీ:** చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ మహిళా జట్టు తొలిసారి తలపడనుంది. మహిళల టీ 20 ఆసియా కప్ టోర్నీ టైటిల్ మ్యాచ్‌ల్లో భాగంగా పాక్, భారతన మధ్య పోరు జరగనుంది. ఈ మ్యాచ్‌తో డిఫెండింగ్ ఛాంపియన్ భారత మహిళల జట్టు ఆసియా కప్ టీ 20 టైటిల్ వేటను ఆరంభించనుంది. దీనికి సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. జూలై 19వ తేదీ నుండి 28వ తేదీ వరకూ శ్రీలంకలోని దంబుల్లా నగరంలో ఈ టోర్నీ జగరనుంది. ఈ టోర్నీలో మొత్తం 8 దేశాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎలో భారత్, పాకిస్తాన్, యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్, నేపాల్, గ్రూప్ బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, మలేషియా జట్లు ఉన్నాయి. జూలై 19వ తేదీన పాకిస్థాన్‌తో మ్యాచ్ అనంతరం భారత్ జట్టు 21వ తేదీన యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్‌తో, 23వ తేదీన నేపాల్‌తో ఆడతాయి. రెండు గ్రూప్‌ల్లో తొలి రెండు స్తానాల్లో నిలిచిన జట్టు సెమీ ఫైనల్‌కు చేరతాయి. ఈ టోర్నీలో భాగంగా జూలై 19వ తేదీన ఇండియా-పాకిస్థాన్ మధ్య రాత్రి 7 గంటలకు తొలిపోరు ప్రారంభం కానుండగా, 20వ తేదీన మలేషియా-థాయల్‌లాండ్ మధ్య రెండో మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు, 20వ తేదీన శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య రాత్రి 7 గంటలకు, 21న ఇండియా-యునైటెడ్ ఆరబిక్ ఎమిరేట్స్‌తో మధ్యాహ్నం 2 గంటలకు, అదే రోజు రాత్రి 7 గంటలకు పాకిస్థాన్-నేపాల్ మధ్య, 22వ తేదీన శ్రీలంక-మలేషియా మధ్య మధ్యాహ్నం 2 గంటలకు, రాత్రి 7 గంటలకు బంగ్లాదేవ్-థాయ్‌లాండ్ మధ్య, 23వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పాకిస్థాన్-యునైటెడ్ ఆరబిక్ ఎమిరేట్స్ మధ్య, రాత్రి 7 గంటలకు ఇండియా-నేపాల్ మధ్య, 24వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బంగ్లాదేశ్-మలేషియా మధ్య, రాత్రి 7 గంటలకు శ్రీలంక-థాయ్‌లాండ్ మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక 26వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు సెమీఫైనల్-1, రాత్రి 7 గంటలకు సెమీ ఫైనల్-2 జరుగనుండగా, 28వ తేదీ రాత్రి 7 గంటలకు ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.



## వన్డే బ్యాటింగ్స్‌లో టాప్ 10లో మంధాన, హర్మన్ ప్రీత్

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల వన్డే బ్యాటింగ్ రాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత్ స్టార్ స్మృతి మంధాన, హర్మన్ ప్రీత్ కౌర్ టాప్-10లో ఉన్నారు. గత వారం మూడో స్థానంలో ఉన్న స్మృతి ఒక స్థానం పడిపోయి నాలుగో ర్యాంక్‌లో నిలువగా, హర్మన్ ప్రీత్ రెండు స్థానాలు ఎగబాకి తొమ్మిదో ర్యాంక్‌కు చేరుకుంది. కాగా అగ్రస్థానంలో ఇంగ్లండ్‌కు చెందిన నటాలీ స్కివర్ బ్రంట్ 772 రేటింగ్‌లో కొనసాగుతోంది. రెండో స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన లారా వోల్వార్ట్ 756 రేటింగ్‌తో, మూడో స్థానంలో శ్రీలంకు చెందిన చమారీ ఆటపట్టు 755 రేటింగ్‌తోను, 738 రేటింగ్‌తో ఇండియ బ్యాటర్ స్మృతి మంధాన నాల్గవ స్థానంలో, 704 రేటింగ్‌తో ఆస్ట్రేలియాకు చెందిన బెత్ మూనీ 5వ స్థానంలో, 689 రేటింగ్‌తో ఆస్ట్రేలియాకు చెందిన ఇలేసే ప్రే 6వ స్థానంలో, 683 రేటింగ్‌తో దక్షిణాఫ్రికాకు చెందిన మారిజానే కాప్ 7వ స్థానంలో, 663 రేటింగ్‌తో ఆస్ట్రేలియాకు చెందిన అల్సా హెలే 8వ స్థానంలో, 648 రేటింగ్‌తో ఇండియాకు చెందిన హర్మన్ ప్రీత్ కౌర్ 9వ స్థానంలో, 647 రేటింగ్‌తో వెస్టిండీస్‌కు చెందని హెలే మాథ్యూస్ 10 స్థానంలో ఉన్నారు.




## ఆసియా ఛాంపియన్‌కు భారత్ జట్టు ఖరారు

**ఢిల్లీ:** బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్-2024 టోర్నీలో ఆడేందుకు భారత్ తన జట్టును ఎంపిక చేసింది. ఈ నెల 28వ తేదీ నుండి ఇండోనేషియా వేదికగా ఈ బ్యాడ్మింటన్ టోర్నీలు జరుగనున్నాయి. దీనికి సంబంధించి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తన జట్టును ప్రకటించింది. సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించి 18 మందితో కూడిన జట్టును వెల్లడించింది. సీనియర్ షట్లర్ తన్వి శర్మ ఈ జట్టుకు నాయకత్వం వహించనుంది. సింగిల్స్‌లో ప్రణయ్ శెట్టిగార్, అలీషా నాయకర్, ధ్రువ్ నెగి, నవ్య కందేరీలపై అంచనాలు ఉన్నాయి. ఈ టోర్నీలో మిక్స్‌డ్ టీమ్ కేటగిరిలో భారత్ ఆతిధ్య ఇండోనేషియా, వియత్నాం, ఫిలిఫ్పీన్స్ జట్లతో కలిసి గ్రూప్-సిలో ఉంది. తొలి మ్యాచ్‌లో వియత్నంతో భారత్ షట్లర్లు తలపడనున్నారు. టీమ్ ఈవెంట్ తర్వాత వ్యక్తిగత ఈవెంట్ ప్రారంభం కానుంది. అసోసియేషన్ ప్రకటించిన జట్లలో గర్ల్స్ సింగిల్స్ టీమ్‌లో తన్వి శర్మ, నవ్య, అలీషా నాయక్, ఆదర్శని శ్రీ, మిక్స్‌డ్ డబుల్స్‌లో భార్గవ్ రామ్-వెన్నెల, వంశ్ దేవ్-శ్రావణి, బాయ్స్ సింగిల్స్‌లో ప్రణయ్, ధ్రువ్, రౌనక్ చౌహాన్, ప్రణవ్ రామ్, బాయ్స్ డబుల్స్‌లో అర్ష్ మహ్మద్-సంస్కర్ సరస్వత్, భార్గవ్ రామ్-విశ్వ తేజ ఉన్నారు.

# సెంచరీలు లేని టి 20

### ఈ సీజన్‌లో బౌలర్లదే ఆధిపత్యం
### నిస్సాహాయంగా బ్యాటర్లు
### గత వరల్డ్ కప్పుల్లో శతకాలు నమోదు



**ఢిల్లీ:** ఈ ఏడాది ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకూ బ్యాటర్లు ఎవరూ సెంచరీలు చేయలేకపోయారు. ఇంకో మూడు మ్యాచ్‌లతో ప్రపంచ కప్-2024, ఎడిషన్ 9 ముగియనుంది. ఈ నెల 29న బార్బడోస్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్‌తో విశ్వ విజేత ఎవరో తేలిపోనుంది. సాధారణంగా టీ 20 అనగానే బ్యాటర్ల ఆధిపత్యం కనిపిస్తుంది. కానీ ఈ ఎడిషన్‌లో బ్యాటర్ల ఆధిపత్యం ఎక్కడా కనిపించడం లేదు. కేవలం బౌలర్లదే పై చేయి అయింది. ఇప్పటి వరకూ వరకూ ఒక్క బ్యాటరు కూడా సెంచరీ చేయలేదంటే ఈ వరల్డ్ కప్ టోర్నీలో బ్యాటర్ల నిస్సాహాయత ఏపాటిదో అర్థమవుతోంది. అసలు ఈ ఎడిషనల్‌లో ఎవరైనా ఒక్క సెంచరీ అయినా కొడతారా అనేదానిపై ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. గతంలో జరిగిన ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో పలువురు బ్యాటర్లు శతకాలు నమోదు చేశారు. 2007లో తొలిసారి జరిగిన టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో 117 పరుగులతో మొదటి సెంచరీని బ్యాట్స్‌మెన్ క్రిస్ గేల్ నమోదు చేశాడు. ఈ టోర్నీ మొత్తంగా 2 మ్యాచ్‌ల్లో 117 పరుగులు చేసి టీ ప్రపంచ కప్‌లో సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా రికార్డుకెక్కాడు. అలాగే 2009లో జరిగిన రెండో ఎడిషన్‌లో ఏ బ్యాట్స్‌మెన్ కూడా సెంచరీ చేయలేదు. కేవలం 96 పరుగులు చసి అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా శ్రీలంకకు చెందిన దిల్షాన్ ఉన్నాడు. 2010 మూడో ఎడిషనల్‌లో భారత్ ప్లేయర్ సురేశ్ రైనా 101 పరుగులు, శ్రీలంక ఓపెనర్ మహేల జయవర్ధనే 100 పరుగులతో సెంచరీ చేశారు. ఇక 2012 నాల్గవ ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బ్రెండన్ మెక్లమ్ 123 పరుగులతో శతకం బాదాడు. 2014 వరల్డ్ కప్‌లో 5వ ఎడిషనల్‌లో ఇంగ్లండ్ ఓపెనర్ అలెక్స్ హెల్స్ 116 పరుగులు, పాకిస్థాన్ ప్లేయర్ షాజాద్ అహ్మద్ 111 పరుగులతో సెంచరీ చేశారు. 2016, 6వ ఎడిషన్‌లో బంగ్లాదేవ్‌కు చెందిన లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ తమీమ్ ఇక్బాల్ 103 పరుగులు, వెస్టిండీస్ ఓపెనర్ క్రిస్ గేల్ 100 పరుగులు బాదారు. 2021లో జరిగిన 7వ ఎడిషన్ వరల్డ్ కప్‌లో ఇంగ్లండ్ కెప్టెన్, వికెట్ కీపర్ జోస్ బట్లర్ 101 పరుగులు చేసి సెంచరీ కొట్టాడు. ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2022, ఎడిషన్ 8లో న్యూజిలాండ్‌కు చెందిన గ్లెన్ ఫిలిఫ్స్ 104 పరుగులు చేసి సెంచరీ బాదాడు. అయితే ఈ 9వ ఎడిషన్‌లో ఇప్పటి వరకూ ఏ బ్యాటర్ కూడా సెంచరీ చేయ లేదు. ఇంకా ఈ ఎడిషన్‌లో మిగిలి ఉన్న 3 మ్యాచ్‌ల్లో అయినా ఒక్కరైనా సెంచరీ చేస్తారేమో వేచి చూడాల్సిందే.

## దక్షిణాఫ్రికాతో ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు భారత్ రెడీ



**ఢిల్లీ:** స్వదేశంలో దక్షిణాఫ్రికాతో మహిళల వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్ మహిళా జట్టు మరో మ్యాచ్ కోసం రెడీ అవుతోంది. అదే జట్టుతో ఏకైక టెస్ట్‌మ్యాచ్‌కోసం సిద్ధమవుతోంది. ఈ చారిత్రాత్మక టెస్టు మ్యాచ్ భారత్-దక్షిణాఫ్రికా మహిళల మధ్య ఈ నెల 28వ తేదీన చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదిక కానుంది. ఈ మ్యాచ్‌కు ముందు తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. భారత్-దక్షిణాఫ్రికా మ్యాచ్‌ను వీక్షించేందుకు ఫ్యాన్స్‌కు ఉచితంగా ఎంట్రీ ఇవ్వనుంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. మహిళా క్రికెట్ పట్ల ఆదరణ పెంచేందుకు ఈ నిర్ణం తీసుకున్నట్లు తెలిపింది. అదే విధంగా దక్షిణాఫ్రికా-భారత్ మహిళా జట్ల మధ్య మూడు టీ 20ల సిరీస్ కూడా ఇదే వేదికలో జరగనుంది. ఈ సిరీస్ జూలై 1 నుండి ప్రారంభం కానుంది.

# టోల్ వసూళ్లపై గడ్కరీ కీలక వ్యాఖ్యలు..




**న్యూఢిల్లీ, జూన్ 26:** టోల్ ఛార్జీల వసూలు గురించి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. రోడ్లు సరిగా నిర్వహించలేనప్పుడు టోల్ వసూలు చేయొద్దని ఆయా ఏజెన్సీలకు సూచించారు. గుంతలతో కూడిన రోడ్లు, టోల్ ప్లాజాల వద్ద రద్దీ, ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుపై నిర్వహించిన గ్లోబల్ వర్క్‌షాప్‌లో ఆయన ఈ వ్యాఖ్య లు చేశారు. 'మీరు మంచి సేవలు అందించ లేనప్పుడు టోల్ ఛార్జీ వసూలు చేయొద్దు. రోడ్లు బాగా లేకపోతే ప్రజలు హర్షించారు. ఒకవేళ గుంతలతో కూడిన రోడ్ల పై టోల్ వసూలు చేస్తే రాజకీయ నాయ కులుగా మేం ప్రజల ఆగ్రహా నికి గురికావాల్సి వస్తుంది అని గడ్కరీ అన్నారు. టోల్ ప్లాజాల వద్ద ఆల స్యం కాకుండా చూడాలని సూచిం చారు. శాటిలైట్ ఆధారిత విధానాన్ని ఈ ఆర్థిక సంవ త్సరంలోనే ప్రారంభించ నున్నట్లు గడ్కరీ తెలిపారు. తొలి దశలో 5వేల కిలోమీటర్ల రహదారులపై ఈ టోల్ విధానాన్ని అందుబాటు లోకి తీసుకు రాను న్నట్లు చెప్పారు. తొలుత కమర్షియల్ వాహనాలకు ఒక లేన్‌లో అను మతిస్తారు. టోల్ వసూలుకు కీలకమైన వెహికల్ ట్రాకర్ సిస్టమ్ యూనిట్‌ను ఆయా వాహనాల్లో అమర్చాల్సి ఉం టుంది. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సి న అవసరం ఉండదు. దశలవారీగా ఈ విధానాన్ని అమల్లోకి తీసుకు రానున్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వానికి 10 వేల కోట్ల రూపాయలు అదనపు ఆదాయం సమకూర నుందని గడ్కరీ తెలిపారు.

## డిఇఇ డెవలప్‌మెంట్ లిస్టింగ్ భేష్

**ముంబై, జూన్ 26:** డిఇఇ డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ ఐపిఒ మార్కెట్లో బుధవారం ఎంట్రీ ఇచ్చింది. ఎన్ఎస్ఇలో 67శాతం ప్రీమియం ధర రూ.339 వద్ద అడుగుపెట్టాయి. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును రూ.203కి విక్రయించిన విషయం విదితమే. దీంతో ఐపిఒ దర ఖాస్తులో షేర్లను పొందిన వ్యక్తులు బుధవారం లిస్టింగ్‌తో భారీ లాభాలను అందుకున్నారు. ఇదే క్రమంలో డిఇఇ డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ షేర్లు బిఎస్ఇలో ఒక్కోటి 60.10 శాతం ప్రీమియం రేటు రూ.325 వద్ద జాబితా చేయబడ్డాయి. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో కంపెనీ షేర్లు మరో 7శాతానికిపైగా పెరిగి రూ.365.70కి చేరుకున్నాయి. ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం జూన్ 19న ప్రారంభమై జూన్ 21న ముగిసింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా 418.01 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి 1988లో స్థాపించబడిన కంపెనీ ప్రధానంగా పైపింగ్ ఉత్పత్తులను తయారు చేస్తోంది. ప్రస్తుతం కంపెనీకి దేశంలో 7 తయారీ యూనిట్లున్నాయి. డిఇఇ




డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ మొత్తం 103.03 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 23.66 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీలో 149.38 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 206.54రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపిఒలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 73 షేర్లుగా నిర్ణయించింది.

## బిలియనీర్లపై 'సంపద పన్ను'?

**న్యూఢిల్లీ, జూన్ 26:** దేశంలో అత్యంత ధనవంతులపై 'సంపద పన్ను'విధించాలంటే మనం అయితే ఒకే అంటాం. త్వరలో ఈ అంశంపై స్పష్టత రానుంది. వచ్చే నెలలో జి20 కూటమి దేశాల ఆర్థిక మంత్రులు సమావేశం కానున్నారు. అందులో కోటీశ్వరుల ఆదాయంపై విధించే 'సంపద పన్ను'పై చర్చించడానికి అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో జి20 సభ్యదేశాల్లోని 68శాతం మంది సంపద పన్ను ప్రతిపాదనకు మద్దతిస్తున్నారని సర్వేలో వెల్లడైంది. భారత్‌లో ఏకంగా 74శాతం మంది దీనిపై సానుకూలంగా స్పందించారు. ఎర్త్4ఆల్, గ్లోబల్ కామన్స్ అలయన్స్ సంయుక్తంగా ఈ సర్వే నిర్వహించాయి. జి20 సభ్యదేశాల్లోని దాదాపు 22వేల మంది నుంచి అభిప్రాయాలను సేకరించారు. అత్యంత సంపనులపై విధించే ఈ పన్నుకు సంబంధించిన ప్రతిపాదన 2013 నుంచి చర్చలో ఉంది. ప్రస్తుతం జి20 కూటమికి బ్రెజిల్ అధ్యక్షత వహిస్తోంది. ఈ కూటమి సంపద పన్నుపై ఏకాభిప్రాయానికి కృషి చేస్తోంది. జులైలో జరిగే ఆర్థిక మంత్రుల సమావేశంలో ఉమ్మడి ప్రకటన వెలువడేలా ప్రయత్నిస్తోంది. సర్వేలోని వివరాల ప్రకారం, భారతీయుల్లో చాలా మంది వాతావరణ మార్పులు, ప్రకృతి సంరక్షణకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సంపన్నులపై విధించే పన్నును అందుకోసం ఉపయోగించాలని సూచిస్తున్నారు. అంతర్జాతీయ సమస్యల్లో కర్బన ఉద్గారాల నివారణకు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లకు ఈ పన్నును వినియోగించాలని 74శాతం మంది చెప్పారు. మెరుగైన వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు ఉపయోగించాలని 76శాతం మంది తెలిపారు. విద్యుదుత్పత్తి, రవాణా, నిర్మాణం, పరిశ్రమలు, ఆహారం ఇలా అన్ని రంగాల్లో మార్పులు చేసేలా సంపద పన్నును వెచ్చించాలని 68శాతం మంది భారతీయులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనలో కీలకపాత్ర పోషిసునతన్న ఫ్రెంచ్ ఆర్థికవేత్త గాబ్రియేల్ జక్మాన్ మాట్లాడుతూ, 'సాధారణ ప్రజలతో పోలిస్తే సంపన్నులు చాలా తక్కువ పన్ను చెల్లిస్తారు. సంపద పన్ను వల్ల అంతర్జాతీయంగా ఓ ప్రమాణం ఏర్పడుతుంది. ప్రతి దేశంలోని బిలియనీర్లు తమ సంపదలో కనీసం రెండు శాతం వార్షికంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.ఆకలి, ఆర్థిక అసమానతలు, వాతావరణ మార్పులు వంటి సమస్యల పరిష్కారానికి సంపద పన్ను సరైంది అని అభిప్రాయపడ్డారు.




## రెండ్రోజులకే ముగిసిన స్పెక్ట్రమ్ వేలం

**న్యూఢిల్లీ, జూన్ 26:** మొబైల్ వాయిస్ కాల్స్, డేటా కోసం కేంద్రం నిర్వహించిన టెలికం స్పెక్ట్రమ్‌వేలంముగిసింది. మొత్తం రూ.96,238 కోట్ల విలువైన 10 జిహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను వేలానికి ఉం చగా, కేవలం రెండ్రోజు ల్లోనే వేలం ముగిసిం ది. 12శాతం స్పెక్ట్రానికి మాత్రమే బిడ్డిం గులు వచ్చా యి. తొలిరోజు ఐదు రౌండ్ల బిడ్డింగ్‌లో రూ.11,340 విలువైన బిడ్లను టెలి కం కంపెనీలు సమర్పించగా, బుధవారం ఎలాంటి బిడ్లూ లేకపోవడంతో ఉదయం 11.30 గంటలకే వేలం ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. జియో, భారతీఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా ఈ వేలంలో పాల్గొన్నాయి. బుధవారం వేలం ముగిసే సమయా నికి కేవలం 140-150 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రానికే బిడ్లు దాఖలై నట్లు తెలుస్తోంది. దీంతో రూ.11వేల కోట్లు మాత్రమే ప్రభు త్వానికి ఆదాయం సమకూరనుంది. 2022లో చివరి సారిగా నిర్వహించిన స్పెక్ట్రమ్ వేలం ఏడు రోజుల పాటు సాగింది. మొత్తం రూ.1.5 లక్షల కోట్ల విలువైన 5జి స్పెక్ట్రమ్‌ను టెలికం కంపెనీలు కొనుగోలు చేశాయి. ఇందులో జియో టాప్ బిడ్డర్‌గా నిలిచింది. సుమారు రూ.88,078 కోట్ల విలువైన స్పెక్ట్రమ్‌ను ఆ కంపెనీ దక్కిం చుకుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.